Postal Licence No. L/KNL/3-19(D). 2016 - 2018

# ఉత్తేజిత దినపత్రిక

ఎడిటర్ : చంద్ర శేఖర్ యం

Published from Kurnool ---- Circulated by Andhrapradesh, Telangana & New Delhi

సంపుటి :04 సంచిక : 71 పేజీలు 8 వెల : 5 గురువారం 11 సెప్టెంబర్ 2025

ఉత్తేజిత దినపత్రిక
ఎడిటర్: చంద్ర శేఖర్ యం
అక్షరాన్నే ఆయుధంగా మలుచుకున్న పత్రిక

16th ANNIVERSARY
వార్షికోత్సవ ప్రత్యేక సంచిక

ప్రకటనదారులకు, పాఠకులకు మా నమస్సుమాంజలులు...

16వ వార్షికోత్సవ సందర్భంగా ప్రకటనలు మంజూరు చేయుట గురించి పాఠకులారా!.. ఉత్తేజిత దినపత్రికను హృదయపూర్వకంగా అభిమానించినందుకు మేనేజ్‌మెంట్ మీకు అభినందనలు తెలియజేస్తుంది.

జన వాక్కులే వార్తలుగా మలుచుకొని నిజాన్ని ఇజంగా చేసుకొని నిరంతరం నూతన వరవడిలో పత్రికను మీ ముందుకు తెస్తున్నామన్నా విషయం మీకందరికీ తెలిసిందే.

పత్రిక నడవాలంటే ఆర్థిక మూలాలు ముఖ్యం. కావున మీరంతా వార్షికోత్సవ సందర్భంగా ప్రకటనలు మంజూరు చేసి పత్రికాభివృద్ధికి మీ వంతు సహాయ సహకారాలు ఎల్లవేళలా అందజేయవలసిందిగా ఆకాంక్షిస్తున్నాము ....

మీ... ఉత్తేజిత దినపత్రిక ఎడిటర్

ప్రకటనదారులకు విజ్ఞప్తి...

తారీఫ్

| | |
|---|---|
| | బ్లాక్ & వైట్ పేజీ |
| బ్యాక్ కవర్ పేజీ మల్టీకలర్ : 50,000/- | బ్యాక్ పేజీ : 20,000/- |
| ఇన్నర్ మల్టీకలర్ పేజీ : 20,000/- | ఇన్నర్ పేజీ : 20,000/- |
| ఫ్రంట్ మల్టీకలర్ పేజీ : 70,000/- | ఫ్రంట్ పేజీ : 30,000/- |

గమనిక : సకాలంలో ప్రకటనల తాలుకా ఫోటోలు మరియు మెటీరియల్‌ను ఉత్తేజిత తెలుగు దినపత్రిక విలేకరులకు అందజేయవలసిందిగా కోరడమైనది.




# ఆర్థిక ఇబ్బందులున్నా సూపర్ సిక్స్ అమలు

గ్రామీణ రోడ్లకు కూటమి ప్రభుత్వం పెద్దపీట

గిరిజన ప్రాంతాల్లో డోలీ మోతలకు చెక్ పెట్టాం

అనంత సభలో డిప్యూటీ సిఎం పవన్ కళ్యాణ్

పార్టీలు వేరైనా, ప్రజల శ్రేయస్సును దృష్టిలో ఉంచుకుని సూపర్ సిక్స్ హామీలతో ఎన్నికల్లో ఘన విజయం సాధించాం అన్నారు.. రాష్ట్రంలో ప్రతీ వ్యక్తికీ 25 లక్షల రూపాయల ఆరోగ్య భీమా అందించేలా ప్రభుత్వం నిర్ణయం తీసుకుందన్నారు.. 4 వేల కిలోమీటర్ల సీసీ రోడ్లు గ్రామీణ ప్రాంతాల్లో నిర్మించామని పేర్కొన్నారు. 1,005 కోట్ల రూపాయలతో పీఎం జన్ మన్ పథకం ద్వారా 625 గిరిజన గ్రామాలను అనుసంధానించి రోడ్ల నిర్మాణం చేపడుతున్నాం..




# సంక్షేమం అంటే ఓట్ల రాజకీయం కాదు

ప్రజల జీవన ప్రమాణం పెరగాలన్నదే తమ లక్ష్యం

సూపర్ సిక్స్ హామీలను నెరవేర్చి మాట నిలబెట్టుకున్నాం

జగన్ కుటిల రాజకీయాలను సహించేది లేదు

రప్పా..రప్పా అంటూ రాజకీయంచేస్తు ఊరుకోం

రాయలసీమను రతనాల సీమగా మారుస్తాం

కూటమి ప్రభుత్వంతో ఎపికి మహర్దశ

అనంత సభలో సిఎంచంద్రబాబు నాయుడు

పార్టీ ఆఫీసులు మూసుకొని.. సోషల్ మీడియా ఆఫీసులు తెరిచారు. ఎన్నికల సమయంలో సిద్ధం.. సిద్ధం అని ఎగిరిపడ్డారు. ప్రతిపక్ష హోదా ఇస్తేనే అసెంబ్లీకి వస్తానని అంటున్నారు. రాజకీయాల్లో ఓనమాలు తెలియని వ్యక్తి.. ప్రతిపక్ష హోదా అడుగుతున్నారు. ప్రతిపక్ష హోదా ఇచ్చేది నేను కాదు..




# సూపర్ సిక్స్ ఓ అట్టర్ ఫ్లాప్ సినిమా

ఆడని సినిమాకు విజయోత్సవాలా?

రైతులు,ప్రజల సమస్యలు పట్టని చంద్రబాబు

అబద్దాలను అప్పగించడంలో చంద్రబాబు దిట్ట

అనంతపురం సభపై జగన్ విమర్శలు




# బిజెపిని నాశనం చేసే కుట్రలు

రాష్ట్ర కార్యవర్గంలో కిషన్ రెడ్డి అనుచరులు

పార్టీ పెద్దల ఆశీర్వాదం

ఎప్పుడూ తనకే

ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేసేది లేదన్న రాజాసింగ్




# అవినీతి సొమ్మును కక్కిస్తాం

రాజకీయ కక్షసాధింపులకు తావు లేదు

మీడియాతో మంత్రి కోమటిరెడ్డి




# జూబ్లీహిల్స్ నుంచే బిఆర్ఎస్ జైత్రయాత్ర

జమిలీక్షా సమావేశంలో కెటిఆర్ వెల్లడి



# అర్ధరాత్రి నుంచే క్యూ లైన్లు

మిరుదొడ్డలో ఆందోళనకు దిగిన రైతులు

సిద్దిపేట: యూరియా కష్టాలు తప్పడం లేదు. రైతులు నానా అగచాట్లు పడుతున్నారు. క్యూలో నిల్చోవడానికి రాత్రిళ్లు జాగారం చేస్తున్నారు. సిద్దిపేట జిల్లాలోని మిరుదొడ్డి రైతువేదిక ఎదుట యూరియా కోసం మంగళవారం అర్ధరాత్రి నుంచే రైతులు బారులు తీరారు. బుధవారం ఉదయం టోకెన్ల కోసం వరుసకట్టిన నేపథ్యంలో వారి మధ్య తీవ్ర వాగ్వాదం చోటు- చేసుకుంది. అసహనానికి గురైన రైతులు వేదికలోకి చొరబడి సామగ్రిని ధ్వంసం చేశారు. కేవలం 1120 యూరియా బస్తాలు మాత్రమే అందుబాటులో ఉన్నాయని వ్యవసాయ అధికారులు తెలిపారు. అన్నదాతలు మాత్రం వేల సంఖ్యలో బారులు తీరారు. ఘర్షణ వాతావరణం ఏర్పడటంతో దుబ్బాక సీఐ శ్రీనివాస్, ఎస్సై కీర్తి కుమార్, మిరుదొడ్డి ఎస్సై సమతలు సంఘటనా స్థలానికి చేరుకొని పరిస్థితిని అదుపులోకి తీసుకొచ్చారు. పోలీసుల సమక్షంలో భారీ బందోబస్తు మధ్య యూరియాను రైతులకు పంపిణీ చేశారు. 3 వేల మంది టోకెన్లు దొరకక నిరాశతో వెనుతిరిగారు. మెదక్ జిల్లా శివ్వంపేట సహకార సంఘం వద్ద రైతులు యూరియా కోసం మంగళవారం రాత్రి అక్కడే పడుకొని వేచిచూశారు. బుధవారం ఉదయం టోకెన్ల కోసం బారులు తీరారు. సూర్యాపేట జిల్లాలోని నూతనకల్‌లో యూరియా కోసం రాత్రి నుంచి క్యూలో నిరీక్షించారు.




# ఉపరితల ఆవర్తనం ప్రభావం

తెలంగాణలో పలు చోట్ల వర్షాలకు ఛాన్స్

హైదరాబాద్‌లో పలు చోట్ల వర్షం

# మేడారం మహాజాతరకు భారీగా ఏర్పాట్లు



భక్తులకు ఇబ్బంది లేకుండా చర్యలు: సీతక్క

ములుగు:మేడారం మహాజాతరకు భారీగా ఏర్పాట్లు జరుగుతున్నాయని, ఇందుకు అసవరమైన నిధులను ప్రభుత్వం విడుదల చేసిందని మంత్రి సీతక్క అన్నారు. మరింత ఘనంగా జాతర నిర్వహించేలా కృషి చేస్తున్నామని అన్నారు. ఈ నేపథ్యంలో జరుగుతున్న అభివృద్ధి పనులపై మంత్రి సీతక్క మాట్లాడుతూ కీలక వ్యాఖ్యలు చేశారు. గత ముఖ్యమంత్రి కేసీఆర్ మేడారం అభివృద్ధిని విస్మరించారని, కానీ ప్రస్తుత సీఎం రేవంత్ రెడ్డి ముందుగానే జాతరకు ప్రణాళికలు సిద్ధం చేసి అభివృద్ధి పనులను స్వయంగా సమీక్షిస్తున్నారని సీతక్క అన్నారు. మేడారం గద్దెల దగ్గర మార్పులు చేస్తున్నట్లు- తెలిపారు. తాము, పూజారులు చేసిన మార్పులపై సీఎం రేవంత్ సంతృప్తి చెందలేదని.. అందుకే ఆయనే స్వయంగా గద్దెల దగ్గరకు వస్తున్నారని వివరించారు. ఈ నెల 13న లేదా 14న సీఎం మేడారం పర్యటనకు వస్తారని తెలిపారు. అయితే, గద్దెల మార్పుపై కొందరు తప్పుడు ప్రచారం చేస్తున్నారని మంత్రి సీతక్క ఆగ్రహం వ్యక్తం చేశారు. పూజారులు, భక్తుల మనో భావాలు దెబ్బతినకుండా మార్పులు చేస్తామన్నారు. మేడారం జాతరపై రాజకీయం చేయవద్దని, భక్తి భావంతో చూడాలని సూచించారు. మహాజాతర సమయంలో భక్తులకు ఇబ్బందులు కలగకుండా మార్పులు చేస్తున్నట్లు మంత్రి తెలిపారు. ఎక్కడెక్కడి నుంచో వచ్చే భక్తులకు సౌకర్యాలు కల్పించేలా చర్యలు ఉంటాయని అన్నారు.

## ఆర్థిక ఇబ్బందులున్నా సూపర్ సిక్స్ అమలు



అనంతపురం:ఎన్ని ఆర్థిక ఇబ్బందులున్నా సూపర్‌సిక్స్ హామీలను అమలు చేస్తున్నామని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ అన్నారు. అనంతపురంలో కూటమి ప్రభుత్వం నిర్వహించిన 'సూపర్‌సిక్స్-సూపర్‌హిట్' బహిరంగ సభలో ఆయన పాల్గొని మాట్లాడారు. రాయలసీమను రతనాల సీమగా మార్చేందుకు చిత్తశుద్ధితో పనిచేస్తున్నామని చెప్పారు. ప్రతి కుటుంబానికి రూ.25లక్షల ఆరోగ్యబీమా కల్పించాం. ఒకే రోజు రికార్డుస్థాయిలో గ్రామసభలు నిర్వహించాం. కోటి మొక్కలు నాటేందుకు శ్రీకారం చుట్టాం. శాంతి భద్రతలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూస్తున్నాంఅని తెలిపారు. ఇచ్చిన హామీలకు


కట్టుబడి పనిచేస్తున్నామని అన్నారు. అనుభవజ్ఞుడైన సిఎం చంద్రబాబు నాయకత్వంలో ఎపి పురోగమి స్తోందని అన్నారు. ఆయన దార్శనికత రాష్ట్రాన్ని అభివృద్ధిలో ముందుకు తీసుకుని వెళుతోందన్నారు. ఇక ఏజెన్సీ ప్రాంతాల్లో డోలీ మోతలు ఉండవని హామీ ఇస్తున్నాం అన్నారు. శివతాండవాన్ని వినిపించిన నేల ఇది.. ఎందరో కవులు, కళాకారులు పుట్టిన నేల ఇది.. సీమకు ఎప్పుడూ కరువు కాలం, ఎండా కాలమే.. దీన్ని మార్చే ప్రయత్నం చేస్తున్నాం అన్నారు.. రాయలసీమకు ఎప్పుడూ ఒకటే సీజన్ కరవు సీజన్ అన్న ఆయన.. పార్టీలు వేరైనా, ప్రజల శ్రేయస్సును దృష్టిలో ఉంచుకుని సూపర్ సిక్స్ హామీలతో ఎన్నికల్లో ఘన విజయం సాధించాం అన్నారు.. రాష్ట్రంలో ప్రతీ వ్యక్తికీ 25 లక్షల రూపాయల ఆరోగ్య భీమా అందించేలా ప్రభుత్వం నిర్ణయం తీసుకుందన్నారు.. 4 వేల కిలోమీటర్ల సీసీ రోడ్లు గ్రామీణ ప్రాంతాల్లో నిర్మించామని పేర్కొన్నారు. 1,005 కోట్ల రూపాయలతో పీఎం జన్ మన్ పథకం ద్వారా 625 గిరిజన గ్రామాలను అనుసంధానించి రోడ్ల నిర్మాణం చేపడుతున్నాం.. ఇక ఏజెన్సీ ప్రాంతాల్లో డోలీ మోతలు ఉండవని హామీ ఇస్తున్నాం అన్నారు.. రాష్ట్రంలో పచ్చదనం పెంచేందుకు పెద్ద ఎత్తున మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపడుతున్నాం.. యువతకు విద్య, ఉపాధి అవకాశాలు దక్కేలా చేస్తున్నాం, ఎవరూ పొరుగు రాష్ట్రాలకు వెళ్లకుండా ఇక్కడే ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించేలా ప్రణాళికలు చేశాం అన్నారు.. ప్రజా ప్రయోజనాల కోసం ఐక్యంగా కూటమి పార్టీలు కలిసి కొనసాగుతాయని స్పష్టం చేశారు.. రాయలసీమను రతనాల సీమగా మార్చి చూపిస్తాం.. ఏపీని నంబర్ వన్‌గా తీర్చిదిద్దుతామని అన్నారు. అనంతపురంలోని ఇంద్రప్రస్థ మైదానంలో నిర్వహించనున్న ఈ సభకు హాజరయ్యేందుకు మూడు పార్టీల కార్యకర్తలు, నేతలు, ప్రజలు భారీగా తరలివచ్చారు. రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుంచి బస్సులు, కార్లు, ఇతర వాహనాల్లో అక్కడికి చేరుకున్నారు. దీంతో అనంతపురంలో సందడి వాతావరణం నెలకొంది. సభా ప్రాంగణాన్ని తెదేపా, జనసేన, భాజపా జెండాలతో తీర్చిదిద్దారు. ఈ సభకు సీఎం చంద్రబాబు, డిప్యూటీ- సీఎం పవన్‌కల్యాణ్, మంత్రులు, ఎమ్మెల్యేలు, ఇతర ప్రజాప్రతినిధులు హాజరయ్యారు. కూటమి ప్రభుత్వం అమలు చేసిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ఈ సమావేశంలో నేతలు వివరించారు. 'సూపర్ సిక్స్- సూపర్ హిట్' నినాదాలతో సభా ప్రాంగణాన్ని కార్యకర్తలు హోరెత్తించారు.

# సంక్షేమం అంటే ఓట్ల రాజకీయం కాదు

అనంతపురం:సంక్షేమం అంటే ఓట్ల రాజకీయం కాదు.. ప్రజల జీవన ప్రమాణం పెరగాలని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. దసరా రోజున వాహన మిత్ర పథకం ప్రారంభించి.. ఒక్కో ఆటో డ్రైవర్‌కు రూ.15వేలు చొప్పున ఇస్తామని చంద్రబాబు తెలిపారు.'సూపర్ సిక్స్.. సూపర్ హిట్' పేరిట కూటమి పార్టీల ఆధ్వర్యంలో అనంతపురంలో నిర్వహించిన బహిరంగసభలో సీఎం ప్రసంగించారు.

సూపర్ 6 హామీలు నెరవేర్చి మాట నిలబెట్టుకున్నాం. జవాబుదారీతనం, బాధ్యత కలిగిన ప్రభుత్వం మాది. ఎన్ని కష్టాలు ఉన్నా ఎన్నికల్లో ఇచ్చిన హామీలు అమలు చేస్తున్నాం. 2024 ఎన్నికల్లో రాష్ట్ర ప్రజలు కూటమికి 95శాతానికి పైగా స్ట్రయిక్ రేట్ ఇచ్చి చరిత్ర తిరగరాశారు. తెలుగు తమ్ముళ్ల స్పీడు.. జనసేన

జోరు.. కమలదళం ఉత్సాహానికి ఎదురుందా? నిర్వీర్యమైన వ్యవస్థను సరిదిద్ది పాలనను గాడిలో పెడుతున్నాం అన్నారు. స్త్రీశక్తి పథకం ద్వారా ఇప్పటి వరకు 5 కోట్ల మంది ఉచితంగా బస్సులో ప్రయాణించారు. ఉచిత బస్సు పథకం జెట్ స్పీడ్‌లో దూసుకెళ్తోంది. ఎంతమంది పిల్లలుంటే అంత మందికి రూ.15వేలు ఇచ్చాం. తల్లికి వందనం అమలు చేసి తల్లుల నమ్మకాన్ని నిలబెట్టుకున్నాం అని గుర్తు చేశారు. సూపర్ సిక్స్ పథకాల ద్వారా కోట్ల మంది లబ్ధి పొందారు. రైతన్నకు అండగా ఉండేందుకు అన్నదాత సుఖీభవ తెచ్చాం. 47 లక్షల మంది రైతుల ఖాతాల్లో నగదు జమ చేశాం. దీపం-2 పథకం ద్వారా ఏడాదికి మూడు గ్యాస్ సిలిండర్లు ఉచితంగా ఇస్తున్నాం. ప్రతి ఇంట్లో వెలుగులు నింపాం కాబట్టే దీపం పథకం సూపర్ హిట్ అయింది. మెగా డీఎస్సీ ద్వారా 16,347 టీ-చర్ ఉద్యోగాలు భర్తీ చేశాం అని చంద్రబాబు తెలిపారు. ఫేక్ రాజకీయాలతో మోసం చేయాలని వైకాపా చూస్తోందని ముఖ్యమంత్రి చంద్రబాబు ఈ



సందర్భంగా ఆగ్రహం వ్యక్తం చేశారు. వైకాపా ఉనికి కోల్పోతోంది. పార్టీ ఆఫీసులు మూసుకొని.. సోషల్ మీడియా ఆఫీసులు తెరిచారు. ఎన్నికల సమయంలో సిద్ధం.. సిద్ధం అని ఎగిరిపడ్డారు. ప్రతిపక్ష హోదా ఇస్తేనే అసెంబ్లీకి వస్తానని అంటున్నారు. రాజకీయాల్లో ఓనమాలు తెలియని వ్యక్తి.. ప్రతిపక్ష హోదా అడుగుతున్నారు. ప్రతిపక్ష హోదా ఇచ్చేది నేను కాదు.. ప్రజలు. అసెంబ్లీకి రాని వ్యక్తులు రాజకీయాలకు అర్హులా అని ప్రశ్నించారు. అసెంబ్లీకి రాకుండా.. రప్పా రప్పా అంటూ రంకెలేస్తున్నారు. రప్పా రప్పా అంటే చూస్తూ ఊరుకుంటామా?.. ఇక్కడ ఉన్నది సీబీఎన్. సోషల్ మీడియాలో అసభ్య పోస్టులు పెట్టిన 10 నిమిషాల్లో పోలీసులు వస్తారని హెచ్చరించారు. పులివెందుల, ఒంటిమిట్ట ఎన్నికల్లో వైకాపా బెండు తీశారు. సీమలో 52 సీట్లకు.. 45 సీట్లు- కూటమి ప్రభుత్వమే గెలిచింది. హింసారాజకీయాలు చేస్తే.. చట్టం ముందు నిలబెట్టే బాధ్యత నాది. వైకాపా అధినేతది ధృతరాష్ట్ర కౌగిలి.. ఆయనను నమ్మితే నాశనమే. అనంతపురం అభివృద్ధికి బ్లూప్రింట్ తయారు చేశాం. హంద్రీనీవా ద్వారా కృష్ణా జలాలు కుప్పానికి తీసుకెళ్లాం. ఐదేళ్లలో వైకాపా చేయలేని పనిని.. 100 రోజుల్లో పూర్తి చేశాం. రాయలసీమ రాళ్ల సీమ కాదు.. రతనాల సీమ. రాయలసీమలో శాశ్వతంగా కరవు నివారిస్తాం. రాష్ట్రాభివృద్ధి కోసం నేను, పవన్ కల్యాణ్ అకుంఠిత దీక్షతో పనిచేస్తున్నాం. మా సంకల్పానికి నరేంద్రమోదీ అండగా ఉన్నారని చంద్రబాబు తెలిపారు. ప్రజల దీవెనలతో ఈ కాంబినేషన్ కొనసాగుతుందని అన్నారు. తెదేపా, జనసేన, భాజపా కార్యకర్తలు కాలర్ ఎగరేసుకొని తిరిగేలా పాలన అందిస్తున్నాం. ఏపీకి సహకరిస్తున్న ప్రధాని మోదీకి ధన్యవాదాలు. మనం పాలకులం కాదు.. సేవకులం. అవినీతి మన దరి చేరనీయకూడదు. మూడు పార్టీల కార్యకర్తల్లో ఐకమత్యం ఉండాలి. రాష్ట్రంలో హెల్తీ, వెల్తీ, హ్యాపీ సొసైటీ- ఉండాలనేదే నా లక్ష్యం. అందరి క్షేమం కోసం పీ4 తీసుకొచ్చాం. నా చివరి శ్వాస ఉన్నంతవరకూ పేదల కోసమే పనిచేస్తా. కూటమి పాలనలో అభివృద్ధి, సంక్షేమం సూపర్‌హిట్. ఏపీని అన్నింటా సూపర్‌హిట్ చేద్దాం.. దేశంలోనే నంబర్‌వన్ చేద్దాం. ప్రజల దీవెనలతో ఈ కాంబినేషన్ కొనసాగుతుందని చంద్రబాబు అన్నారు. రాష్ట్రంలో అధికారం చేపట్టాక 3 పార్టీలు కలిసి నిర్వహిస్తున్న తొలిసభ కావడంతో కార్యకర్తలు భారీగా తరలించ్చారు. జనసేన అధినేత, డిప్యూటీ- సీఎం పవన్ కల్యాణ్, తెదేపా రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు, భాజపా రాష్ట్ర అధ్యక్షుడు మాధవ్, పలువురు కేంద్రమంత్రులు, రాష్ట్ర మంత్రులు, మూడు పార్టీల నాయకులు, కార్యకర్తలు సభకు

హాజరయ్యారు.

## సూపర్ సిక్స్ ఓ అట్టర్ ఫ్లాప్ సినిమా

అమరావతి: కూటమి ప్రభుత్వ పాలనలో సూపర్ సిక్స్.. అట్టర్‌ఫ్లాప్ సినిమా అని వైఎస్సార్‌సీపీ అధినేత వైఎస్ జగన్ ఎద్దేవా చేశారు. సూపర్ సిక్స్ అనే.. అట్టర్ ఫ్లాప్ అయిన సినిమాకు బలవంతపు విజయోత్సవాలు జరుపుతున్నారు. అనంతపూర్‌లో ఇవాళ ఇదే చెప్పచోతున్నారని మండిపడ్డారు. చంద్రబాబు అబద్ధాలు, మోసాలు ఒక స్థాయిలోనే ఉంటాయి. కళ్లార్పకుండా అబద్ధాలు చెప్పే వ్యక్తి చంద్రబాబు అని సెటైరికల్ వ్యాఖ్యలు చేశారు. బుధవారం మీడియాతో జగన్ మాట్లాడుతూ .... సూపర్ సిక్స్ అట్టర్ ఫ్లాప్ అని ప్రజలకు అర్ధమైంది. ఎన్నికలకు ముందు ఇచ్చిన అడ్వర్-టైజ్‌మెంట్.. ఇది ఏ లెవల్ మోసమో.. వాళ్ల అనుకూల మీడియాలో వచ్చిన అడ్వైర్-టైజ్‌మెంట్లను చూడండి. 50 ఏళ్ల వాళ్లకు పెన్షన్ తీసేశారు. ఆడబిడ్డ నిధి ఎగిరిపోయింది. మూడు వేల రూపాయల నిరుద్యోగ భృతి.. కనిపించడం లేదు. క్యాంటీన్లను ఇప్పుడు కొత్తగా సూపర్‌సిక్స్‌లో చేర్చారు. ఎన్నికలకు ముందు జగన్ ఇచ్చిన హామీలతో పాటు- అదనంగా ఇస్తానని చంద్రబాబు వాగ్దానం చేశారని గుర్తు చేశారు. ఎన్నికలకు ముందు ఇచ్చిన సూపర్ సిక్స్‌కు ఈరోజు సూపర్ సిక్స్ పొంతన లేదు. ఇప్పుడు ఇచ్చేది కాకుండా రైతులకు అదనంగా రూ.20వేలు ఇస్తామన్నారు. తల్లికి వందనం కింద ఆంక్షలు లేకుండా ప్రతీ బిడ్డకు రూ.15వేలు ఇస్తామన్నారు. ఆర్టీసీ బస్సుల్లో ఏ ఊరికి పోవాలన్నా ఉచితం అని చెప్పారు. ఏడాదికి మూడు గ్యాస్ సిలిండర్లు ఉచితంగా ఇస్తామని హామీ ఇచ్చారు. గతేడాది ఎన్ని ఇచ్చారు. ఇప్పటి వరకు ఎన్ని ఇచ్చారు. ఆడబిడ్డ ధి పేరుతో నెలకు రూ.1500 ఇస్తామని హామీ ఇచ్చారు. రెండేళ్లలో ప్రతీ మహిళకు 36వేలు ఇచ్చారా? అని ప్రశ్నించారు. నిరుద్యోగ భృతి కింద రెండేళ్లలో ఒక్కో నిరుద్యోగికి రూ.72వేలు బాకీ పడ్డారు. 50 ఏళ్లు దాటిన మహిళలకు గతేడాది 48వేలు, ఈ ఏడాది 48 వేలు పెన్షన్లకు ఎగనామం పెట్టారు. మేము దిగిపోయే నాటికి 66,34,742 మంది పెన్షన్‌దారులు ఉన్నారు. ఇప్పుడు 61,91,864 మంది పెన్షన్‌దారులు ఉన్నారు. ఇది మోసం కాదా? చంద్రబాబు అని అడుగుతున్నాను. పీఎం కిసాన్ కాకుండా అన్నదాత సుఖీభవ పేరుతో రైతులకు పెట్టుబడి సాయం కింద రూ.20వేలు ఇస్తామన్నారు. గతేడాది, ఈ ఏడాది కలిపి రైతులకు

రూ.40వేలు బాకీపడ్డారు. తల్లికివందనం కింద 15వేలు ఇస్తామన్నారు. రూ.8వేలు, 9వేలు, 13వేలు ఇచ్చిన మాట వాస్తవం కాదా అని నిలదీసారు. ఇసుక దోపిడీ నడుస్తోంది. లిక్కర్ మాఫియా నడుస్తోంది. అమరావతి పేరిట మాపియా జరుగుతోంది. రాష్ట్రానికి రావాల్సిన ఆదాయం తగ్గుతోంది. చంద్రబాబు, ఆయన మాఫియాకు ఆదాయం పెరుగుతోంది. రాష్ట్రంలో ఎక్కడ చూసినా అవినీతి కనిపిస్తోంది. ప్రజల జీవితాలు తగలబడుతుంటే.. రోమన్ చక్రవర్తి నీరోలా చంద్రబాబు ఫిడేల్ వాయిస్తున్నారు. సూపర్‌సిక్స్ పేరిట బలవంతపు సంబురాలు చేయిస్తున్నాడు. రాష్ట్ర చరిత్రలో కనివినీ ఎరుగని అధ్యాయం ఇది. చంద్రబాబు హయాంలో అప్పులు ఎగబాకాయి అని చెప్పుకొచ్చారు. గత ఐదేళ్లలో ఇలా ఉండేదా ? మా పాలనలో రైతులు రోడ్డెక్కడం చూశారా... అని వైసిపి అధినేత వైఎస్.జగన్ ప్రశ్నించారు. తమ హయాంలో రైతులకు ఇబ్బంది అనేదే లేదు అని చెప్పారు. ఇలాంటి పరిస్థితికి.. చంద్రబాబు సిగ్గుతో తలదించుకోవాలి అని విమర్శించారు. రెండు నెలలుగా రైతులు ఎరువులు దొరక్క అగచాట్లు- పడుతున్నారని, పగలు రాత్రి తేడా లేకుండా క్యూలైన్లలో నిలబడ్డారని అన్నారు. సిఎం సొంత జిల్లా.. ఆయన నియోజకవర్గంలోనూ అదే పరిస్థితి నెలకొందన్నారు. సమయానికి ఎరువులు అందిస్తే రైతులు రోడ్డెక్కాల్సిన పరిస్థితి దేనికని ప్రశ్నించారు. రైతులు యూరియా దొరక్క తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ధ్వజమెత్తారు. రాష్ట్రంలో రైతులకు అందాల్సిన ఎరువులు బ్లాక్‌మార్కెట్‌లో స్కాంలకు గురవుతున్నాయని ఆగ్రహాన్ని వ్యక్తం చేశారు. దీనిని నిరసిస్తూ.. రైతుల పక్షాన రైతులతో కలిసి ఆర్డీవోలకు అర్జీలు ఇచ్చే కార్యక్రమం చేశామన్నారు. వైసిపి కార్యక్రమాన్ని అడ్డుకుంటూ..

పోలీసులు అణగదొక్కే ప్రయత్నాలు చేశారని ఆరోపించారు. వైసిపి నేతలకు ఎక్కడికక్కడే నోటీసులు ఇచ్చారని తెలిపారు. రైతులకు మద్దతు ఇవ్వడం తప్పా చంద్రబాబూ అని ప్రశ్నించారు. రాష్ట్రంలో అసలు ప్రభుత్వం ఉందా అని అడిగారు. రాష్ట్ర ప్రభుత్వం కనీస బాధ్యతలు నిర్వహించడం లేదు అని మండిపడ్డారు. సూపర్ సిక్స్ పేరుతో ప్రజలకు అన్యాయం చేస్తున్నారని వైఎస్.జగన్ ధ్వజమెత్తారు.

# ఉపరితల ఆవర్తనం ప్రభావం



**తెలంగాణలో పలు చోట్ల వర్షాలకు ఛాన్స్ హైదరాబాద్‌లో పలు చోట్ల వర్షం**

హైదరాబాద్ ఉపరితల ఆవర్తనం ప్రభావంతో తెలంగాణలోని పలు జిల్లాల్లో ఈ నెల 14 వరకు భారీ వర్షాలు కురిసే అవకాశముందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలిపింది. గురువారం, శుక్రవారం ఉత్తర, తూర్పు తెలంగాణ జిల్లాల్లో.. వచ్చే నాలుగు రోజుల పాటు- హైదరాబాద్‌లో వర్షాలు కురిసే అవకాశముందని అధికారులు పేర్కొన్నారు. ఇవాళ ఆదిలాబాద్, కుమురంభీం, నిర్మల్, నిజామాబాద్, సిరిసిల్ల, భూపాలపల్లి, మహబూబాబాద్, సిద్దిపేట, మెదక్, కామారెడ్డి, జిల్లాల్లో పలు చోట్ల.. గురువారం కుమురంభీం ఆసిఫాబాద్, మంచిర్యాల, సూర్యాపేట, మహబూబాబాద్ జిల్లాల్లో వర్షాలు పడే అవకాశముందన్నారు. దీంతో పలు జిల్లాలకు వాతావరణశాఖ హెచ్చరికలు జారీ చేసింది. జోగులాంబ జిల్లాలో ఇవాళ సాయంత్రం పిడుగుపాటు-కు ముగ్గురు కూలీలు మృతి చెందారు. బుధవారం సాయంత్రం సికింద్రాబాద్, బోయిన్ పల్లి, తిరుమలగిరి, అల్వాల్, బొల్లారం, ప్యాటీ-÷-న, ప్యారడైజ్, మారేడుపల్లి తదితర ప్రాంతంలో వర్షం కురిసింది. ఉదయం నుంచి ఉక్కపోత వాతావరణంతో ఇబ్బందులు ఎదుర్కొన్న నగరవాసులు ఒక్కసారిగా కురిసిన వర్షంతో ఉపశమనం పొందారు. భారీ వర్షంతో రహదారులపై నీరు చేరి వాహనదారులు ఇబ్బందులు ఎదుర్కొన్నారు.

## అవినీతి సొమ్మును కక్కిస్తాం

నల్గొండ: కాళేశ్వరం ప్రాజెక్టు, ఈ- కారు రేస్, ధరణిలో దోచుకున్న సొమ్మునంతా కక్కిస్తాం... పేదలకు అందిస్తామని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి స్పష్టం చేశారు. అవినీతి సొమ్మను రాబడతామని అన్నారు. బిఆర్‌ఎస్ నేతలు అవినీతిలో రాజ్యమేలారని మండిపడ్డారు. ఈ మేరకు ఆయన బుధవారం మీడియాతో మాట్లాడారు.. పక్క రాష్ట్రంలో మాజీ మంత్రులు ఎంపీ, ఎమ్మెల్యేలు అరెస్ట్ అవుతున్నారని తెలిపారు. ఇక్కడ అరెస్టులు లేవని పేర్కొన్నారు. గత ప్రభుత్వం రాష్ట్రాన్ని పూర్తిగా ఖూనీ చేసింని ఆరోపించారు. రాజకీయ కక్ష సాధింపు చర్యలకు తాము పాల్పడమని, చట్ట ప్రకారమే అన్ని జరుగుతాయని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి తెలిపారు. కమిటీల ప్రకారమే నిర్ణయాలు ఉంటాయని, ఒక్కో కమిటీ- రిపోర్ట్ వచ్చాక దోషులపై చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. ఎఫ్ - 1 రేసులో క్యాబినెట్ తీర్మానం లేకుండా విదేశీ కంపెనీలకు ఇవ్వడం.. ఎలక్టోరల్ బాండ్లు బీఆర్‌ఎస్ పార్టీకి వచ్చినట్టు- ఆధారాలు ఉన్నప్పుడు ఎవరు ఆపినా వారి అరెస్టులు ఆగవని ఆయన స్పష్టం చేశారు.

## జూబ్లీహిల్స్ నుంచే బిఆర్ఎస్ జైత్రయాత్ర



హైదరాబాద్: అక్టోబర్ చివరి వారం లేదా నవంబర్ మొదటి వారంలో జూబ్లీహిల్స్ ఉపఎన్నిక ఉంటుందని భారత రాష్ట్ర సమితి కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ అన్నారు. జూబ్లీహిల్స్ నుంచి భారత రాష్ట్ర సమితి జైత్రయాత్ర మళ్లీ ప్రారంభం కావాలని కేటీఆర్ అన్నారు. తెలంగాణ భవన్‌లో జూబ్లీహిల్స్ కార్యకర్తల సమావేశం నిర్వహించారు. కార్యక్రమంలో మాజీ మంత్రి గంగుల కమలాకర్, దివంగత ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ సతీమణి సునీత పాల్గొన్నారు. ఈ సందర్భంగా కేటీ-ఆర్ మాట్లాడుతూ.. మాగంటి సునీతకు అందరి ఆశీస్సులు ఉంటాయని ఆశిస్తున్నామన్నారు. జూబ్లీహిల్స్ ఉపఎన్నికలో భారీ మెజార్టీతో పార్టీని గెలిపించడమే గోపీనాథ్‌కు సరైన నివాళి అని పేర్కొన్నారు. ఓటు-కు రూ.5 వేలు పంచితే గెలుస్తామని కాంగ్రెస్ నేతలు అనుకుంటు-న్నారని ఎద్దేవా చేశారు. ఇచ్చిన హామీలు ఒక్కటి కూడా కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేయలేదని విమర్శించారు. సీఎం సోదరుడు చెరువులో ఇళ్లు కట్టినా హైడ్రా వెళ్లదని.. కానీ పేదల బస్తీలకు వెళ్లి ఇళ్లు కూలగొడతారని విమర్శించారు. ఉపఎన్నిక కోసం సర్వేలు చేయిస్తున్నాం.. నియోజకవర్గంలో పార్టీ పరిస్థితి బాగుంది. కొన్ని బస్తీల్లో వెనకంజలో ఉన్నాం.

అందరూ కలిసికట్టు-గా పనిచేసి పార్టీ గెలుపు కోసం కృషి చేయాలి. ఓటర్ల జాబితాలో దొంగ ఓట్లు- ఉంటే తొలగించాలి.. లేనివారివి చేర్చాలి. ఓటు- వేయకపోతే సంక్షేమ పథకాలు బంద్ చేస్తామని.. ఇళ్లు కూలుస్తామని అంటారు. పేదలకు ఇవ్వడానికి డబ్బులు లేవు కానీ మూసీ ప్రాజెక్టుకు డబ్బులు ఉన్నాయట. కేసీఆర్ మళ్లీ సీఎం కావాలంటే జూబ్లీహిల్స్ ఉపఎన్నికలో సత్తా చూపాలి. కాంగ్రెస్ ప్రభుత్వంలో ఒక్క మైనార్టీ మంత్రి కూడా లేరు. మాగంటి గోపీనాథ్‌లాగే తనకూ అండగా నిలవాలని కార్యకర్తలను ఆయన సతీమణి సునీత కోరారు. గోపీనాథ్ ఆశయాలను నెరవేర్చేందుకు అందరమూ కలిసి పనిచేద్దామన్నారు. భారత రాష్ట్ర సమితిలో కష్టపడే కార్యకర్తలకు గుర్తింపు ఉందని మాజీ ఎమ్మెల్యే విష్ణువర్ధన్‌రెడ్డి అన్నారు. జూబ్లీహిల్స్ ఉపఎన్నికలో పార్టీని భారీ మెజార్టీతో గెలిపిస్తామని చెప్పారు.

## బిజెపిని నాశనం చేసే కుట్రలు



హైదరాబాద్: బీజేపీని సర్వనాశనం చేయడానికి కుట్రలు జరుగుతున్నాయని గోషామహల్ ఎమ్మెల్యే రాజాసింగ్ ఆరోపించారు. అసలైన కార్యకర్తలకు అన్యాయం జరుగుతోందన్నారు. పార్టీ కోసం కష్టపడ్డ వారికి అన్యాయం జరుగుతోందన్నారు. పార్టీలో నా మనిషి, నీ మనిషి అనే రాజకీయం నడుస్తోందని వ్యాఖ్యానించారు. కొత్త కమిటీలో 12 మంది ఒకే పార్లమెంటు సెగ్మెంట్ వాళ్లు ఉన్నారని చెప్పారు రాజాసింగ్. రాష్ట్ర కమిటీని కిషన్ రెడ్డి వేశారా? లేక రామచందర్ రావు వేశారా అని ప్రశ్నించారు. రామచందర్ రావు మంచి వ్యక్తే కానీ..రబ్బర్ స్టాంప్ అని అన్నారు. ఈ ప్లానింగ్ అంతా కిషన్ రెడ్డిదేనని విమర్శించారు. కిషన్ రెడ్డి రాజీనామా చేస్తే తాను కూడా చేస్తానని అన్నారు. కిషన్ రెడ్డి ఇండిపెండెంట్ గా పోటీ- చేయాలి. నేనూ చేస్తా..ఎవరు గెలుస్తారో చూసుకుందాం అని సవాల్ విసిరారు. రాజాసింగ్ ఎప్పుడైనా ఏక్ నిరంజన్ అని..తన వెనుక ఎవరూ లేరన్నారు .రాజీనామా చేయనని ఏం చేసుకుంటారో చేసుకోండని వ్యాఖ్యానించారు. అధికారంలోకి వచ్చే పార్టీని పండబెట్టారని వ్యాఖ్యానించారు. ఇపుడు ఏ కార్యకర్త పనిచేయడానికి ఇష్టపడటం లేదన్నారు. తనపై పోస్టులు పెట్టిన వ్యక్తి ఎక్కడుంటాడో చూసుకోవాలని హితవు పలికారు. తన గురించి విమర్శించే వాళ్లు వాళ్ల గురించి ఆలోచించుకోవాలని సూచించారు రాజాసింగ్. తన మీద విమర్శలు చేసే అర్హత ప్రధాన కార్యదర్శి అశోక్ కు లేదన్నారు. గతంలో ఏబీవీపీ కార్యకర్తలపై కేసులు పెట్టిచ్చిన చరిత్ర అశోక్ దని చెప్పారు.నెలకు డబ్బులిచ్చి సోషల్ మీడియాలో తప్పుడు ప్రచారం చేస్తున్నారని ఆరోపించారు. బీజేపీ కార్యకర్తల గొంతుకగా తాను మాట్లాడుతున్నానని చెప్పారు. కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి రాజీనామా చేస్తే.. నేను కూడా ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేస్తా. ఇద్దరం కలిసి ఎన్నికలకు వెళ్దాం. భాజపా నాకు ఎలాంటి సహకారాలు అందించలేదు. పార్టీలో నేను ఎలాంటి పదవి ఆశించలేదు. ఇప్పుడున్న కమిటీతో రాష్ట్రంలో భాజపా అధికారంలోకి రాదు. ఈ కమిటీతో అధికారంలోకి వస్తే రాజకీయ సన్యాసం చేస్తా

. పార్టీని నాశనం చేస్తున్నదెవరో మరోసారి చెబుతా.ఢిల్లీ పెద్దలు నాకు తరచూ ఫోన్ చేసి మాట్లాడతారు. నాకు ఎప్పటి నుంచో కేంద్రంలోని పెద్దల ఆశీర్వాదం ఉంది. వాళ్లను కలిసి పార్టీలో జరిగిందంతా చెబుతా. నేను ఎప్పటికీ భాజపా నేతనే. సెక్యులర్ వాదిని కాదు. భారత రాష్ట్ర సమితి, కాంగ్రెస్ పార్టీల్లో చేరను. పార్టీ సభ్యత్వానికి రాజీనామా చేసినందుకు యూపీ సీఎం యోగి ఆదిత్యనాథ్ ఫోన్ చేసి తిట్టారు. నేను చేసే కామెంట్స్ పార్టీపై కాదు.. కొందరు నేతలపై మాత్రమే. కార్యకర్తలు ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదు. ఢిల్లీ పెద్దలు పిలిస్తే వెళ్లేందుకు సిద్ధంగా ఉన్నా అని రాజా సింగ్ తెలిపారు.

## హైదరాబాద్‌లో ట్రాఫిక్ కష్టాలకు చెక్ పెట్టాలి



న్యూఢిల్లీ:ఢిల్లీ పర్యటనలో ఉన్న తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బుధవారం కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్‌తో భేటీ అయ్యారు. కంటోన్మెంట్‌లో రహదారి విస్తరణ, రక్షణశాఖ భూముల బదలాయింపుపై చర్చించారు. ఈ సమావేశంలో రాష్ట్రానికి సంబంధించిన పలు కీలక అంశాలపై చర్చించారు. ముఖ్యంగా, తెలంగాణలో ట్రాఫిక్ సమస్యలను పరిష్కరించేందుకు అవసరమైన రక్షణ శాఖ భూములను బదలాయించాలని సీఎం రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. హైదరాబాద్‌లోని ట్రాఫిక్ రద్దీని తగ్గించడానికి స్కైవేలు, ఎలివేటెడ్ కారిడార్ల నిర్మాణం అత్యవసరం అని ముఖ్యమంత్రి వివరించారు. ఈ ప్రాజెక్టుల నిర్మాణానికి రక్షణ శాఖ ఆధీనంలో ఉన్న భూములను రాష్ట్రానికి బదిలీ చేయాలని కోరారు. ముఖ్యంగా, మెహదీపట్నం రైతుబజార్ వద్ద స్కై వాక్ నిర్మాణానికి భూమి అవసరమని, దీనివల్ల ప్రజలకు మెరుగైన సౌకర్యాలు లభిస్తాయని చెప్పారు. సమావేశంలో సీఎం రేవంత్ రెడ్డి మరో ముఖ్యమైన అంశం రాజీవ్ రహదారి విస్తరణను కూడా ప్రస్తావించారు. హైదరాబాద్-కరీంనగర్-రామగుండంలను కలిపే ఈ రహదారిలో, ప్యాకేజీ జంక్షన్ నుండి ఔటర్ రింగ్ రోడ్డు జంక్షన్ వరకు ఆరు లేన్ల ఎలివేటెడ్ కారిడార్ నిర్మాణానికి 83 ఎకరాల రక్షణ శాఖ భూమి అవసరమని తెలిపారు. ఈ ప్రాజెక్టు పూర్తి అయితే ట్రాఫిక్ రద్దీ గణనీయంగా తగ్గుతుందని వివరించారు. వీటితో పాటు-, తెలంగాణలో సైనిక్ స్కూల్ ఏర్పాటుపైనా ఈ సమావేశంలో చర్చ జరిగినట్లు- సమాచారం.లంగర్‌హౌజ్ వద్ద గాంధీ సరోవర్ ప్రాజెక్టు కోసం 98.20 ఎకరాల రక్షణశాఖ భూములు తెలంగాణ ప్రభుత్వానికి బదలాయించాలని కోరారు. మూసీ, ఈసీ నదుల సంగమం సమీపంలో 'గాంధీ సర్కిల్ ఆఫ్ యూనిటీ-' నిర్మాణాన్ని చేపట్టనున్నట్లు తెలిపారు. జాతీయ సమైక్యత, గాంధేయ విలువలకు సంకేతంగా గాంధీ సరోవర్ ప్రాజెక్టు నిలుస్తుందని పేర్కొన్నారు. గాంధీ సిద్ధాంతాలను ప్రచారం చేసే నాలెడ్జ్ హబ్, ధ్యాన గ్రామం నిర్మిస్తామన్నారు. చేనేత ప్రచార కేంద్రం, ప్రజా వినోద స్థలాలు, ఘాట్లు-, శాంతి విగ్రహం, మ్యూజియం ఏర్పాటు చేస్తామని రాజ్‌నాథ్ సింగ్‌కు సిఎం తెలిపారు. సీఎం వెంట పలువురు తెలంగాణ ఎంపీలు కూడా ఈ భేటీలో పాల్గొన్నారు.

రాజ్ నాథ్ సింగ్‌తో జరిగిన ఈ సమావేశం రాష్ట్ర అభివృద్ధి ప్రాజెక్టులకు ఊతమిస్తుందని భావిస్తున్నారు. ఇదిలావుంటే అణచివేత, దమనకాండపై చాకలి ఐలమ్మ ధిక్కార పతాకాన్ని ఎగురవేశారని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు చాకలి ఐలమ్మ వర్ధంతి సందర్భంగా ఆమె చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. తెలంగాణ గడ్డపై దొరల అహంకారానికి, నిరంకుశత్వానికి వ్యతిరేకంగా 80 ఏళ్ల క్రితమే జంగ్ సైరన్ ఊదిన యోధురాలు అని తెలిపారు. సమ్మక్క, సారలమ్మ, చాకలి ఐలమ్మ స్ఫూర్తితోనే తెలంగాణ తల్లి విగ్రహాన్ని రూపొందించినట్లు గుర్తుచేశారు.

### నేపాల్‌లో చిక్కుకున్న తెలంగాణ వాసులకు అండ

## తెలంగాణ భవన్‌లో హెల్ప్‌లైన్ ఏర్పాటు

హైదరాబాద్:నేపాల్‌లో అల్లర్లు, రాజకీయ అస్థిరత నేపథ్యంలో, తెలంగాణ ప్రభుత్వం అక్కడి పౌరులకు అండగా నిలిచింది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు, న్యూఢిల్లీలోని తెలంగాణ భవన్‌లో ఒక ప్రత్యేక హెల్ప్‌లైన్‌ను ఏర్పాటు చేసింది. నేపాల్‌లో చిక్కుకున్న తెలంగాణ పౌరులకు, వారి కుటుంబ సభ్యులకు సహాయం అందించడమే ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశం. ప్రస్తుతానికి, ఏ తెలంగాణ పౌరుడికి గానీ గాయాలు లేదా అదృశ్యమైనట్లు ఎలాంటి నివేదికలు అందలేదు.అయినప్పటికీ, తెలంగాణ ప్రభుత్వం ముందుజాగ్రత్త చర్యలు చేపట్టింది. విదేశాంగ మంత్రిత్వ శాఖ, అలాగే కాఠ్మండులోని భారత రాయబార కార్యాలయంతో సమన్వయం చేసుకుంటూ, అక్కడ ఉన్న తమ పౌరుల భద్రతను, అలాగే వారిని సురక్షితంగా వెనక్కి రప్పించే ఏర్పాట్లను పర్యవేక్షిస్తోంది.సహాయం కోసం తెలంగాణ పౌరులు ఈ క్రింది అధికారులను సంప్రదించవచ్చునిసూచించింది. ప్రైవేట్ సెక్రటరీ, రెసిడెంట్ కమిషనర్ లైజన్ హెడ్ వందన. ఫోన్: 91 9871999044. లైజన్ ఆఫీసర్ జి. రక్షిత్ నాయక్ ఫోన్: 91 9643723157.పబ్లిక్ రిలేషన్స్ ఆఫీసర్ సిహెచ్. చక్రవర్తి.. ఫోన్: 91 9949351270. పౌరులందరూ అధికారిక ప్రకటనలను మాత్రమే అనుసరించాలని, ధృవీకరించని సమాచారాన్ని నమ్మవద్దని, ఇతరులకు పంపవద్దని ప్రభుత్వం విజ్ఞప్తి చేసింది. ఈ క్లిష్ట పరిస్థితుల్లో తన ప్రజల భద్రత, సంక్షేమం పట్ల తెలంగాణ ప్రభుత్వం నిబద్ధతతో ఉందని ఈ సందర్భంగా పేర్కొంది.


ఉత్తేజిత దినపత్రిక



# లో బ్యాటరీ ఫోన్‌తో క్యాబ్ బుక్ చేస్తే ఎక్కువ ఛార్జీలా?

లో బ్యాటరీ ఉన్న ఫోన్‌తో క్యాబ్ బుకు చేసేందుకు ప్రయత్నిస్తే అదనపు ఛార్జీలు పడుతున్నాయా? ఫోన్ మోడల్, బ్యాటరీ పర్సంటేజ్ బట్టి క్యాబ్ సేవల యాప్స్ ఛార్జీలు చూపిస్తున్నాయా? అసలు ఏంటి? సోషల్ మీడియాలో కొత్త డిబెట్‌కి దారితీసిన ఈ విషయం గురించి తెలుసుకునే ప్రయత్నం చేద్దాం.

దేశంలో చాలా సంస్థలు ఆన్‌లైన్ ద్వారా క్యాబ్ సేవలు అందిస్తున్నాయి. ఇప్పుడు బైక్ ట్యాక్సీలు సైతం అందుబాటులోకి వచ్చాయి. వీటితో పాటు ఇప్పుడు ఫుడ్, గ్రాసరీలు సైతం ఇంటికే తీసుకొచ్చే యాప్స్ వచ్చాయి. అయితే, ఈ ప్లాట్‌ఫామ్స్ అనుసరించే ప్రైసింగ్ విధానంపై సోషల్ మీడియాలో ఫిర్యాదులు వెల్లువెత్తున్నాయి. ఫోన్ ధరను బట్టి ఛార్జీలు వసూలు చేస్తున్నారంటూ ఇటీవలే పెద్ద రచ్చ అయింది. ఆండ్రాయిడ్ ఫోన్లు అయితే ఒకలా, యాపిల్ ఫోన్లు అయితే ఒకలా ఛార్జీలు చూపిస్తున్నాయంటూ చాలా మంది సోషల్ మీడియాలో ఫోటోలతో పోస్టులు చేసిన సంగతి తెలిసిందే. తాజాగా మరో కొత్త విషయం తెరపైకి వచ్చింది. ఫోన్ బ్యాటరీ పర్సంటేజీ ఆధారంగానూ క్యాబ్ సంస్థలు ఛార్జీలు వసూలు చేస్తున్నాయటా. ఫోన్లో ఛార్జింగ్ తక్కువగా ఉన్నప్పుడు బుక్ చేసేందుకు ప్రయత్నిస్తే ఎక్కువ ఛార్జీలు చూపిస్తున్నాయని ఓ వ్యక్తి సోషల్ మీడియా చేసిన పోస్ట్ వైరల్ అవుతుంది. దీనిపై కొత్త డిబెట్ మొదలైంది.



ఇంజినీరింగ్ హబ్ అనే టెక్ ప్లేస్‌మెంట్ సంస్థను నడిపిస్తోన్న డిల్లీ వ్యక్తి రిషభ్ సింగ్ సోషల్ మీడియా ఎక్స్‌లో ఈ విషయంపై పోస్ట్ చేశారు. క్యాబ్ సర్వీసులు అందించే ఉబర్ ఫోన్ మోడల్ బట్టే కాకుండా అందులో ఉన్న బ్యాటరీ పర్సంటేజీని బట్టి సైతం ఛార్జీలు వసూలు చేస్తోందని పేర్కొన్నారు. రెండు ఆండ్రాయిడ్, రెండు ఐఓఎస్ ఫోన్లను వినియోగించి పరిశీలించినప్పుడు అసలు విషయం బయటపడిందని పేర్కొన్నారు. ఆ నాలుగు ఫోన్లలో ఒకే అకౌంట్‌తో లాగిన్ అయి, ఒకే ప్రదేశానికి బుక్ చేసినప్పుడు ధరల్లో చాలా తేడా ఉన్నట్లు చెప్పుకొచ్చారు.

ఆండ్రాయిడ్, ఐఓఎస్ ఫోన్లను బట్టి డిస్కౌంట్లలోనూ తేడా ఉందని 13 శాతం, 50 శాతం ఉందని సింగ్ తెలిపారు. తక్కువ బ్యాటరీ పర్సంటేజీ ఉన్న ఫోన్లో ఎక్కువ రేటు చూపించిందని తెలిపారు. సాధారణంగా బ్యాటరీ తక్కువ ఉన్న సమయంలో యూజర్ ఎమర్జెన్సీని సొమ్ము చేసుకుంటోందని ఆరోపించారు. ఉబర్ ప్రైసింగ్ విధానంలో పారదర్శకత అవసరమని నొక్కి చెప్పారు. ఇతర క్యాబ్ సంస్థలు సైతం సరైన ప్రైసింగ్ విధానం అమలు చేసి యూజర్ల నమ్మకాన్ని నిలబెట్టుకోవాలని కోరారు.

ప్రస్తుతం ఆ పోస్ట్ వైరల్ అవుతోంది. క్యాబ్ సంస్థలు ఇలాంటి ప్రైసింగ్ విధానాన్ని అమలు చేయడం సరైన పద్ధతి కాదని కొందరు నెటిజన్లు కామెంట్లు చేశారు. ఈ విషయంలో తనకూ అనుమానం ఉండేదని, ఈ పోస్టు ద్వారా అది రుజువైందంటూ ఓ వ్యక్తి రాసుకొచ్చారు. తక్కువ ధర ఉండే ఆండ్రాయిడ్ ఫోన్ వాడడం మంచిదని మరోకరు పేర్కొన్నారు. క్యాబ్ సంస్థలతో పాటుగా క్విక్ కామర్స్ ప్లాట్ ఫామ్స్ ఇలాంటి పద్ధతులే అవలంభిస్తున్నాయని రాసుకొచ్చారు.

# ఒక్కరోజే ఏకంగా రూ. 6 లక్షలు జంప్.. ఇన్వెస్టర్లకు పండగే!



క్రిప్టో కరెన్సీ మార్కెట్‌లో కింగ్‌గా పేరుగాంచిన బిట్ కాయిన్ రోజురోజుకూ దూసుకెళ్తూనే ఉంది. సరికొత్త గరిష్టాల్ని తాకుతూ చరిత్ర సృష్టిస్తోంది. 2 నెలల కిందట అమెరికా అధ్యక్షుడిగా తిరిగి డొనాల్డ్ ట్రంప్ ఎన్నికవగా దూసుకెళ్లిన బిట్‌కాయిన్ ఇప్పుడు అధికార పగ్గాలు చేపట్టనున్న వేళ ఆల్ టైమ్ హైని నమోదు చేసింది. దీంట్లో ఇన్వెస్ట్ చేసే వారికి కాసుల పంట పండిస్తోంది.

వరల్డ్స్ బిగ్గెస్ట్ క్రిప్టో కరెన్సీ బిట్‌కాయిన్ చరిత్ర సృష్టిస్తూనే ఉంది. కళ్లుచెదిరేలా ధర పెరుగుకుంటూ పోతోంది. ఇప్పుడు మరోసారి జీవనకాల గరిష్ట స్థాయిల్ని నమోదు చేసింది. జనవరి 20న అమెరికా ప్రెసిడెంట్‌గా రిపబ్లికన్ పార్టీకి చెందిన డొనాల్డ్ ట్రంప్ .. భారత కాలమానం ప్రకారం సోమవారం రాత్రి 10.30 గంటలకు అధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టనున్నారు. దీంతో వైట్ హౌస్‌కు అధికారికంగా మారినట్లవుతుంది. ఈ క్రమంలోనే మొదటినుంచీ క్రిప్టో అనుకూల వైఖరి అవలంబిస్తున్న ట్రంప్ రాక నేపథ్యంలో.. ఇన్వెస్టర్లు భారీగా కొనుగోళ్లు చేస్తున్నారు. ధర ఊహించని రీతిలో పెరుగుతోంది. ఇంట్రాడేలో ఏకంగా 1,09,241 డాలర్లను దాటి ట్రేడయింది. ఇది భారత కరెన్సీలో చూస్తే ఇది రూ. 94 లక్షలకుపైనే ఉంటుంది.

ప్రస్తుతం వార్త రాస్తున్న సమయంలో జనవరి 20 సాయంత్రం 5 గంటలకు 1,08,235 డాలర్ల వద్ద ఉంది. భారత కరెన్సీలో చూసినట్లయితే రూ. 93.65 లక్షల వద్ద కొనసాగుతోంది. ఇక్కడ విశేషం ఏంటంటే.. ఇవాళ ఒక్కరోజులోనే బిట్‌కాయిన్ ధర 7 శాతానికిపైగా పెరిగింది. విలువ పరంగా చూస్తే రూ. 6.25 లక్షల వరకు

> భారత కరెన్సీలో చూసినట్లయితే రూ. 93.65 లక్షల వద్ద కొనసాగుతోంది. ఇక్కడ విశేషం ఏంటంటే.. ఇవాళ ఒక్కరోజులోనే బిట్‌కాయిన్ ధర 7 శాతానికిపైగా పెరిగింది. విలువ పరంగా చూస్తే రూ. 6.25 లక్షల వరకు ఒక్కరోజులోనే ఎగబా కింది. దీంతో ఇందులో పెట్టుబడులు పెట్టిన వారికి ఊహించని రీతిలో లాభాలు వచ్చాయన్నమాట. క్రిప్టో కరెన్సీ అనేది ఏ బ్యాంకుల నియంత్రణలో ఉండదు.

ఒక్కరోజులోనే ఎగబాకింది. దీంతో ఇందులో పెట్టుబడులు పెట్టిన వారికి ఊహించని రీతిలో లాభాలు వచ్చాయన్నమాట. క్రిప్టో కరెన్సీ అనేది ఏ బ్యాంకుల నియంత్రణలో ఉండదు. ఇందులో తీవ్ర ఒడుదొడుకులు ఉంటాయి. రెండేళ్ల కిందట 20 వేల డాలర్ల వద్ద ఉండగా.. ఇంతలోనే లక్ష డాలర్లను దాటి ట్రేడవడం చూస్తేనే ఎంతలా పెరిగిందో చెప్పొచ్చు. ఇటీవల అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో రిపబ్లికన్ పార్టీ అభ్యర్థి డొనాల్డ్ ట్రంప్ గెల్చిన తర్వాత.. ఇది దూసుకెళ్లడం ప్రారంభించింది. ఆ సమయంలో 70 వేల డాలర్ల దిగువన ఉన్న బిట్ కాయిన్ ధర ఒక్కసారిగా 80 వేల డాలర్లు, 90 వేల డాలర్లు, లక్ష డాలర్లు ఇలా ఒక్కో మైలురాయిని దాటుకుంటూ వెళ్లింది.

క్రిప్టో కరెన్సీకి ప్రపంచానికే.. అమెరికాను రాజధానిగా చేయాలనే యోచనలో ట్రంప్ ఉన్నట్లు తెలుస్తోంది. గతంలోనూ దీనిపై సానుకూలంగానే ఉన్న ట్రంప్ ఇప్పుడు దానికి అనుకూలంగా ఏమైనా నిర్ణయాలు, చర్యలు తీసుకోవచ్చన్న అంచనాల నేపథ్యంలోనే విలువ పెరిగేందుకు కారణం అవుతుందని భావిస్తున్నారు. అధ్యక్ష ఎన్నికల ప్రచారం సమయంలో కూడా ట్రంప్.. క్రిప్టోకు అనుకూలంగా వ్యాఖ్యలు చేశారు. అదే జోష్‌లో ఆయన అధికార పగ్గాలు చేపట్టబోతున్న మరింత పైపైకి చేరుతోంది. దీనికి అదనంగా ట్రంప్, ఆయన సతీమణి మెలానియా ట్రంప్ వేర్వేరుగా తమ పేర్ల పేరిట మీమ్ కాయిన్స్ విడుదల చేయడం.. వీటికి ఊహించని రీతిలో డిమాండ్ పెరిగిపోవడం కూడా కారణంగా చెప్పొచ్చు.

# ఈ బ్యాంకులో కొత్త వడ్డీ రేట్లు..

## అత్యధికంగా వారికి 8.60 శాతం.. 18 నెలల్లో రూ. 5 లక్షలపై ఎంతొస్తుంది?



మీరు బ్యాంకుల్లో ఫిక్స్‌డ్ డిపాజిట్లు చేస్తున్నారా.. మరి ఏ బ్యాంకుల్ని ఎంచుకుంటున్నారు. ప్రభుత్వ రంగ బ్యాంకులతో పోలిస్తే.. ప్రైవేట్ బ్యాంకుల్లో.. దీనితో పోలిస్తే స్మాల్ ఫైనాన్స్ బ్యాంకుల్లోనే డిపాజిట్లపై అధిక వడ్డీ రేట్లు ఉంటాయి. ఇప్పుడు ప్రముఖ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ ఒకటి ఎఫ్‌డీ వడ్డీ రేట్లను సవరించింది. అత్యధికంగా ఏ టెన్యూర్‌పై వస్తుంది. పెట్టుబడుల కోసం ఎన్ని ఆప్షన్లు ఉన్నప్పటికీ.. సీనియర్ సిటిజెన్ల విషయానికి వస్తే రిస్క్ ఎక్కువ తీసుకోరు. వీరు రిస్క్ లేకుండా గ్యారెంటీ రిటర్న్స్ అందించే పథకాల్లో ఇన్వెస్ట్ చేసేందుకు మొగ్గుచూపుతారు. ఇందులో కేంద్ర ప్రభుత్వ పథకాలు, ఫిక్స్‌డ్ డిపాజిట్లు వంటివి ఉంటాయి. కేంద్ర ప్రభుత్వ పథకాల్లో మంచి రిటర్న్స్ ఇచ్చే స్కీమ్స్‌లో టెన్యూర్ చాలా వరకు ఎక్కువ సంవత్సరాలు ఉంటుంది. అందుకే బ్యాంక్ ఫిక్స్‌డ్ డిపాజిట్లు వీరికి ప్రత్యామ్నాయంగా కనిపిస్తుంటాయి. అందుబాటులో బ్యాంకులు ఎక్కువగా ఉండటం కూడా వారిని ఆకర్షించేందుకు మరో కారణంగా చెప్పొచ్చు. అన్ని బ్యాంకుల్లోనూ డిపాజిట్లపై వడ్డీ రేట్లు ఒకేలా ఉండవు. బ్యాంకుల్ని బట్టి ఇవి మారుతుంటాయి. ఉదాహరణకు ప్రభుత్వ రంగ బ్యాంకుల్లో వడ్డీ రేట్లు కాస్త తక్కువగానే ఉంటాయని చెప్పొచ్చు. అయితే సేఫ్టీ ఎక్కువగా ఉంటుంది. ప్రైవేట్ బ్యాంకుల్లో కాస్త వడ్డీ రేట్లు ఊరిస్తుంటాయి. ఇక వీటికంటే స్మాల్ ఫైనాన్స్ బ్యాంకుల్లో ఇంకా ఎక్కువ వడ్డీ రేట్లు ఉంటాయి. వీటిల్లోనే ప్రస్తుతం వడ్డీ రేట్లు అధికంగా ఉంటాయి. ఇక్కడ పూర్తి సేఫ్టీ ఉండకపోవచ్చు. ఇక్కడ మూలధన నిల్వ ఎక్కువగా ఉండకపోవడం వల్ల సమస్యలు రావచ్చు. అందుకే ఆర్బీఐ క్రెడిట్ గ్యారెంటీ స్కీమ్ కింద గరిష్టంగా రూ. 5 లక్షల వరకు డిపాజిట్లపై మాత్రమే గ్యారెంటీ ఉంటుంది.

ఇప్పుడు స్మాల్ ఫైనాన్స్ బ్యాంకుల్లోని ఒక ప్రముఖ బ్యాంక్ అయిన ఏయూ స్మాల్ ఫైనాన్స్ బ్యాంకు తాజాగా డిపాజిట్ వడ్డీ రేట్లు సవరించింది. రూ. 3 కోట్లకు లోబడిన బ్యాంక్ డిపాజిట్లపై కొత్త వడ్డీ రేట్లు ప్రకటించింది. ఈ నిర్ణయం 2025, జనవరి 20 నుంచి వర్తిస్తుందని స్పష్టం చేసింది. వడ్డీ రేట్లు సవరించిన తర్వాత సాధారణ ప్రజలకు అత్యధికంగా 8.10 శాతం, సీనియర్ సిటిజెన్లకు 8.60 శాతం వడ్డీ వస్తుంది. సాధారణ ప్రజలకు వారం రోజుల నుంచి పది సంవత్సరాల వ్యవధి డిపాజిట్లపై కనీసం 3.75 శాతం నుంచి గరిష్టంగా 8.10 శాతం వడ్డీ రేట్లు ఉండగా.. సీనియర్ సిటిజెన్లకు చూస్తే 4.25 శాతం నుంచి 8.60 శాతం వరకు వడ్డీ రేట్లు ఉన్నాయి. సాధారణ ప్రజల కంటే సీనియర్ సిటిజెన్లకు కనీసం 50 బేసిస్ పాయింట్ల వరకు ఉంటుంది. అత్యధికంగా 18 నెలల టెన్యూర్‌పై సాధారణ ప్రజలకు 8.10 శాతం వడ్డీ ఉండగా.. సీనియర్ సిటిజెన్లకు ఇదే టెన్యూర్ మీద 8.60 శాతం వడ్డీ రేట్లు ఉన్నాయి. ఇప్పుడు ఇదే కాలవ్యవధిపై రూ. 5 లక్షలు జమ చేసినట్లయితే మెచ్యూరిటీకి ఈ వడ్డీ రేట్ల ప్రకారం ఎంత వస్తుందో చూద్దాం. సాధారణ ప్రజలకు 8.10 శాతం వడ్డీ రేటు చొప్పున.. రూ. 5 లక్షలు జమ చేస్తే.. 18 నెలలకు రూ. 58,480 వడ్డీ వస్తుంది. ఇదే సీనియర్ సిటిజెన్లకు 8.60 శాతం లెక్కన 18 నెలల్లో.. రూ. 62,084 వడ్డీ వస్తుంది.

# మహమ్మద్ ప్రవక్తను అవమానించాడని పాప్ సింగర్‌కు మరణ శిక్ష..

మహమ్మద్ ప్రవక్తను అవమానించాడని పాప్ సింగర్ ఆమిర్ హుస్సేన్ మగ్‌సొద్లూకు ఇరాన్ కోర్టు మరణ శిక్ష విధించింది. గతంలో ఇదే కేసులో ఐదేళ్ల పాటు జైలు శిక్ష అనుభవించిన ఇతడిపై.. దేశ ద్రోహానికి పాల్పడినట్లు కూడా ఆరోపణలు వచ్చాయి. అయితే తాజాగా కేసును రీఓపెన్ చేయగా.. మహమ్మద్ ప్రవక్తను అవమానించిన ఘటనలో ఇతడికి మరణ శిక్ష విధించినట్లు న్యాయస్థానం వెల్లడించింది. అలాగే ఈ తీర్పును అప్పీల్ చేసుకునే అవకాశాన్ని కూడా కల్పించింది. ఆ పూర్తి వివరాలు మీకోసం.

మహమ్మద్ ప్రవక్తను అవమానించిన కేసులో పాప్ సింగర్ ఆమిర్ హుస్సేన్ మగ్‌సొద్లూకు ఇరాన్ కోర్టు మరణ శిక్ష విధించింది. గతంలో ఇదే కేసులో 5 సంవత్సరాల పాటు జైలు శిక్ష అనుభవించిన ఇతడి కేసును తాజాగా రీఓపెన్ చేశారు. ఈక్రమంలోనే అతడికి మరణ శిక్ష విధించారు. అయితే ఈ కేసు మాత్రమే కాకుండా ఇతడిపై దేశ ద్రోహానికి సంబంధించిన ఆరోపణలు కూడా ఉన్నాయి. అలాగే ఈ తీర్పును అప్పీల్ చేసుకునే అవకాశాన్ని కూడా న్యాయస్థానం అతడికి కల్పించింది. ఆ పూర్తి వివరాలపై ఓ లుక్కేద్దాం.

ఇరాన్‌కు చెందిన 37 ఏళ్ల ఆమిర్ హుస్సేన్ మగ్‌సొద్లూకు.. పాప్ సింగర్‌గా ప్రపంచ వ్యాప్తంగా గుర్తింపు తెచ్చుకున్నాడు. ముఖ్యంగా శరీరం అంతటా టాటూలు వేయించుకున్న ఇతడిని టట్లూగా కూడా పిలుస్తుంటారు చాలా మంది. 2016లో ఆమిర్ హుస్సేన్ అనేక సార్లు అరెస్ట్ అయ్యాడు. ఈక్రమంలోనే రెండేళ్ల పాటు జైలు శిక్ష అనుభవించాడు. జైలు నుంచి విడుదల అయ్యాక అంటే 2018లో ఇతడు టర్కీకి వెళ్లాడు. అక్కడే అనేక ఆల్బమ్స్ రూపొందించాలని ప్రయత్నిం చాడు. అలాగే పెద్ద పెద్ద కచేరీలలో కూడా ప్రదర్శన ఇచ్చాడు. ఇప్పటి వరకు ఆమిర్ హుస్సేన్ 21 ఆల్బమ్‌లను విడుదల చేయగా.. 2021లో చివరి ఆల్బమ్ విడుదల అయింది. అయితే అదే ఏడాది 16 ఏళ్ల వయసులో ఉన్న అమ్మాయిలను పెళ్లి చేసుకోవడానికి అనుమతించాలని కామెంట్లు చేస్తూ పెద్ద ఎత్తున కలకలం సృష్టించాడు ఆమిర్ హుస్సేన్. ఆ తర్వాత రెండేళ్లకు అంటే 2023లో పాస్‌పోర్ట్ గడువు ముగియడంతో.. ఇస్తాంబుల్ వెళ్లాలనుకున్న అతడిని అడ్డుకుని ఇరాన్‌కు అప్పగించారు టర్కీ పోలీసులు. అప్పటి నుంచి అతను ఇరాన్ కస్టడీలోనే ఉంటున్నాడు. ముఖ్యంగా వ్యభిచారాన్ని ప్రోత్సహించిన కేసులో ఈ పాప్ సింగర్‌కు పదేళ్ల జైలు శిక్ష పడింది. అలాగే మరో కేసులో ఇస్లామ్‌కు వ్యతిరేకంగా ప్రచారం చేసినందుకు కూడా శిక్ష వేశారు.



> 2016లో ఆమిర్ హుస్సేన్ అనేక సార్లు అరెస్ట్ అయ్యాడు. ఈక్రమంలోనే రెండేళ్ల పాటు జైలు శిక్ష అనుభవించాడు. జైలు నుంచి విడుదల అయ్యాక అంటే 2018లో ఇతడు టర్కీకి వెళ్లాడు. అక్కడే అనేక ఆల్బమ్స్ రూపొందించాలని ప్రయత్నిం చాడు. అలాగే పెద్ద పెద్ద కచేరీలలో కూడా ప్రదర్శన ఇచ్చాడు. ఇప్పటి వరకు ఆమిర్ హుస్సేన్ 21 ఆల్బమ్‌లను విడుదల చేయగా.. 2021లో చివరి ఆల్బమ్ విడుదల అయింది. అయితే అదే ఏడాది 16 ఏళ్ల వయసులో ఉన్న అమ్మాయిలను పెళ్లి చేసుకోవడానికి అనుమతించాలని కామెంట్లు చేస్తూ పెద్ద ఎత్తున కలకలం సృష్టించాడు ఆమిర్ హుస్సేన్.

తాజాగా మహమ్మద్ ప్రవక్తను అవమానించిన కేసులో ఇరాన్ కోర్టు.. ఇతడికి మరణ శిక్ష విధించింది. అయితే 2023లో ఇరాన్‌లో 900 మందికి పైగా మరణ శిక్షలు అమలు అయ్యాయి. గత తొమ్మిది సంవత్సరాలలో ఆ ఏడాదే ఎక్కువ మంది ఉరి తీయబడ్డారు. అలాగే 2023లో అమలు చేసిన ఉరి శిక్షల సంఖ్యతో పోలిస్తే ఈ రెండేళ్లలో ఆ సంఖ్య 6 శాతానికి పైగా పెరిగింది. ఇదంతా చూస్తుంటే పాప్ సింగర్ ఆమిర్ హుస్సేన్‌కు కూడా త్వరలోనే మరణ శిక్ష అమలు అయ్యే అవకాశం కనిపిస్తోంది. చూడాలి మరి ఏం జరగనుంది అనేది.

# జనాలపైకి కారెక్కించి 35 మంది చావుకు కారణమైన వృద్ధుడికి ఉరిశిక్ష అమలు!

గతేడాది నవంబర్ 11వ తేదీన చైనాలోని జుహాయ్ నగరంలో ఓ క్రీడల కేంద్రంపైకి కారు దూసుకెళ్లగా మొత్తం 35 మంది ప్రాణాలు కోల్పోగా.. మరో 43 మంది తీవ్రంగా గాయ పడిన విషయం అందరికీ తెలిసిందే. అయితే ఈ దారుణానికి కారణం అయిన కారు డ్రైవర్.. 62 ఏళ్ల ఫ్యాన్ వికియుని అరెస్ట్ చేసిన పోలీసులు కోర్టులో హాజరు పరచగా.. న్యాయస్థానం అతడికి ఉరిశిక్ష వేసింది. ఈక్రమంలోనే ఈరోజు శిక్షను అమలు చేసింది. నిందితుడిని ఉరి తీసింది.

35 మందికి మృతికి కారణమైన 62 ఏళ్ల వ్యక్తికి చైనా ఈరోజు ఉరిశిక్ష అమలు చేసింది. దక్షిణ చైనాలోని జుహాయ్ నగరంలో గతేడాది నవంబర్ 11వ తేదీ సాయంత్రం ఘోరం జరిగింది. జుహై నగరంలోని స్పోర్ట్స్ సెంటర్ బయట ఉన్న జన సమూహంపైకి 62 ఏళ్ల ఫ్యాన్ వికియు అనే వ్యక్తి తన కారుతో వేగంగా దూసుకెళ్లాడు. ఈ దుర్ఘటనలో 35 మంది అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయారు. మరో 43 మందికి తీవ్రంగా గాయపడ్డారు. అయితే నిందితుడిని అదుపులోకి తీసుకునేందుకు పోలీసులు ప్రయత్నించగా.. అతడు కత్తితో పొడుచుకుని ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డాడు.

2014 నుంచి చైనా వ్యాప్తంగా జరిగిన అత్యంత ఘోరమైన ఘటన ఇది. ఉద్దేశ పూర్వకంగానే జన సమూహంపైకి కారును వేగంగా నడిపినట్లు అధికారుల విచారణలో వెల్లడి అయింది. ప్రమాదానికి కారణమైన 62 ఏళ్ల వికియు ఈ ఘటనకు కొన్ని రోజుల ముందే భార్యతో విడాకులు తీసుకున్నట్లు అధికారులు గుర్తించారు. అయితే వృద్ధాప్యంలో భార్య దూరం కావడం, వ్యక్తిగత సమస్యలు, చికాకులతో జీవితంపై అసంతృప్తి చెందాడు. అలాగే ఆమెతో ఆస్తి పంపకాల విషయంలో కూడా తీవ్ర మనస్తాపం చెందాడు. ఈక్రమంలోనే కావాలనే తాను ఈ దారుణానికి పాల్పడినట్లు వికియు అధికారుల ముందు ఒప్పుకున్నాడు. అత్యంత క్రూరంగా, తీవ్రతతో సమాజానికి చెడు చేయాలన్న ఉద్దేశంతో చేసిన ఈ దాడి తీవ్రమైనదిగా న్యాయస్థానం పరిగణించింది. చైనాలో ఇలాంటి నేరాలు జరగడం చాలా అరుదు. పాశ్చాత్య దేశాల్లో చూసే ఇలాంటి తరహా ఘటనలు చైనాలో దాదాపుగా జరగవు. చైనా ఎన్నడూ చూడని విధంగా కారుతో పదుల మందిని తొక్కించి చంపడం, పోలీసులకు దొరికిన తర్వాత కత్తితో దాడి చేయడ లాంటి వాటిని చైనా కోర్టు తీవ్రంగా పరిగణించింది. నిందితుడిపై పక్కా ఆధారాలతో కఠిన చట్టాలపై కేవలం 2 నెలల వ్యవధిలో శిక్ష అమలు జరిగేలా చూసింది చైనా సర్కారు.




# నవజాత శిశువుల భద్రత పై అవగాహన

**ఉత్తేజిత ప్రతినిధి నందికొట్కూరు సెప్టెంబర్ 10**

వరల్డ్ పేషంట్ సేఫ్టీ ఆక్టివిటీస్ కార్యక్రమంలో భాగంగా నందికొట్కూరు పట్టణంలోని సామాజిక ఆరోగ్య కేంద్రంలో నవజాత శిశువులు పిల్లల భద్రత పై కుటుంబ సభ్యులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. డాక్టర్ కే.రాజ శేఖర్ మాట్లాడుతూ పిల్లలకు శిశువు గుర్తింపు ట్యాగ్‌లు, రోగనిరోధకత టీకాలు షెడ్యూల్ ప్రకారం వేయించాలి. పిల్లలను తాకేటప్పుడు చేతులు పరిశుభ్రంగా ఉంచుకోవాలి. అదే విధంగా శిశువుకు తల్లి పాల ద్వారా మాత్రమే శక్తివంతమైన రోగనిరోధక శక్తి లభిస్తుందన్నారు. పిల్లలు పాలు తాగకపోయినా వాంతులు జ్వరం బారిన పడినా వైద్యులను సంప్రదించాలని ఆయన తెలిపారు. డాక్టర్ షేక్ జక్కి అక్జాని,డాక్టర్ శ్వేత తదితరులు పాల్గొన్నారు.

# డొనాల్డ్ ట్రంప్ క్యాండిల్ లైట్ డిన్నర్.. హాజరైన అంబానీ దంపతులు



అగ్రరాజ్యం అమెరికా నూతన అధ్యక్షుడిగా డొనాల్డ్ ట్రంప్ ఆదివారం ప్రమాణ స్వీకారం చేయనున్నారు. ఈ నేపథ్యంలో డొనాల్డ్ ట్రంప్ పలువురు ప్రముఖులకు వాషింగ్టన్‌లో క్యాండిల్ లైట్ డిన్నర్ ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో రిలయన్స్ ఇండస్ట్రీస్ అధినేత ముకేష్ అంబానీ, ఆయన సతీమణి నీతా అంబానీ సహా పలువురు ప్రముఖులు పాల్గొన్నారు. దీనికి సంబంధించిన ఫోటో వైరల్ అవుతోంది. మరోవైపు అమెరికా 47వ అధ్యక్షుడిగా ట్రంప్ మరికొన్ని గంటల్లో ప్రమాణ స్వీకారం చేయనున్నారు.అమెరికా నూతన అధ్యక్షుడిగా డొనాల్డ్ ట్రంప్ మరికొన్ని గంటల్లో ప్రమాణం చేయనున్నారు. ఈ కార్యక్రమంలో వివిధ దేశాలకు చెందిన ప్రముఖులు, వ్యాపారవేత్తలు, సెలబ్రిటీలు పాల్గొననున్నారు. ఈ క్రమంలోనే రిలయన్స్ ఇండస్ట్రీస్ ఛైర్మన్ ముకేష్ అంబానీ, రిలయన్స్ ఫౌండేషన్ ఛైర్ పర్సన్ నీతా అంబానీ కూడా ఈ కార్యక్రమంలో పాల్గొననున్నారు. అయితే అంతకుముందే ముకేష్ అంబానీ, నీతా అంబానీ.. డొనాల్డ్ ట్రంప్‌తో భేటీ అయ్యారు. దీనికి సంబంధించిన ఫోటో, వీడియో వైరల్ అవుతున్నాయి. జనవరి 20వ తేదీ అంటే ఆదివారం రోజున అమెరికా నూతన అధ్యక్షుడిగా ట్రంప్ ప్రమాణ స్వీకారం చేస్తారు.

ప్రమాణ స్వీకారం సందర్భంగా వాషింగ్టన్‌లో డొనాల్డ్ ట్రంప్ క్యాండిల్ లైట్ డిన్నర్ ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి పలువురు ప్రముఖులు హాజరు కాగా.. అందులో ముకేష్, నీతా అంబానీలు కూడా ఉన్నారు. ఈ విషయాన్ని రిలయన్స్ ఫౌండేషన్ వెల్లడించింది. ఓ ప్రైవేటు విందులో ట్రంప్‌తో ముకేశ్ అంబానీ దంపతులు భేటీ అయ్యారని రిలయన్స్ ఫౌండేషన్ తెలిపింది. ప్రమాణ స్వీకారం సందర్భంగా డొనాల్డ్ ట్రంప్‌కు వారు శుభాకాంక్షలు తెలిపారని రిలయన్స్ ఫౌండేషన్ పేర్కొంది. డొనాల్డ్ ట్రంప్ నాయకత్వంలో ఇరుదేశాల సంబంధాలు మరింత బలోపేతం అవుతాయని ఆశిస్తున్నట్లు రిలయన్స్ ఫౌండేషన్ వెల్లడించింది.డొనాల్డ్ ట్రంప్ ప్రమాణ స్వీకారోత్సవంలో పలువురు అంతర్జాతీయ ప్రముఖులు పాల్గొననున్నారు. అలాగే భారత్

నుంచి కూడా పలువురు వ్యాపార దిగ్గజాలు హాజరుకానున్న ట్లు తెలిసింది. టెస్లా అధినేత ఎలాన్ మస్క్, అమెజాన్ ఫౌండర్ జెఫ్ బెజోస్, మెటా చీఫ్ మార్క్ జుకర్ బర్గ్, పలువురు టెక్ దిగ్గజాలు ఈ కార్యక్రమానికి హాజరుకాను న్నారు. ఇక ట్రంప్ ప్రమాణ స్వీకారోత్సవానికి భారతదేశం ప్రభుత్వ ప్రతినిధిగా విదేశాంగ శాఖ మంత్రి ఎస్. జైశంకర్ హాజరు కానున్నారు.ప్రమాణ స్వీకార కార్యక్రమంలో భాగంగా అమెరికా 47వ అధ్యక్షుడిగా డొనాల్డ్ ట్రంప్ బాధ్యతలు స్వీకరిస్తారు. 2017 నుంచి 2021 మధ్య అమెరికా 45వ అధ్యక్షుడిగా ట్రంప్ పనిచేసిన సంగతి తెలిసిందే. అయితే ఆ తర్వాత జరిగిన అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో డెమొక్రాటిక్ అభ్యర్థి జో బైడెన్.. అమెరికా అధ్యక్షుడిగా ఎన్నికయ్యారు. ప్రస్తుతం ఆయనే కొనసాగుతున్నారు.

ఉత్తేజిత దినపత్రిక

# పార్లపల్లి మరియు రాళ్ళదొడ్డి గ్రామంలో పొలంపిలుస్తోంది

**కర్నూలు జిల్లా ఉత్తేజిత ప్రతినిధి**






ఎమ్మిగనూరు సెప్టెంబర్ 10 బుధవారం ఎమ్మిగనూరు మండల పరిధిలోని పార్లపల్లి మరియు రాళ్లదొడ్డి గ్రామాలలో పొలం పిలుస్తోంది కార్యక్రమం రైతులకు సలహాలు సూచన అందజేయడంతో పాటు ఉల్లి పంట వేసిన రైతులు దాదాపుగా 100 నుంచి 110 రోజులకు మాత్రమే కోతకు వస్తుంది. అలా కాకుండా ముందస్తుగా కోత కోయకూడదు ఉల్లిగడ్డ సైజు లో మరియు నాణ్యత ఉండి రైతులు ఆరబెట్టుకొని ఎమ్మిగనూరు మార్కెట్ యార్డుకు తీసుకెళ్తే ప్రభుత్వ మద్దతు ధర వస్తుంది మరియు పంట నమోదు విధిగా చేయించుకోవాలి.

అధిక యూరియా వాడకం వల్ల అనేక పర్యావరణ మరియు ఆర్థిక సమస్యలు తలెత్తుతున్నాయి:

నేల సారం తగ్గిపోవడం: రసాయన ఎరువుల అధిక వాడకం నేలలోని సూక్ష్మజీవులను, సేంద్రీయ పదార్థాన్ని నాశనం చేస్తుంది.

భూగర్భ జలాల కాలుష్యం: యూరియాలోని నైట్రేట్లు నీటిలో కరిగి భూగర్భ జలాలను కలుషితం చేస్తాయి, ముఖ్యంగా పిల్లలలో ఆరోగ్య సమస్యలకు దారితీస్తాయి.

**యూరియా పై ముఖ్య సూచనలు:**

యూరియాపై ఆధారపడటాన్ని తగ్గించడానికి , నేల సారాన్ని కాపాడటానికి అనేక ప్రత్యామ్నాయాలు అందుబాటులో ఉన్నాయి:

1. నానో యూరియా: IFFCO అభివృద్ధి చేసిన ఈ ద్రవ రూపంలో ఉన్న నానో యూరియా 500ml బాటిల్‌తో ఒక 45 కిలోల యూరియా బస్తాకు ప్రత్యామ్నాయం. దీన్ని పిచికారీ రూపంలో పంట ఆకులపై చల్లితే, మొక్కలు నేరుగా పోషకాలను గ్రహిస్తాయి, దీనివల్ల వృథా తగ్గుతుంది మరియు పర్యావరణానికి హాని తక్కువగా ఉంటుంది.
2. జీవ ఎరువులు (Organic Fertilizers): పశువుల ఎరువులు, కంపోస్ట్, వర్మీ కంపోస్ట్ వంటివి భూమిలో సూక్ష్మజీవుల క్రియాశీలతను పెంచి, సహజంగా నైట్రోజన్‌ను అందిస్తాయి.
3. బయోఫెర్టిలైజర్లు: అజోటోబాక్టర్, రైజోబియం, అజోస్పిరిల్లం వంటి సూక్ష్మజీవులు గాలిలోని నత్రజనిని నేలలో స్థిరపరుస్తాయి, తద్వారా రసాయన ఎరువుల అవసరం తగ్గుతుంది.
4. పంటల మార్పిడి (Crop Rotation): పప్పు పంటలను (కంది, పెసర, మినుములు) ఇతర పంటలతో మార్చి వేయడం వల్ల వాటి వేళ్ళలో ఉండే రైజోబియం బ్యాక్టీరియా నేలలో నత్రజనిని పెంచుతుంది.
5. ఇంటిగ్రేటెడ్ న్యూట్రియెంట్ మేనేజ్‌మెంట్ (INM): రసాయన, జీవ , బయోఫెర్టిలైజర్లను సమతుల్యంగా వాడటం ద్వారా దీర్ఘకాలికంగా భూమి సారం నిలుస్తుందిరైతులు యూరియా వాడకాన్ని తగ్గిస్తే తక్కువ ఖర్చుతోనే మెరుగైన ఫలితాలు పొందవచ్చు:

లి ఎరువు ఖర్చు తగ్గింపు: యూరియా బస్తాల సంఖ్య తగ్గుతుంది. ప్రస్తుతం వాడే యూరియాలో చాలా భాగం గాలిలోకి లేదా నీటిలోకి పోతుంది.ఇది వృథా ఖర్చు.

సమతుల్య ఎరువుల వాడకం: నానో యూరియా వంటి ప్రత్యామ్నాయాలను వాడితే తక్కువ మొత్తంలోనే పంటకు అవసరమైన పోషకాలు లభిస్తాయి. భూమి సారం కాపాడడం: ప్రత్యామ్నాయాల వల్ల నేల సారం నిలిచి, భవిష్యత్తులో యూరియా కొనాల్సిన అవసరం తగ్గుతుంది. పురుగుమందుల ఖర్చు తగ్గింపు: అధిక యూరియా వాడకం వల్ల పంటలు బలహీనపడి, పురుగులకు ఎక్కువగా గురవుతాయి. సమతుల్య పోషణతో పంటలు ఆరోగ్యంగా ఉంటాయి, తద్వారా పురుగుమందుల ఖర్చు తగ్గుతుంది. పంట దిగుబడి పెరుగుదల: సరైన పోషకాలు అందడం వల్ల పంటలు ఆరోగ్యంగా పెరిగి, అధిక దిగుబడిని ఇస్తాయి, రైతుకు అదనపు ఆదాయం లభిస్తుంది.

# దళిత సమ్మేళన సభ ను జయప్రదం చేయండి

**కర్నూలు జిల్లా ఉత్తేజిత ప్రతినిధి**



, గోనెగండ్ల సెప్టెంబర్ 10 బుధవారం

ఈనెల 13న ఎమ్మిగనూరు పట్టణంలో కుర్ణి కళ్యాణ మండపం నందు పార్టీలకతీతంగా తలపెట్టిన "దళిత సమ్మేళన సభ" కు మాల, మాదిగ,బేడ, బుడగజంగాలు, ఎరుకుల సామాజిక వర్గాలు పెద్ద ఎత్తున హాజరై జయప్రదం చేయాలని కెవిపిఎస్ జిల్లా అధ్యక్షులు యస్. దేవ సహాయం, డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ భవన సాధన కమిటి చైర్మన్ కదిరికోట ఆదెన్న, ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి జి. ఆనంద్ చైతన్య మాదిగ లు పిలుపునిచ్చారు. వారు బుధవారం మండల కేంద్రమైన గోనెగండ్ల ఎస్సీ కాలనీలో డప్పు కళాకారుల సంఘం కర్నూలు జిల్లా అధ్యక్షులు కరుణాకర్ తో కలిసి పాత్రికేయుల సమావేశం నిర్వహించారు. ముందుగా దళిత సమ్మేళన సభ కరపత్రంలను విడుదల చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... దళితులు పోరాటాలతో సాధించుకున్న అంబేద్కర్ భవన స్థలంలో నిధులు కేటాయించి నిర్మాణానికి చర్యలు తీసుకోవాలన్నారు. ఎమ్మిగనూరు పట్టణంలో భారత మాజీ ఉప ప్రధాని, దళితుల ఆశాజ్యోతి డాక్టర్ బాబూ జగ్జీవన్ రామ్ గారి కాంస్య విగ్రహాన్ని నెలకొల్పాలని డిమాండ్ చేశారు. గోనెగండ్ల మండలంలో ప్రతి గ్రామం నుండి దళితులు తరలి రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో గోనెగండ్ల ఎంపీటీసీ తాయప్ప తదితరులు పాల్గొన్నారు.

# దళిత సమ్మేళన సభకు తరలిరండి!

KVPS జిల్లా అధ్యక్షులు యస్. దేవ సహాయం పిలుపు

**కర్నూలు జిల్లా ఉత్తేజిత ప్రతినిధి**



ఎమ్మిగనూరు. సెప్టెంబర్ 10 బుధవారం డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ భవన నిర్మాణానికి రూ.2 కోట్లు నిధులు మంజూరు, డాక్టర్ బాబూ జగ్జీవన్ రామ్ కాంస్య విగ్రహం ఏర్పాటు డిమాండ్లతో ఈ నెల 13 న శనివారం ఎమ్మిగనూరు పట్టణంలో కుర్ణి కళ్యాణ మండపం నందు తలపెట్టిన దళితుల ఆత్మీయ సమ్మేళన సభ కు ఎమ్మిగనూరు నియోజకవర్గంలోని దళితులు పెద్ద ఎత్తున తరలి రావాలని డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ భవన సాధన కమిటి గౌరవాధ్యక్షులు, కెవిపిఎస్ జిల్లా అధ్యక్షులు యస్. దేవ సహాయం పిలుపునిచ్చారు. ఆయన ఈ సందర్భంగా మాట్లాడుతూ... శనివారం ఉదయం 10:30 గంటలకు సభ ప్రారంభం అవుతున్నట్లు తెలిపారు. ఆరు సంవత్సరాలు సుదీర్ఘంగా దళితులు పోరాడి సాధించుకున్న అంబేద్కర్ భవన స్థలంలో భవన నిర్మాణానికి నిధులు మంజూరు చేసి తక్షణ చర్యలు తీసుకోవాలని కోరారు. ఎమ్మిగనూరు మున్సిపల్ కౌన్సిల్ తీర్మానం నెంబర్: 153/2012 ఆమోదం మేరకు పట్టణంలోని రిక్రియేషన్ క్లబ్ ఎదురుగా పార్క్ రోడ్డు డివైడర్ నందు భారత మాజీ ఉప ప్రధాని, దళితుల ఆశాజ్యోతి, స్వాతంత్ర్య సమర యోధులు డాక్టర్ బాబూ జగ్జీవన్ రామ్ గారి విగ్రహాన్ని నెలకొల్పాలని కోరారు

## సిఐటియు విస్తరణకు కార్యకర్తలు కృషి చేయాలి సిఐటియు నాల్గవ

# మహాసభ తీర్మానం

**కర్నూలు జిల్లా ఉత్తేజిత ప్రతినిధి**




ఎమ్మిగనూరు సెప్టెంబర్ 10 బుధవారం సెప్టెంబర్ పది 10పల్లె సిఐటియు మండల నూతన కమిటీ ఎంపిక సిఐటియు నాల్గవ మండల మహాసభలో సిఐటియు జిల్లా అధ్యక్షులు పి రాధాకృష ఎమ్మిగనూరు మండలం సిఐటి నాలుగో మహాసభ కార్మికులు ఆధ్వర్యంలో సిఐటియు మండల నూతన కమిటీ ఎన్నుకోవడం జరిగింది అధ్యక్షులు పి గోవిందు ఉపాధ్యక్షులు బి గోవర్ధన్ అమ్మ జే నాగరాజు ఏ సురేష్ సిఐటియు మండల ప్రధాన కార్యదర్శిగా బి రాముడు సహాయ కార్యదర్శి లు గా కే శైలజ బి శివలక్ష్మి ఎస్ నాగలక్ష్మి రమేష్ కే ఇస్మాయిల్ కోశాధికారిగా కే కాజా కార్యవర్గ సభ్యులుగా ఎన్నుకోవడం జరిగింది అలాగే మండల కమిటీ సభ్యులుగా 18 మంది బంధాలతో యుఎం నాగలక్ష్మి బి రాజు కే మాధవి బి కేసన్న కే రంగలక్ష్మి ఎం రాజేశ్వరి ఎం గిరిబాబు డి ఉస్మాను వలే బి తిమ్మప్ప ఎం రమేష్ ఎం ప్రవీణ్ సి నారాయణ బి గ్రేస్ అమ్మ ఎస్ చిట్టెమ్మ మౌలాబి డి రవికుమార్ సుజాత తదితరులు సిఐటియు మండల కమిటీగా కార్మికులు ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది ఈ సందర్భంగా సిఐటియు జిల్లా అధ్యక్షుడు పిఎస్ రాధాకృష్ణ సిఐటియు మండల అధ్యక్ష కార్యదర్శులు పి గోవిందు బి రాముడు మాట్లాడుతూ కార్మికుల సమస్యల సాధనకై సమరశీల ఉద్యమాలకు కార్మికులు సన్నద్ధం కావాలని అలాగే శ్రమ దోపిడీ చేయిస్తున్న పాలకవర్గాలపై ఉద్యమాలకు సిద్ధం కావాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఎన్నికల ముందు ఎన్నికల తర్వాత ఇచ్చిన హామీలను అమలు చేయాలని కార్మికులకు నష్టం చేసే నాలుగు లేబర్ చట్టాలను రద్దు చేయాలని కనీస వేతనం 26000 ఇవ్వాలని కాంటాక్ట్ అవుట్సోర్సింగ్ కార్మికులను రెగ్యులర్ చేయాలని కార్మికులందరికీ 62 సంవత్సరాల సర్వీసును జీవోను విడుదల చేయాలని హమాలీ ఆటో భవన కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని మూతపడిన పరిశ్రమలను తెరిపించాలని కాయలపడ్డ పరిశ్రమలను కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఆదుకోవాలని తదితర తీర్మానాలను మహాసభ ఏకగ్రీవంగా ఆమోదించడం జరిగింది

# ఎమ్మిగనూరులో అంబేద్కర్ భవనానికినిర్మాణానికి నిధులు ప్రకటించాలని బిజెపి నాయకులు గురురాజు దేశాయ్ మరియు దయాసాగర్ గారు డిమాండ్ చేశారు.



**కర్నూలు జిల్లా ఉత్తేజిత ప్రతినిధి ఎమ్మిగనూరు సెప్టెంబర్ 10 బుధవారం**

భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షులు శ్రీ రామకృష్ణ గారి ఆదేశాల మేరకు కర్నూలు జిల్లాలోని ఎమ్మిగనూరు పట్టణంలో డా. బి.ఆర్. అంబేద్కర్ భవన నిర్మాణానికి ప్రభుత్వం తక్షణమే నిధులు మంజూరు చేయాలని భారతీయ జనతా పార్టీ (బీజేపీ) కోరింది. ఈ సందర్భంగా బీజేపీ నాయకులు గురురాజు దేశాయ్ మరియు దయాసాగర్ ఆధ్వర్యంలో అంబేద్కర్ భవన నిర్మాణానికి కేటాయించిన స్థలాన్ని పరిశీలించారు. ఈ పరిశీలన అనంతరం వారు మాట్లాడుతూ, గతంలో ప్రభుత్వం ఈ భవన నిర్మాణానికి స్థలం కేటాయించినప్పటికీ, పనులు ప్రారంభం కాకపోవడం పట్ల అసంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా గురురాజు దేశాయ్ మాట్లాడుతూ, "డా. బి.ఆర్. అంబేద్కర్ కేవలం ఒక వర్గానికి చెందినవారు కాదు, ఆయన అందరివాడు. ఆయన ఆశయాలను గౌరవిస్తూ, ప్రభుత్వం ఈ భవన నిర్మాణాన్ని త్వరగా పూర్తి చేయాలి" అని అన్నారు. స్థలం కేటాయింపుతో పాటు నిర్మాణానికి అవసరమైన నిధులు వెంటనే మంజూరు చేసి, పనులు ప్రారంభించాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు.

ఈ భవన నిర్మాణానికి నిదులు కేటాయించడానికి బిజెపి పార్టి తరపున అన్ని దళిత సంఘాలతో కలసి కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రంలో 21 వ వార్డు మాజీ కౌన్సిలర్ శిల్పి భాస్కర్ 19 వ వార్డు ఇన్చార్జ్ రామ్ చరణ్ పట్టణ ప్రధాన కార్యదర్శి చేనేత గోపాల్ 29వ వార్డు ఇన్చార్జ్ ఆచారి 32 వార్డు ఇన్చార్జ్ బజారి 17వ వార్డ్ ఇంచార్జ్ మరియు రమేష్ మాజీ సర్పంచు రామన్న గౌడు , బిజెపి నాయకులు కె శివ, బిజెపి మైనారిటి నాయకుడు బైలుప్పల సుభాన్ , అబ్దుల్, డానియల్ , షబ్బీర్, మినల్లా మరియు బిజెపి కార్యకర్తలు పాల్గొన్నారు.

# రేపటినుండి అనగా శుక్రవారం శ్రీశ్రీశ్రీ స్వయంభు ఆది చింతల ముని రంగ నల్లారెడ్డి స్వాములవారి దశమి ఉత్సాహములు.

**కర్నూలు జిల్లా ఉత్తేజిత ప్రతినిధి**



గోనెగండ్ల సెప్టెంబర్ 10 బుధవారం మండల కేంద్రమైన గోనెగండ్లలో శ్రీశ్రీశ్రీ ఆది చింతల ముని రంగ నల్లారెడ్డి స్వాములవారి దశమి ఉత్సాహములు జరుగును కార్యక్రమాలు 12. 9 .2025 శుక్రవారం సేవా కార్యక్రమం భద్రపద బహుళ పంచమి తెల్లవారుజామున (4.00) గంటలకు స్వామివార్లకు అభిషేకం మహా మంగళహారతి రాత్రి (8.00) గంటలకు నైవేద్య కార్యక్రమం మహా మంగళ హారతి ఉండును . 13 9 2025 నా దశమి ఉత్సాహం శనివారం. తెల్లవారుజామున (2.00) గంటలకు. శ్రీశ్రీ చింతల ముని నల్లారెడ్డి స్వాములవారి పల్లకిలో. నల్ల రెడ్డి స్వామి అశ్వ వాహన ధరియై గురువు అయిన శ్రీ లక్ష్మీనరసింహ ఓబులేసు స్వామి వారిని దర్శించుకుని వచ్చేదరు. 14. 9 .2025 ఆదివారం సంస్కృతక కార్యక్రమాలు డ్రామాలు ఉండును 15 .9 .2025 సోమవారం రోజున పారువేట ఉత్సాహము ఎల్లమ్మ అవ్వ పూజ జరుగును. 16 .9 .2025 మంగళవారం స్వామి వార్ల ఆరాధన ఉత్సాహంతో సమాప్తం అగును. ఇందుకు భక్తులు ఆంధ్రప్రదేశ్ కర్ణాటక తెలంగాణ మహారాష్ట్ర తమిళనాడు నుండి భక్తులు భారీ ఎత్తున తరలివచ్చి స్వామివారిని దర్శించుకుని మొక్కులు తీర్చుకుంటారు అలాగే వచ్చిన సాధు సత్పురుషులకు అన్నదాన కార్యక్రమం కూడా ఉందనని. ఆలయ పూజారులు తెలియజేశారు. ఈ5 ఐదు రోజుల జరుగు కార్యక్రమాలకు భక్తులు స్వామి వార్లకు ముడుపులు ఇచ్చి వారి వారి మొక్కలను తీర్చుకునేదరు. ఈ ఐదు రోజులు జరిగే కార్యక్రమంలో కోలాటాలు సంస్కృత కార్యక్రమాలు పిల్లలు ఆడుకునే గంగారాతాలకు ప్రత్యేకత ఉన్నది ఆలయ ప్రాంగణం చుట్టూ కలర్ కలర్ లైట్లు అలంకరించి పూలమాలలతో తోరణాలు కడుతూ సంబరాలు చేసుకుంటారు స్వామి వారి ఊరేగింపుకు భాజా భద్రతలతో బాణసించతో భారీ ఎత్తున ఊరేగింపు జరుగును ఈ కార్యక్రమానికి పోలీస్ సిబ్బంది భారీ బందోబస్తు ఏర్పాటు చేస్తున్నామని స్థానిక పోలీస్ స్టేషన్ సిఐ

# పుచ్చకాయల మాడ పత్తికొండ లో రైతు శిక్షణ కార్యక్రమం

**కర్నూలు జిల్లా ఉత్తేజిత ప్రతినిధి**



పత్తికొండ సెప్టెంబర్ 10 బుధవారం మండలంలో పుచ్చకాయల మాడ మరియు పత్తికొండ లో రైతులకి మండల వ్యవసాయ అధికారి అధ్యక్షతన శిక్షణ కార్యక్రమం ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో జిల్లా వనరుల కేంద్రం కర్నూలు ఏడిఏ శ్రీ వేదమని గారు రైతులకు శిక్షణ కార్యక్రమం నిర్వహిం చడం జరిగిందిఅన్ని పంటలలో సమగ్ర సస్యరక్షణ,సమగ్ర పోషక యాజమాన్యం పాటించడంలోనే అధిక దిగుబడులు సాధించవచ్చు. ప్రస్తుతం రైతులు విచక్షణారహితంగా పురుగు మందులు, ఎరువులు వాడకం వలన గణనీయంగా దిగుబడులు తగ్గడమే కాకుండా వాతావరణ కాలుష్యం ఏర్పడుతుంది. కానీవేరుశనగ పత్తి కంది ఆముదం జొన్న సజ్జ కొర్ర మొదలగు పంటలలో జీవన ఎరువులు సేంద్రీయ ఎరువులు వాడకం, జిగురు అట్టలు, లింగాకర్షక బుట్టలు,వేప గింజల కషాయం, కంచ పంటలు,ఎరపంటలు మొదలగు యాజమాన్య పద్ధతులు పాటించినట్లయితే వాతావరణ కాలుష్యం నివారించడమే కాకుండా భూమి యొక్క సారమును కాపాడవచ్చును.అంతే కాకుండా సమతుల ఎరువుల వాడకం కూడా దిగుబడులు పెంచగలము రసాయన ఎరువులతో పాటు సేంద్రీయ ఎరువులను వాడినట్లయితే మేలు కలుగుతుంది కానీ రైతులు విపరీతంగా రసాయన ఎరువులను వాడటం వలన ఖర్చు పెంచుకోవడమే కాక చౌడు బారిన పడుతుంది. ప్రస్తుతం నానోయూరియా నానో డిఏపి అందుబాటులోకి వచ్చింది బస్తాలలో విపరీతంగా ఎరువులను వాడకుండా తక్కువ మోతాదులో ద్రవ రూపంలో గల బాటిల్స్ లో సరఫరా జరుగుతున్నది కాబట్టి రైతులు శ్రమ తగ్గిపోయినది అని గుర్తించి వీటి వాడకం నాకు రైతులు అవగాహన పెంచుకోవాలని తెలియజేయడమైనది. వేరుశనగ పంట పూడలు దిగే సమయంలో ఎకరాకు 200 కేజీలు జిప్సం వేసుకోవడం వలన గింజ నాణ్యత పెరగడమే కాక దిగుబడులు కూడా పెంపొందించుకోవచ్చును.ప్రతిలో ఆకులు పింకు రంగుకు మారినట్లయితే మెగ్నీషియం సల్ఫేట్ ను పిచికారి చేసుకోవలెను.లద్దె పురుగుపై ఆందోళన చెందవద్దు పత్తి పంటలను ఎక్కువగా లభ్యపురుగు నాన్ బిటీ మొక్కలకు ఆశించి బీటీ మొక్కలను ఆశించవచ్చు లద్దె పురుగు కి పిచికారి అవసరం లేదు పత్తి పంటలో మెగ్నీషియం లోపం ఉన్నటువంటి పంటలకు 10 గ్రాముల మెగ్నీషియం సల్ఫేట్ ఒక లీటర్ నీటికి కలిపి పిచికారి చేసుకోవలెనుఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి ఏ వెంకటరాముడు మరియు వ్యవసాయ విస్తరణ అధికారులు శ్రీనాథ్ రియాజు మరియు రైతు సేవ కేంద్రం సిబ్బంది శివలింగ ప్రఖ్యాతి రాని మరియు శివప్రసాద్ రైతులు పాల్గొన్నారు

# ప్రధానమంత్రి రాష్ట్ర వికాస్ యోజన పథకంపై రైతులకు శిక్షణ కార్యక్రమం




**తుగ్గలి: ఉత్తేజిత న్యూస్:**

మండల కేంద్రమైన తుగ్గలి లోని స్థానిక వ్యవసాయ శాఖ కార్యాలయం నందు ప్రధానమంత్రి రాష్ట్ర వికాస్ యోజన పథకం పై రైతులకు శిక్షణ కార్యక్రమాన్ని వ్యవసాయ శాఖ అధికారులు బుధవారం రోజున నిర్వహించారు.ఈ శిక్షణా కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా వనరుల శాఖ నుండి రంగారెడ్డి, మండల వ్యవసాయ అధికారి సురేష్ బాబు పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో వారు మాట్లాడుతూ నానో యూరియా గురించి వివరించి,దానిని ఎలా వినియోగించాలో రైతులకు శిక్షణ కార్యక్రమంలో వ్యవసాయ అధికారులు తెలియజేశారు.రైతులు నానో యూరియా వాడకాన్ని అలవాటు చేసుకోవాలని వారు తెలియజేశారు. అదేవిధంగా తుగ్గలి మండలం నందు యూరియా కొరత లేదని,మండలంలో 20.25 మెట్రిక్ టన్నుల యూరియా రైతుల కొరకు అందుబాటులో ఉందని మండల వ్యవసాయ అధికారి సురేష్ బాబు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారులు లక్ష్మీనారాయణ,మల్లేష్,విఏఏ సూర్య, రైతులు తదితరులు పాల్గొన్నారు.

ఉత్తేజిత దినపత్రిక


# టీటీడీ ఈవోగా రెండోసారి అవకాశం రావడం మరింత బాధ్యతను పెంచింది



## టీటీడీ ఈవోగా శ్రీ అనిల్ కుమార్ సింఘాల్ బాధ్యతల స్వీకరణ

**తిరుమల, ఉత్తేజిత ప్రతినిధి, సెప్టెంబర్ 10.**

టీటీడీ ఈవోగా రెండోసారి అవకాశం రావడంతో తనకు మరింత బాధ్యత పెరిగిందని శ్రీ అనిల్ కుమార్ సింఘాల్ అన్నారు. టీటీడీ ఈవోగా బుధవారం తిరుమల శ్రీవారి ఆలయంలోని రంగనాయకుల మండపంలో టీటీడీ పూర్వపు ఈవో శ్రీ శ్యామలరావు నుండి ఆయన బాధ్యతలు స్వీకరించారు. అనంతరం ఆయన శ్రీవారి ఆలయంలో టీటీడీ బోర్డు మెంబెర్ సెక్రటరీ ఎక్స్ ఆఫీసియో గా కూడా ప్రమాణం చేశారు. వీరితో టీటీడీ అదనపు ఈఓ శ్రీ వెంకయ్య చౌదరి ప్రమాణం చేయించారు. స్వామివారి దర్శనానంతరం రంగనాయకుల మండపంలో వేద పండితులు నూతన ఈఓ కు వేదాశీర్వచనం చేశారు. ఆ తర్వాత అదనపు ఈవో శ్రీ సి. హెచ్. వెంకయ్య చౌదరి ఈవోకు శ్రీవారి ప్రసాదాలు, చిత్రపటం అందజేశారు. అనంతరం ఈవో ఆలయం ముందు మీడియాతో మాట్లాడుతూ టీటీడీ ఈవోగా రెండోసారి బాధ్యతలు స్వీకరించడం పూర్వజన్మ సుకృతంగా భావిస్తున్నాన్నారు. ఈ అవకాశాన్ని కల్పించినందుకు ముఖ్యమంత్రివర్యులు శ్రీ నారా చంద్రబాబు నాయుడుకు ధన్యవాదాలు తెలియజేశారు. మొదటిసారి మే 2017 నుంచి అక్టోబర్ 2020 వరకు %-% మూడు సంవత్సరాలు నాలుగు నెలలు సేవలందించే అవకాశం వచ్చిందని చెప్పారు. గత సంవత్సరం నుండి లడ్డు,



అన్నప్రసాదాల క్వాలిటీ మెరుగుపడటంతో భక్తులు సంతృప్తి వ్యక్తం చేస్తున్నారని చెప్పారు. భక్తుల నుండి ఫీడ్ బ్యాక్ సేకరించి సేవల నాణ్యతను పెంచేందుకు నిర్ణయాలు తీసుకుంటామని చెప్పారు. నిన్న ముఖ్యమంత్రివర్యులు శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారిని కలిసి సలహాలు తీసుకోవడం జరిగిందన్నారు. దేవాలయ పవిత్రతను కాపాడేందుకు, సాధారణ భక్తులకు న్యాయం చేసేందుకు టెక్నాలజీ వినియోగంపై దృష్టి పెడతామని తెలిపారు. ఇతర రాష్ట్రాల రాజధానుల్లో కూడా వెంకటేశ్వరస్వామి దేవాలయాలు నిర్మించే ఆలోచన చేస్తున్నామని చెప్పారు. టీటీడీ అధికారులు ఎంతో చిత్తశుద్ధితో రాత్రింబవళ్లు కృషి చేసి ఉత్సవాలను విజయవంతం చేస్తున్నారని తెలిపారు. శ్రీవారి సేవకుల సేవలు మరింత విస్తరించే దిశగా ఆలోచన చేస్తున్నామనీ, ప్రపంచమంతా ఉన్న భక్తుల సూచనలు స్వీకరించి టీటీడీ సేవలు మెరుగుపరుస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టీటీడీ జేఈవో శ్రీ వీరబ్రహ్మం, సీవీఎస్వో శ్రీ మురళీకృష్ణ, డిప్యూటీ ఈవోలు శ్రీ లోకనాథం, శ్రీ భాస్కర్, శ్రీమతి ప్రశాంతి, శ్రీ సోమన్నారాయణ, ఇతర అధికారులు పాల్గొన్నారు. టీటీడీ చైర్మన్ ను మర్యాదపూర్వకంగా కలిసిన టీటీడీ ఈవోటీటీడీ చైర్మన్ శ్రీ బీ.ఆర్.నాయుడును టీటీడీ ఈవో శ్రీ అనిల్ కుమార్ సింఘాల్ నూతనంగా బాధ్యతలు చేపట్టిన సందర్భంగా తిరుమలలోని టీటీడీ చైర్మన్ క్యాంపు కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఈవోను చైర్మన్ శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో టీటీడీ బోర్డు సభ్యులు శ్రీ భాను ప్రకాష్ రెడ్డి, శ్రీ నరేష్ పాల్గొన్నారు. టీటీడీ ఉద్యోగులకు కృతజ్ఞతలు తెలిపిన పూర్వపు ఈవో టీటీడీ ఈవోగా పని చేసి బదిలీపై వెళ్లిన టీటీడీ పూర్వపు ఈవో శ్రీ జె.శ్యామలరావు తనకు విధి నిర్వహణలో సహకరించిన టీటీడీ అధికారులు, ఉద్యోగులకు కృతజ్ఞతలు తెలియజేశారు. 14 నెలల కాలంలో తిరుమలలో ఎన్నో సంస్కరణలు తీసుకొచ్చామని చెప్పారు.

వచ్చే 25 ఏళ్ల పాటు స్వామివారి అన్న ప్రసాదం, లడ్డూ ప్రసాదం నాణ్యతలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకున్నట్లు తెలిపారు.

# శ్రీ పద్మావతి మహిళా విశ్వవిద్యాలయంలో రీజినల్ సెంటర్ సెమీ ఫైనల్స్ అమరావతి క్వాంటమ్ వ్యాలీ

### హ్యాకథాన్ కార్యక్రమం నిర్వహించడం గొప్ప అవకాశం జిల్లా కలెక్టర్ డా. ఎస్ వెంకటేశ్వర్..

**తిరుపతి, ఉత్తేజిత ప్రతినిధి,సెప్టెంబర్ 10 :**



అమరావతి క్వాంటమ్ వ్యాలీ హ్యాకథాన్ కార్యక్రమం నిర్వహించడం గొప్ప అవకాశం అని జిల్లా కలెక్టర్ డా. ఎస్ వెంకటేశ్వర్ తెలిపారు. బుధవారం శ్రీ పద్మావతి మహిళా విశ్వవిద్యాలయంలోని ఇంజనీరింగ్ కాలేజ్ ధృతి ఆడిటోరియంలో రీజినల్ సెంటర్ సెమీ ఫైనల్స్ అమరావతి క్వాంటమ్ వ్యాలీ హ్యాకథాన్ కార్యక్రమానికి మహిళా విశ్వవిద్యాలయంవైస్ ఛాన్సర్ ప్రొఫెసర్ వి. ఉమ, రిజిస్ట్రార్ రజిని, ఆంధ్రప్రదేశ్ స్టేట్ కౌన్సిల్ ఆఫ్ హయ్యర్ ఎడ్యుకేషన్ కి చెందిన ఆచార్య. రోసయ్య, SSIIE సూర్య కుమార్ సీఈవో తో కలిసి ముఖ్య అతిదిగా హాజరైన జిల్లా కలెక్టర్. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. తిరుపతి శ్రీ పద్మావతి మహిళా విశ్వవిద్యాలయం రీజినల్ సెంటర్ సెమీ ఫైనల్స్ అమరావతి క్వాంటమ్ వ్యాలీ హ్యాకథాన్ కార్యక్రమం నిర్వహించడం గొప్ప అవకాశం అని నెల్లూరు, కడప జిల్లాలో ఎంపికైన విద్యార్థులకు సెమీఫైనల్స్ కార్యక్రమం తిరుపతి శ్రీ పద్మావతి మహిళా విశ్వవిద్యాయంలో నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రవేశపెట్టిన ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ విప్లవాత్మక మార్పులు వచ్చాయని, క్వాంటమ్ వ్యాలీ మొట్టమొదటిసారిగా అమరావతి లో ప్రవేశపెట్టడం జరిగిందని తెలిపారు. విద్యార్థులు ఆధునిక సాంకేతికతలు మరియు సామాజిక సమస్యల పరిష్కారానికి తమ వినూత్న ఆలోచనల దిశగా కృషి చేయాలన్నారు.. ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ వలన ప్రయోజనం పొందిన చాలా మంది ఉన్నత స్థానంలో ఇతర దేశాలలో స్థిరపడ్డారని అన్నారు. సెమీఫైనల్స్ లో విద్యార్థులు తమ సృజనాత్మక ఆలోచనలతో ముందుకు తీసుకెళ్లాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జర్నలిజం విభాగం, డీన్ ఆఫ్ సోషల్ సైన్స్ ప్రొఫెసర్ వాణి, ఇతర ఆచార్యులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ మహిళా సాధికారిత కాన్ఫరెన్స్ ఏర్పాట్లు పరిశీలించిన కమిషనర్ ఎన్.మౌర్య

**తిరుపతి, ఉత్తేజిత ప్రతినిధి, సెప్టెంబర్ 10.**



ఈ నెల 14, 15 తేదీలలో తిరుపతిలో జరగనున్న జాతీయ మహిళా సాధికారిత కాన్ఫరెన్స్ కు సంబంధించిన ఏర్పాట్లను బుధవారం ఉదయం నగరపాలక సంస్థ కమిషనర్ ఎన్.మౌర్య అధికారులతో కలసి పరిశీలించారు. సదస్సు జరగనున్న రాహుల్ కన్వెన్షన్ సెంటర్, అతిథులు బస చేయనున్న హోటల్ గదులను పరిశీలించారు. అన్ని ఏర్పాట్లు పక్కాగా ఉండేలా చూడాలని కమిషనర్ ఎన్.మౌర్య అధికారులను ఆదేశించారు. ఎవరికి కేటాయించిన విధులు వారు చక్కగా సమన్వయంతో నిర్వహించాలని అన్నారు. వచ్చిన అతిథులకు ఎటువంటి ఇబ్బందులూ లేకుండా చూసుకోవాలని అన్నారు. కమిషనర్ వెంట డిప్యూటీ కమిషనర్ అమరయ్య, స్మార్ట్ సిటీ జి.ఎం. చంద్రమౌళి, తుడా ఈ.ఈ. రవీంద్ర, మునిసిపల్ ఇంజనీర్ లు తులసి కుమార్, గోమతి, హెల్త్ ఆఫీసర్ డాక్టర్ యువ అన్వేష్, రెవెన్యూ ఆఫీసర్లు సేతు మాధవ్, రవి, ఏసిపి మూర్తి, మధు, డి.ఈలు రమణ, మహేష్, మధు, శిల్ప , వెంకట ప్రసాద్, లలిత, రాజు, మేనేజర్ హాసీమ్, శానిటరీ సూపర్ వైజర్లు చెంచయ్య, సుమతి తదితరులు ఉన్నారు.

# చాకలి ఐలమ్మ సత్తనపల్లి రామకృష్ణ ఆశయాలు కొనసాగిస్తాం

### సమావేశాన్ని ఉద్దేశించి మాట్లాడుతున్న ఏపీ రజక వృత్తిదాల సంఘం రాష్ట్ర అధ్యక్షులు గురు శేఖర్

### మాట్లాడుతున్న రజక మహిళా నాయకురాలు ఎల్ ఎస్ రత్నమ్మ

**కర్నూలు జిల్లా ఉత్తేజిత ప్రతినిధి**




ఎమ్మిగనూరు : సెప్టెంబర్ 10 బుధవారం చాకలి ఐలమ్మ సత్తనపల్లి రామకృష్ణ ఆశయాలను ముందుకు తీసుకెళ్తామని ఏపీ రజక వృత్తిదారుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు సి.గురుశేఖర్. ఉద్యోగుల సంఘం నాయకులు సిద్ధప్ప రజక మహిళా నాయకురాలు ఎల్ఎస్ రత్నమ్మ , సిహెచ్ రామన్న పేర్కొన్నారు. బుధవారం పట్టణంలోని పద్మశాలి కళ్యాణ మండపంలో చాకలి ఐలమ్మ రామకృష్ణ. గార్ల వర్ధంతి సభ ఏపీ రజక వృత్తిదారుల సంఘం జిల్లా గౌరవ అధ్యక్షులు సి హనుమంతు. అధ్యక్షతన జరిగింది. ముందుగా ఐలమ్మ రామకృష్ణ గార్ల చిత్రపటాలకి పూలమాలవేసి నాయకులు నివాళులర్పించడం జరిగింది ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజల స్వేచ్ఛ స్వాతంత్ర్యం కోసం సాయుధ రైతాంగ పోరాటంలో తన వంతు పాత్ర పోషించిన వీర వనిత చాకలి ఐలమ్మ ఈతరం మనం చరిత్ర గుర్తుపెట్టుకోవాలి ఆమె జీవిత చరిత్ర భావితరాలకు తెలియజేయాలి తన పోరాట పటిమతో రజకులకు ఘన కీర్తిని సంపాదించి పెట్టిన మన రజక వీర వనిత చాకలి ఐలమ్మ చరిత్ర ఆంధ్ర తెలంగాణలకే కాక యావత్ భారతదేశంలో ఉన్న రజకులకు గర్వకారణం ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలో 1819 సెప్టెంబర్ 26న వరంగల్ జిల్లాలో రాయపర్తి మండలం కిష్టాపురం గ్రామం లో వీర వనిత చాకలి ఐలమ్మ గారు జన్మించిన్నారు. నల్లగొండ జిల్లా జనగామ తాలూకా పాలకుర్తి గ్రామానికి చెందిన చిట్యాల నరసయ్య తో 14 సంవత్సరాల వయసులో వివాహం చేశారు ఆమె వివాహం అనంతరం భర్తతో పాటు కలిసి ఆనాటి భూస్వాముల సహకారంతో ప్రజలపై దాడులు చేస్తున్న నిజాం నవాబుకు సంబంధించిన రజాకార్లకు వ్యతిరేకంగా ఆమె పోరాటంలో పాల్గొన్నారు అప్పటికే రజాకార్లకు వ్యతిరేకంగా పోరాడుతున్న కమ్యూనిస్టుల సహకారంతో నిజాం నవాబు గద్దె దిగాలని డిమాండ్ చేస్తున్నప్పటికీ ఆంధ్ర మహాసభ జరుపుతున్న పోరాటంలో వీర వనిత చాకలి ఐలమ్మ ఆమె భర్త ఇద్దరు పాల్గొన్నారు ఆ పోరాటంలో వీర వనిత చాకలి ఐలమ్మ ఆ నాటి కమ్యూనిస్టు నాయకులతో కలిసి పోరాటాలు సాగించారు తదుపరి నిజాం సైన్యం అయినా రజాకార్లు స్థానిక భూస్వామ్యల గుండాలతో కలిసి ఆమె ఇంటి పై దాడి చేసి ఇంట్లో వస్తువులను దోచుకుని ఇంటికి నిప్పు పెట్టారు ఈ దాడి నుండి ఆమె తప్పించుకున్నది కానీ ఆమె కుమార్తె సోమ నరసమ్మ రజాకార్ల చేతిలో అత్యాచారానికి బలైనది. ఆ తదుపరి జరిగిన పోరాటంలో పోలీసులు వీర వనిత చాకలి ఐలమ్మ భర్తను పట్టుకొని పోలీసులు పెట్టిన నిచిత్రహింసలకు తట్టుకోలేక మరణించాడు. ఈ ఘటనతో మరింత చురుగ్గా పని చేయాలని నిర్ణయించుకుంది ఆంధ్ర మహాసభ ఆధ్వర్యంలో పాలకుర్తి విసునూరు దేశ్ముఖ్ నరసింహారెడ్డి ఎదుర్కొని వారి వారి దగ్గర ఉన్న ధనం భూములను పెద్ద ఎత్తున పేదలకు పంపిణీ చేయడంలో ఆమె కృషి ఉన్నది భూమికోసం భుక్తి కోసం స్వాతంత్రం కోసం జరిగిన రైతాంగ సాయుధ పోరాటంలో పాల్గొన్న ఆమెకు స్వాతంత్రం అనంతరం తగిన గుర్తింపు గౌరవం లేక పోలేదు దు ఐలమ్మ పోరాట స్ఫూర్తి మనమందరం కూడా తెలుసుకోవలసిన అవసరం ఉన్నది రైతాంగ సాయుధ పోరాటం ఫలితంగా నిజాం నవాబులు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో ప్రజలకు 10 లక్షల ఎకరాల భూములను పేదలకు పంపిణీ చేశారు ఇది ప్రపంచ వ్యాప్తంగా చాకలి ఐలమ్మ గారికి ఒక మంచి గుర్తింపు తెచ్చింది 1985 సెప్టెంబర్ 10 తారీకు నాడు అనారోగ్యంతో ఆమె మరణించారు. 2000 సంవత్సరం ఆగస్టు 28 వ తేదీన ఆనాటి ప్రభుత్వం విద్యుత్ చార్జీలు పెంచి నందుకు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో వామపక్షాలు ప్రజా సంఘాలు చేతి వృత్తి దారులు చలో అసెంబ్లీ కార్యక్రమానికి పిలుపునిచ్చిన సందర్భంగా అప్పటి ప్రభుత్వం కర్కశంగా అసెంబ్లీకి పోయె ముట్టడి సందర్భంగా బషీర్ బాగ్ వద్ద ప్రభుత్వం వ్యవహరించిన పోలీసులు కాల్పులతో సత్తెనపల్లి రామకృష్ణ బాలస్వామి విష్ణువర్ధన్ రెడ్డిల లకు బుల్లెట్ తుపాకీ ఫిరంగుల గాయాలతో అక్కడికక్కడే ఇద్దరు చనిపోవడం జరిగింది రామకృష్ణ గారికి బలమైన తలకు బుల్లెట్ తిరగడం వల్ల పది రోజుల తర్వాత కోలుకోలేక 8-9-2000 సంవత్సరంలో సత్తనపల్లి రామకృష్ణ గారు తుది శ్వాస విడిచారు అతెలియజేస్తుంద వృత్తిదారుల సంఘం ఉమ్మడి రాష్ట్ర కన్వీనర్గా బాధ్యతలు చూస్తున్నా రామకృష్ణగారు చనిపోవడం చాలా బాధాకరం కనుక నేటి తరం వారి ఆదర్శాలను కొనసాగించాలి వారికి మనం నిజమైన నివాళులర్పించారు అంటే వారి ఆశయాలను ముందుకు తీసుకెళ్లాలని వారన్నారు లిస్వాతంత్రం వచ్చి 79 సంవత్సరాలు పూర్తయిన నేటికి కూడా రజకులపై దాడులు సాంఘిక బహిష్కరణ జరుగుతున్నాయి వీటిని నివారించడంలో ప్రభుత్వ పాలకులు నిర్లక్ష్యం చేస్తున్నారు కనుక ఎస్సీ ఎస్టీ తరహాలో రజకులకు సామాజిక రక్షణ చట్టం ఏర్పాటు చేయాలని ఎన్నికల ముందు ఇచ్చిన వాగ్దానాలు అమలు చేయాలని ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన వాగ్దానాలను అమలు చేయలేక పోతే భవిష్యత్తులో రజక వృత్తిదారుల సమీకరించి ప్రభుత్వం పైన ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని చెప్పారు, అనంతరం 2025 వ సంవత్సరంలో డీఎస్సీ లో టీచర్ ఉద్యోగా లు సాధించిన రజక వృత్తిదారుల బిడ్డలకు సన్మానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పంటి డాక్టర్ భరత్, హెడ్మాస్టర్ విరుపాక్షి ఎంఈఓ, నాగప్ప, కర్నూల్ జిల్లా ట్రెజరర్ సిహెచ్ శ్రీనివాసులు. కర్నూల్ ఓల్డ్ సిటీ కార్యదర్శి సి.జయమ్మ న్యూ సిటీ కార్యదర్శి సి. శేషాద్రి. ఉపాధ్యక్షుడు సి. పర్ల సుంకన, గూడూర్ సురేష్ అశోక్ ఆదోని ఈరన్న. హొళగుంద్ద నాగరాజు. గోపాల్. బెలగల్ రామకృష్ణ, మహేష్. సంత కుడ్లూరు చిదానంద,రేణుక, పుష్ప, తిమ్మాపురం ఊరుకుందు, నరసింహులు, వెంకటేష్, ఎమ్మిగనూరు పట్టణ రజక సంఘం నాయకులు అయ్యప్ప బజారి వీరన్న నరేష్ మహిళలు పెద్ద ఎత్తున వృత్తిదారులు పాల్గొన్నారు

# ఉల్లి, పత్తి పంటల పరిశీలన

**సి.బెళగల్ ఉత్తేజిత న్యూస్ సెప్టెంబర్ 10**




ఉల్లి సాగు చేసే రైతులు ఉల్లి పంటను కనీసం 100 నుండి 120 రోజుల తర్వాత మాత్రమే కోత చేయాలని అప్పుడే పంట పూర్తిగా పరిపక్వమై మంచి దిగుబడిని స్తుందని సి.బెళగల్ మండల వ్యవసాయ అధికారి మల్లేష్ కుమార్ అన్నారు. బుధవారం సి.బెళగల్ మండలం గొల్లలదొడ్డి గ్రామం నందు పొలం పిలుస్తుంది కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మల్లేష్ కుమార్ మాట్లాడుతూ ప్రతి రైతు నానో యూరియా మరియు నానో వాడుకోవాలని, దీని ద్వారా తక్కువ ఖర్చుతో అధిక శ్రమ లేకుండా చాలా సులువైన పద్ధతి ద్వారా ఎరువులను వినియోగించుకోవచ్చని తెలిపారు. అనంతరం క్షేత్రస్థాయిలో సాగు చేస్తున్న ఉల్లి,పత్తి పంటలను పరిశీలించారు. ఉల్లి సాగు చేసిన రైతులు ఉల్లి పంటను కనీసం 100 నుండి 120 రోజుల తర్వాత మాత్రమే కోత చేయాలని, అప్పుడే పంట పూర్తి పరిపక్వమై మంచి దిగుబడిమిస్తుందని, కోత చేసిన తర్వాత ఉల్లిని 10 నుంచి15 రోజుల వరకు ఆరబెట్టి తేమ లేకుండా గ్రేడింగ్ చేసిన తర్వాత మాత్రమే మార్కెట్కు తీసుకురావాలని, అప్పుడే ఉల్లికి మార్కెట్లో ప్రభుత్వం ప్రకటించిన 1200 రూపాయల మద్దతు ద్వారా లబ్ధిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ సిబ్బంది సాయి తేజ గౌడ్, ఉమాదేవి, రైతులు పాల్గొన్నారు.

# సూపర్ సిక్స్-సూపర్ హిట్ కార్యక్రమానికి తరలి వెళ్లిన నాయకులు

**తుగ్గలి: ఉత్తేజిత న్యూస్:**

15 నెలల సుపరిపాలన అనంతరం కూటమి ప్రభుత్వం తొలిసారి ఉమ్మడిగా ఏర్పాటు చేసిన సూపర్ సిక్స్–సూపర్ హిట్ కార్యక్రమానికి తెలుగుదేశం పార్టీ ఎవెమ్మెల్యేలు, ఎంపీ లు, మంత్రులు, నాయకులు పెద్ద ఎత్తున తరలి వెళ్లారు. బుధవారం రోజున అనంతపురం నందు నిర్వహిస్తున్న ఈ కార్యక్రమానికి పెద్ద ఎత్తున టిడిపి,జనసేన,బిజెపి పార్టీల నాయకులు,కార్యకర్తలు హాజరయ్యారు. పెద్ద ఎత్తున మూడు పార్టీ క్యాడర్ కదలి వెళ్లడంతో తొలిసారిగా కూటమి ప్రభుత్వ పార్టీలు నిర్వహించిన సూపర్ సిక్స్–సూపర్ హిట్ కార్యక్రమం విజయవంతం



అయ్యిందని జిల్లా అధ్యక్షులు తిక్కారెడ్డి, పత్తికొండ శాసనసభ్యులు కేఈ శామ్ బాబు,కేడీసీసీ బ్యాంకు చైర్మన్ విష్ణువర్ధన్ రెడ్డి,మీనాక్షి నాయుడు, ధర్మవరం సుబ్బారెడ్డి,తెలుగుదేశం పార్టీ నాయకులు తెలియజేశారు. ఎన్నో ఆర్థిక ఇబ్బందులు ఉన్నా కూడా కూటమి ప్రభుత్వం ఎన్నికలలో ఇచ్చిన హామీలను నెరవేర్చిందని వారు తెలియజేశారు. తల్లికి వందనం ,ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు,అన్నదాత సుఖీభవ, ఉచిత సిలిండర్లు,అన్న క్యాంటీన్,స్త్రీ శక్తి పథకాలను అర్హత కలిగిన ప్రతి ఒక్కరికి అందజేసి కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చిందని వారు తెలియజేశారు. ఉచిత బస్సు ప్రయాణం ద్వారా నష్టపోతున్న ఆటో డ్రైవర్ల కొరకు రాష్ట్ర ముఖ్యమంత్రి దసరా రోజున 15000 అందజేస్తామని ప్రకటించినట్లు వారు తెలియజేశారు. అన్ని వర్గాల అభివృద్ధి ధ్యేయంగా కూటమి ప్రభుత్వం పరిపాలిస్తుందని వారు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కార్యనిర్వహణ కార్యదర్శి తుగ్గలి నాగేంద్ర,ఉమ్మడి జిల్లాల మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ బత్తిన వెంకటరాముడు, తిమ్మయ్య

చౌదరి తదితర టిడిపి నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# అదనపు విధులకు గౌరవ సన్మానం : గుజ్జుల గౌరీశ్వర నాయుడు



**ఉత్తేజిత ప్రతినిధి నందికొట్కూరు సెప్టెంబర్ 10**

నంద్యాల జిల్లా మానవ వనరుల కేంద్రం నందు డిప్యూటీ డైరెక్టర్ ఆఫ్ అగ్రికల్చర్ గామండ్ల చిన్న మద్దులేటి, ఎం.ఎస్ సి(ఎ జి.)విధులు నిర్వహిస్తూ నంద్యాల జిల్లా, జిల్లా వ్యవసాయ శాఖ అధికారిగా అదనపు బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా శ్రీ లక్ష్మీ ఫెర్టిలైజర్స్ అండ్ పెస్టిసైడ్స్, మేనేజర్ గుజ్జుల గౌరీశ్వర నాయుడు కలిసి అభినందనలు, మరియుశుభాకాంక్షలు తెలియజేసి దుశ్శావాలతో సత్కరించి శ్రీశైల మల్లికార్జున స్వామి వారి అధికారిక జ్ఞాపికను అందించి పుష్పగుచ్ఛముతో సన్మానించి
మి సత్ప్రవృత్తి, సేవాభావం, మార్గదర్శకత్వం మాకు ఎల్లప్పుడూ ప్రేరణగా నిలుస్తాయి అని. పేర్కొన్నారు.

అనంతరం జిల్లా వ్యవసాయ శాఖ సాంకేతిక అధికారి అయూబ్,శ్రీ లక్ష్మీ ఫర్టిలైజర్స్ అండ్ పెస్టిసైడ్స్, నందికొట్కూరు ఎరువులు దుకాణం భాగస్వామి మండ్ల నారాయణలు మద్దులేటీ సార్ కు భగవంతుని ఆశీస్సులతో ఆయురారోగ్యాలతో దీర్ఘకాలం రైతుల సేవలో కొనసాగి మరిన్ని విజయాలు సాధించాలని మనసారా కోరుకోవడం జరిగింది.

ఉత్తేజిత




## బీసీ రిజర్వేషన్లపై కీలక వ్యాఖ్యలు చేసిన కవిత..

తెలంగాణ: రాజకీయ వాతావరణం కల్వకుంట్ల కవిత చుట్టే తిరుగుతోంది. బీఆర్ఎస్ పార్టీలో అంతర్గత విభేదాల మధ్య ఆమెను సస్పెండ్ చేయడం.. వెంటనే ఎమ్మెల్సీ పదవికి, పార్టీ సభ్యత్వానికి రాజీనామా చేయడం రాష్ట్ర రాజకీయాల్లో ప్రకంపనలు రేపింది. ముఖ్యంగా మాజీ మంత్రి హరీశ్ రావుపై చేసిన సంచలనాత్మక ఆరోపణలు ఈ పరిణామాలకు దారితీశాయి. జైలు నుంచి తిరిగి వచ్చినప్పటి నుంచి కవిత బీఆర్ఎస్ పార్టీలోని కొంతమంది నాయకులపై విమర్శనాత్మక రాగాలు పాడుతూ.. నూతన రాజకీయ వ్యూహాలతో ముందుకు వెళ్తున్నారు.

తాజాగా బంజారాహిల్స్‌లోని తెలంగాణ జాగృతి కార్యాలయంలో 70కి పైగా బీసీ సంఘాల ప్రతినిధులతో సమావేశమై కవిత కాంగ్రెస్ ప్రభుత్వాన్ని తీవ్రంగా విమర్శించారు. ఆమె మాట్లాడుతూ.. బీసీ వర్గాలకు ఇచ్చిన హామీలను కాంగ్రెస్ పూర్తిగా విస్మరించిందని ఆరోపించారు. ముఖ్యంగా కామారెడ్డి బీసీ డిక్లరేషన్ అమలు చేయకుండా ప్రజలను మోసం చేస్తున్నారని మండిపడ్డారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించడం ద్వారా మాత్రమే స్థానిక సంస్థల ఎన్నికలు జరగాలని స్పష్టం చేశారు.

ఇక రిజర్వేషన్ల అంశం ఇప్పుడు రాజకీయంగా మరింత కీలకమైంది. తెలంగాణ హైకోర్టు సెప్టెంబర్ 30లోపు స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని గడువు పెట్టినా.. ప్రభుత్వం సన్నద్ధం కాలేదు. రిజర్వేషన్ల వ్యవహారం సరిగా తేలకపోవడంతో మళ్లీ గడువు ఇవ్వాలని కాంగ్రెస్ ప్రభుత్వం పిటిషన్ వేసింది. దీంతో లోకల్ బాడీ ఎలక్షన్స్ ఇప్పట్లో జరగబోవనే అనుమానాలు ఉత్పన్నమవుతున్నాయి. ఈ పరిస్థితిని కవిత ఎత్తి చూపుతూ.. బీసీల హక్కుల కోసం ఉద్యమించాల్సిన అవసరాన్ని స్పష్టం చేస్తున్నారు.

ఆమె తెలంగాణ కాంగ్రెస్ పై మాత్రమే విమర్శలు కాకుండా.. జాతీయ నాయకత్వాన్ని కూడా ప్రశ్నించింది. రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ ఇప్పటివరకు పార్లమెంట్‌లో బీసీ రిజర్వేషన్ల అంశాన్ని ఎందుకు లేవనెత్తలేదని ఆమె ప్రశ్నించారు. ఇది కేవలం రాష్ట్రపరమైన అంశం కాదు, జాతీయస్థాయిలో బీసీల న్యాయం కోసం పెద్ద పంథాలో ఉద్యమించాల్సిన అవసరముందని సూచించారు. బీసీ రిజర్వేషన్ల అంశంపై స్పష్టమైన అజెండాతో ముందుకు వెళ్తూ.. కవిత తనను మళ్లీ రాష్ట్ర రాజకీయాల్లో కీలక ఆటగాడిగా నిలబెట్టుకోవాలని ప్రయత్నిస్తున్నట్లు విశ్లేషకులు భావిస్తున్నారు. ఇక రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల ముందు ఈ రిజర్వేషన్ల అంశం పెద్ద చర్చనీయాంశం కానుంది. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించకపోతే ఏ ఎన్నికలు జరగరని కవిత స్పష్టంగా హెచ్చరించడం.. బీసీ సంఘాలను తన వైపు ఆకర్షించే ప్రయత్నం చేస్తున్న సంకేతాలుగా కనిపిస్తోంది. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు సాధించే వరకు వెనక్కి తగ్గేదేలే అంటూ కల్వకుంట్ల కవిత సష్టం చేశారు.

## తెలంగాణలో సెలవులు జాతర..



తెలంగాణ: రాష్ట్ర ప్రభుత్వం దసరా పండుగ సందర్భంగా పాఠశాలలు, కళాశాలలకు సెలవులను ప్రకటించింది. అధికారిక ప్రకటన ప్రకారం.. రాష్ట్రంలోని స్కూళ్లకు సెప్టెంబర్ 21 నుంచి అక్టోబర్ 3 వరకు సెలవులు ఉంటాయి. జూనియర్ కళాశాలలకు మాత్రం సెప్టెంబర్ 28 నుండి అక్టోబర్ 5 వరకు దసరా సెలవులు ఇస్తూ అధికారిక ఉత్తర్వులు జారీ చేశారు. వరుసగా స్కూల్ విద్యార్థులకు 13 రోజులు సెలవులు రాగా.. కాలేజీ విద్యార్థులకు వరుసగా 8 రోజులు సెలవులు వచ్చాయి.

జూనియర్ కళాశాలలకు అక్టోబర్ 5 వరకు ఆదివారాలు సహా ఎనిమిది రోజుల సెలవులు లభించాయి. అక్టోబర్ 6న తిరిగి కళాశాలలు తెరవనున్నారు. విద్యార్థుల విషయానికి వస్తే అక్టోబర్ 4వ తేదీన శనివారం వచ్చింది. తెల్లారి ఆదివారం కావడంతో చాలా మంది స్కూల్ కు వెళ్లే అవకాశాలు చాలా తక్కువ. ఇక వారు కూడా అక్టోబర్ 6వ తేదీ నుంచి స్కూళ్లకు వెళ్లే అవకాశాలు ఉన్నాయి.

ఇదిలా ఉండగా.. నవంబర్ 10 నుండి 15 వరకు విద్యార్థులకు హాఫ్ ఇయర్లీ ఎగ్జామినేషన్ పరీక్షలు ఉంటాయి. సెలవులకు ముందు.. పాఠశాలలు తమ ఫార్మేటివ్ అసెస్‌మెంట్ – 2 పరీక్షలను ముగించాలి. దసరా సెలవువు అయిపోయిన తర్వాత విద్యార్థులు అక్టోబర్ 24 నుండి 31 వరకు సమ్మేటివ్ అసెస్మెంట్ – 1 పరీక్షలను రాయాల్సి ఉంటుంది. సమాధాన పత్రాల మూల్యాంకనం తర్వాత.. నవంబర్ 6 నాటికి SA 1 ఫలితాలు ప్రకటిస్తారు. SA 1 పూర్తయిన తర్వాత.. కేవలం పాఠశాలలో టీచర్లు పాఠాలు బోధించడమే జరుగుతుంది. నవంబర్ నెలలో ఎలాంటి పరీక్షలు ఉండవు.

మరోవైపు.. దసరా సందర్భంగా సాంస్కృతిక కార్యక్రమాలు, బతుకమ్మ ఉత్సవాలు కూడా విద్యార్థుల సెలవులను మరింత ఆనందభరితంగా మారుస్తాయి. ఉద్యోగులు కూడా ఈ వరుస సెలవులను సద్వినియోగం చేసుకోవడానికి ముందుగానే ప్రణాళికలు సిద్ధం చేస్తున్నారు.

# మహిళలకు దసరా కానుక..

### సెప్టెంబర్ 15వ తేదీ లోపే..





తెలంగాణ: బతుకమ్మ పండుగకు ముందుగానే తెలంగాణ ప్రభుత్వం మహిళలకు శుభవార్త అందించింది. రాష్ట్రవ్యాప్తంగా ఇందిరా మహిళా శక్తి పథకం కింద 'అక్క–చెల్లెళ్లకు మీ రేవంతన్న కానుక' పేరుతో చేనేత చీరల పంపిణీని చేపట్టనుంది. గతంలో ఒక్కొక్కరికీ ఒకటే చీర ఇచ్చినప్పటికీ.. ఈసారి ప్రతి మహిళకు రెండేసి చీరలు అందజేయాలని నిర్ణయించింది. ముఖ్యంగా ఈసారి రూ.200 విలువైన చీరలు కాకుండా.. ఒక్కోటి రూ.800 ఖర్చుతో కూడిన చీరలను అందజేయడం విశేషం. అంటే ఒక్కొక్క మహిళకు రూ.1600 విలువైన కానుక దక్కనుంది. బతుకమ్మ పండుగ ఈ నెల 21వ తేదీ నుంచి ప్రారంభం కానుండగా, ప్రభుత్వం ముందుగానే ఈ పంపిణీని పూర్తి చేయాలని నిర్ణయించింది.

ఉమ్మడి మహబూబ్ నగర్ విషయానికి వస్తే.. నగరపాలక సంస్థ, 19 పురపాలక సంఘాల పరిధిలోని 1,13,670 మంది స్వయం సహాయక సంఘాల సభ్యులకు 2,27,340 చీరలు అవసరం అవుతాయి. ఇక మహబూబ్‌నగర్, జోగులాంబ గద్వాల, వనపర్తి, నారాయణపేట, నాగర్‌కర్నూల్ జిల్లాల్లో 3,39,110 మంది మహిళలకు 6,78,220 చీరలు కావాలి. మొత్తం 4,52,780 మందికి 9,05,560 చీరలు పంపిణీ చేయాలని ప్లాన్ చేశారు. ఈ చీరలను చేనేత సహకార సంఘాల ద్వారా తయారు చేసి సరఫరా చేస్తున్నారు. దీని వలన చేనేత కార్మికుల కు ఉపాధి లభించడం మాత్రమే కాకుండా.. రాష్ట్రంలో స్థానిక హ్యాండ్‌లూమ్ పరిశ్రమకు ఊతం లభిస్తోంది. మరోవైపు.. పండుగ సమయంలో ప్రతి ఇంటిలో మహిళలు సంతోషంగా పాల్గొనడానికి ఈ కార్యక్రమం తోడ్పడనుంది. అధికారులు ఇప్పటికే డీఆర్డీవో ద్వారా గ్రామీణ ప్రాంతాల్లోని సభ్యుల వివరాలు, మెప్మా ద్వారా నగర ప్రాంతాల సభ్యుల వివరాలు సేకరించాలని సూచనలు ఇచ్చారు. సెప్టెంబర్ 15వ తేదీ నాటికి జిల్లాకు చీరల సరఫరా పూర్తవుతుందని అధికారులు తెలిపారు. అయితే ఒకేసారి అన్ని చీరలు అందుతాయా? లేక కొంత భాగాన్ని ముందుగా పంపిణీ చేసి, మిగతావి దసరా నాటికి చేరుతాయా అనేది ఆసక్తిగా మారింది. ఈ పథకం ద్వారా పండుగలో మహిళలకు గౌరవం చాటడమే కాకుండా.. పల్లె నుంచి పట్టణం దాకా ఒకే విధమైన ఆనంద వాతావరణం సృష్టించడమే లక్ష్యం. బతుకమ్మ పండుగను తెలంగాణ ఆత్మగౌరవం ప్రతీకగా భావించే నేపథ్యంలో.. ఈసారి చీరల పంపిణీ మహిళల మనసుల్లో మరింత స్థానం సంపాదించే అవకాశముంది.

## మహిళల చేతిలో పెట్రోల్ బంక్..

తెలంగాణ: ప్రభుత్వం మహిళా సంక్షేమం కోసం పలు పథకాలు అమలు చేస్తోంది. మహిళా సాధికారతను పెంచేందుకు 'ఇందిర మహిళా శక్తి' పేరుతో వినూత్న కార్యక్రమాలను ప్రారంభించారు. మహిళలను వ్యాపారవేత్తలు గా మార్చేందుకు సీఎం రేవంత్ రెడ్డి కృషి చేస్తున్నారు. అందులో భాగంగా.. నారాయణపేట జిల్లాలో మహిళా సాధికారతకు నిలువుటద్దంగా నిలిచిన ఒక వినూత్న ప్రయోగం అద్భుతమైన విజయాన్ని సాధించింది. దేశంలోనే తొలిసారిగా జిల్లా మహిళా సమైక్య ఆధ్వర్యంలో



ఏర్పాటు చేసిన పెట్రోల్ బంక్ ప్రారంభమైన ఆరు నెలల్లోనే అంచనాలకు మించి లాభాలు ఆర్జించి ఒక సరికొత్త రికార్డును నెలకొల్పింది. ఈ ఏడాది ఫిబ్రవరిలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా ప్రారంభమైన పెట్రోల్ బంక్ కేవలం ఆరు నెలల వ్యవధిలోనే రూ.13.82 లక్షల నికర లాభం, రూ.15.50 లక్షల ఆదాయం సంపాదించి అందరినీ ఆశ్చర్యపరిచింది. ఇందిర మహిళా శక్తి పథకంలో భాగంగా రూ. 1.30 కోట్ల వ్యయంతో ఈ పెట్రోల్ బంక్‌ను ఏర్పాటు చేశారు. ఈ బంకుకు అవసరమైన మౌలిక సదుపాయాల కోసం రూ.15 లక్షలు ఖర్చు చేశారు. బంక్ నిర్వహణ కోసం భారత్ పెట్రోలియం కార్పొరేషన్ లిమిటెడ్‌తో 20 సంవత్సరాల పాటు లీజు ఒప్పందం కుదుర్చుకున్నారు. ఇందు కోసం ఫెడరేషన్ నెలకు కేవలం రూ.10 వేల అద్దె చెల్లిస్తోంది.

ఈ బంకులో మొత్తం 11 మంది మహిళా సిబ్బంది పనిచేస్తున్నారు. వీరిలో 10 మంది సేల్స్ ఉమెన్‌లకు నెలకు రూ.13,200 చొప్పున, మేనేజర్‌గా పనిచేస్తున్న ఒక మహిళకు నెలకు రూ.18,000 జీతం చెల్లిస్తున్నారు. ఈ పెట్రోల్ బంక్ విజయానికి ప్రధాన కారణం రోజువారీ అమ్మకాల్లో సాధించిన గణనీయమైన వృద్ధి. ఈ కేంద్రంలో రోజుకు సగటున 4 వేల లీటర్ల పెట్రోల్, 6 వేల లీటర్ల డీజిల్ అమ్ముడవుతోంది. ఈ అమ్మకాలతో బంక్ నిర్వహణ ఖర్చులు, సిబ్బంది జీతాలు పోను, భారీగా లాభాలను ఆర్జించింది.

## దసరా పండక్కి స్పెషల్ ట్రైన్..



తెలంగాణ: రెండు తెలుగు రాష్ట్రాల్లో దసరా పండగ హడావుడి మొదలైంది. అప్పుడే బస్సులు, ట్రైన్లలో ముందస్తు రిజర్వేషన్లు ప్రారంభమయ్యాయి. సొంతూళ్లకు వెళ్లే చాలా మంది అడ్వాన్స్ రిజర్వేషన్లు చేసుకుంటున్నారు. ఇక పండుగ సీజన్ సమీపిస్తుండటంతో ట్రైన్లలో ప్రయాణికుల రద్దీ భారీగా పెరిగింది. టికెట్లు దొరక్క, రైళ్ల కోసం గంటల తరబడి ఎదురుచూసే వలస కార్మికుల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని మధ్య రైల్వే ఒక శుభవార్త చెప్పింది. మహారాష్ట్రలోని ముంబయి, బీవండి ప్రాంతాల్లో జీవనోపాధి కోసం వెళ్లిన వేలాది మంది వలస కార్మికులకు ప్రయోజనం కలిగేలా ముంబయి–కరీంనగర్ మధ్య ప్రత్యేక రైలును నడపనుంది. ఈ రైలు ఈ నెల 30 నుంచి నవంబరు 25 వరకు ప్రతి మంగళవారం అందుబాటులో ఉంటుంది. రైలు నంబరు 01153 ముంబయి నుంచి కరీంనగర్‌కు ప్రతి మంగళవారం మధ్యాహ్నం 3.30 గంటలకు ముంబయిలోని లోక్‌మాన్య తిలక్ టెర్మినల్ నుంచి బయలుదేరి మరుసటి రోజు ఉదయం 8.30 గంటలకు కరీంనగర్‌కు చేరుకుంటుంది. కరీంనగర్ నుంచి ముంబయికి బుధవారం సాయంత్రం 5.30 గంటలకు బయలుదేరి గురువారం మధ్యాహ్నం 1.40 గంటలకు ముంబయి చేరుకుంటుంది. ఈ రైలు మార్గమధ్యలో కోరుట్ల, మెట్‌పల్లి పట్టణాల్లో ఆగుతుంది. ఈ ట్రైన్ కేవలం పండుగ రద్దీని తగ్గించడమే కాకుండా, బాసర, నాసిక్, షిర్డీ వంటి పుణ్యక్షేత్రాలకు వెళ్లే భక్తులకు కూడా అనుకూలంగా ఉంటుంది. ప్రస్తుతానికి ఈ రైలు కరీంనగర్ వరకు మాత్రమే నడుస్తున్నప్పటికీ దీన్ని కాగజ్‌నగర్ వరకు పొడిగిస్తే ఉత్తర తెలంగాణ జిల్లాలైన ఆసిఫాబాద్, మంచిర్యాల, పెద్దపల్లి ప్రయాణికులకు కూడా మహారాష్ట్ర నుంచి కనెక్టివిటీ లభిస్తుంది. కరీంనగర్‌లో ఈ రైలు 9 గంటల పాటు నిలిచి ఉంటుంది. ఈ సమయాన్ని సద్వినియోగం చేసుకుని కాగజ్‌నగర్ వరకు రైలును నడిపితే అదనంగా 4 నుంచి 5 గంటల సమయం పడుతుంది. కాగజ్‌నగర్‌లో వాటరింగ్ వంటి సదుపాయాలు కూడా అందుబాటులో ఉండటం దీనికి సానుకూలం. అలాగే ప్రధాన పట్టణమైన జగిత్యాలలో కూడా రైలుకు హాల్టింగ్ కల్పిస్తే ఈ ప్రత్యేక రైలు ప్రయోజనం మరింత నెరవేరుతుందని ప్రయాణికులు కోరుతున్నారు. గ్రామీణ ప్రాంతాల నుంచి పండుగలకు స్వగ్రామాలకు వచ్చే వారికి, తిరిగి పని ప్రదేశాలకు వెళ్లే వారికి ఈ ప్రత్యేక రైలు చాలా ఉపశమనం కలిగిస్తుందని రైల్వే అధికారులు తెలిపారు. ఈ నిర్ణయంతో వేలాది మంది ప్రయాణికుల పండుగ ప్రయాణం సుఖమయం కానుంది.

## 4లైన్ల రోడ్డు 8లైన్లుగా

తెలంగాణ: రాజీవ్ రహదారి ఉత్తర తెలంగాణ జిల్లాలకు ముఖ్యమైన రహదారి అయినప్పటికీ, గత కొన్నేళ్లుగా ప్రమాదాల కేంద్రంగా మారింది. రహదారిపై జరిగే మొత్తం ప్రమాదాల్లో సుమారు 40 శాతం ఈ మార్గంలోనే చోటుచేసుకుంటున్నాయి. ముఖ్యంగా మలుపుల వద్ద ఎదురెదురుగా వచ్చే వాహనాలు ఢీకొనడం, లేదా వెనుక నుంచి ఢీకొట్టడం వల్ల ఎన్నో ప్రాణాలు బలైపోయాయి. ఈ సమస్యలను దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం రహదారిని సురక్షితంగా మార్చే దిశగా కొత్త చర్యలు చేపట్టాలని నిర్ణయించింది.



### ఎక్స్‌ప్రెస్ హైవే రూపకల్పన

దాదాపు రూ.400 కోట్ల వ్యయంతో రాజీవ్ రహదారిని ఆధునిక ఎక్స్‌ప్రెస్ హైవేగా మార్చేందుకు ప్రణాళికలు సిద్ధమవుతున్నాయి. హుస్నాబాద్ నియోజకవర్గాన్ని కూడా కలుపుతూ కొత్త విస్తరణ జరగనుంది. ప్రస్తుత నాలుగు లైన్ల రహదారిని 8 లైన్లుగా విస్తరించి, మలుపులు పూర్తిగా తొలగించి, అవసరమైతే భూసేకరణ చేసి నూతన మార్గాన్ని నిర్మించాలని ప్రభుత్వం భావిస్తోంది. గ్రామాల మధ్యగా వెళ్లే ప్రస్తుత రహదారిని మినహాయించి ఊరి బయట కొత్త ట్రాక్ రూపకల్పనతో ప్రమాదాలు తగ్గే అవకాశం ఉంది.

గతంలో జరిగిన కొన్ని పెద్ద ప్రమాదాలు ఇప్పటికీ ప్రజలను భయాందోళనకు గురి చేస్తున్నాయి. నాలుగేళ్ల క్రితం గజ్వేల్ రిమ్మనగూడ వద్ద జరిగిన ప్రమాదంలో లారీ డివైడర్ దాటి మరోవైపు వెళ్ళి 13 మంది మరణించారు. అలాగే ఏడాది క్రితం తిమ్మారెడ్డిపల్లి వద్ద బస్సు డివైడర్‌ను ఢీకొని పల్టీ కొట్టడంతో ఇద్దరు మృతి చెందారు. గౌరారం సమీపంలో జరిగిన ప్రమాదంలో బైక్‌పై ముగ్గురు వ్యక్తులు అగ్నికి ఆహుతయ్యారు. ఈ ఉదంతాలు రహదారి లోపాల తీవ్రతను స్పష్టంగా చూపిస్తున్నాయి.

### నిర్మాణ లోపాలు..

ఉమ్మడి రాష్ట్ర శాసనమండలి బృందం రెండు సార్లు పరిశీలించినప్పటికీ, రహదారి నిర్మాణంలో జరిగిన లోపాలు ఇప్పటికీ సరిచేయలేదు. డివైడర్ ఎత్తు, వెడల్పు తక్కువగా ఉండటం... సీ ఆకారంలో మలుపులు అలాగే వదిలేయడం, రోడ్డు భద్రతా ప్రమాణాలు పాటించకపోవడం వంటి కారణాల వల్లే ప్రమాదాలు పెరుగుతున్నాయని నిపుణులు చెబుతున్నారు. దాదాపు దశాబ్దం దాటినా మరమ్మతులు జరగకపోవడం వల్ల పరిస్థితి మరింత విషమించింది.

## హైదరాబాద్‌లో రద్దయిన పెద్ద నోట్లు పట్టివేత



హైదరాబాద్: నగరంలో రద్దయిన పెద్ద నోట్లు భారీ మొత్తంలో పట్టుబడ్డాయి. నారాయణగూడ శాంతి థియేటర్ ఎదురుగా ఉన్న కెనరా బ్యాంక్ వద్ద ఇద్దరిని, వాటర్ వర్క్స్ కార్యాలయం వద్ద ఇద్దరిని ఈస్ట్ జోన్ టాస్క్‌ఫోర్స్ పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. వారి వద్ద ఉన్న 3 బ్యాగుల్లో తనిఖీలు చేయగా.. రూ. 2 కోట్లు విలువ చేసే రద్దయిన రూ.500, రూ.1000 నోట్లను గుర్తించారు. వాటిని స్వాధీనం చేసుకున్న పోలీసులు.. తదుపరి విచారణ నిమిత్తం నారాయణగూడ పోలీస్‌స్టేషన్‌కు తరలించారు.

## కీలక దశకు నిర్మాణ పనులు



హైదరాబాద్: ఓల్డ్ సిటీ మెట్రో రైలు కారిడార్ నిర్మాణ పనులు వేగవంతం అయ్యాయి. ప్రాజెక్ట్‌కు అత్యంత కీలకమైన 'రైట్ ఆఫ్ వే' పనులు కీలక దశకు చేరుకున్నాయని హైదరాబాద్ ఎయిర్‌పోర్ట్ మెట్రో రైలు లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్ ఎన్వీఎస్ రెడ్డి ఆదివారం తెలిపారు. ఈ ప్రాజెక్ట్ కింద మెట్రో మార్గం కోసం రహదారిని 100 అడుగులకు విస్తరించేందుకు అవసరమైన ఆస్తుల కూల్చివేతలు జరుగుతున్నాయని ఆయన చెప్పారు. మెట్రో స్తంభాలు, స్టేషన్ల నిర్మాణానికి సన్నాహక పనులు ముమ్మరంగా కొనసాగుతున్నాయన్నారు. పనుల్లో ఎటువంటి లోపాలు లేకుండా, డిఫరెన్షియల్ గ్లోబల్ పొజిషనింగ్ సిస్టమ్ ద్వారా సర్వేలు నిర్వహిస్తున్నారు. దీనికి డ్రోన్ సర్వేల డేటాను కూడా అనుసంధానం చేస్తున్నారు. 7.5 కిలోమీటర్ల పొడవైన ఈ మార్గాన్ని చిన్న చిన్న భాగాలుగా విభజించి, నిర్దేశిత ప్రదేశాలను గుర్తించడానికి హై ప్రెసిషన్ గ్లోబల్ నావిగేషన్ శాటిలైట్ సిస్టమ్స్ రిసీవర్లను ఉపయోగిస్తున్నారు. పాతబస్తీ మార్గం చాలా పురాతనమైనది కావడంతో రహదారి కింద తాగునీటి, మురుగునీరు, వరదనీరు పైపులతో పాటు విద్యుత్, టెలికాం లైన్లు ఉన్నాయి. వీటిని గ్రౌండ్ పెనెట్రేటింగ్ రాడార్ సర్వే ద్వారా గుర్తిస్తున్నారు. మెట్రో స్తంభాలు వేసే ప్రదేశాల్లో ఈ యుటిలిటీలను మరోచోటుకు మార్చడం అత్యంత ముఖ్యమైన పని అని ఎన్వీఎస్ రెడ్డి వివరించారు. మెట్రో అలైన్‌మెంట్‌లో ఉన్న పురాతన, సున్నితమైన కట్టడాలకు ఎటువంటి నష్టం కలగకుండా పటిష్టమైన చర్యలు తీసుకుంటున్నారు. వాటిని పరిరక్షించడానికి ప్రత్యేక ఇంజనీరింగ్ పరిష్కారాలను రూపొంది స్తున్నారు. భారీ మెట్రో స్తంభాలను నిలబెట్టడానికి భూమి సామర్థ్యాన్ని పరీక్షించడానికి మట్టి పరీక్షలు చేస్తున్నారు. ఈ పనులన్నీ పూర్తయిన తర్వాత మెట్రో మార్గం నిర్మాణం వేగంగా ముందుకు సాగుతుందని అధికారులు తెలియజేశారు. ఈ ప్రాజెక్ట్ పాతబస్తీ ప్రజల రవాణా అవసరాలను తీర్చడమే కాకుండా ఆ ప్రాంత ఆర్థిక అభివృద్ధికి కూడా దోహదపడుతుందని ఆశిస్తున్నారు. ప్రస్తుతం ఎల్బీనగర్–మియాపూర్, జేబీఎస్– ఎంజీబీఎస్, రాయదుర్గం– నాగోల్ కారిడార్‌లో మెట్రో పరుగులు పెడుతుండగా.. ఎంజీబీఎస్ మెట్రోకు కొనసాగింపుగా.. చంద్రాయణ గుట్ట వరకు పాతబస్తీ మెట్రోను పొడిగిస్తున్నారు.

## టీ–ఫైబర్ కనెక్షన్‌తో సేవలన్నీ నట్టింట్లోకే..!




ఇంటర్నెట్, టీవీ, ఓటీటీ సేవలను అతి తక్కువ ధరకే అందించేందుకు తెలంగాణ ప్రభుత్వం టీ–ఫైబర్ ప్రాజెక్టును సిద్ధం చేసింది. ఈ ప్రాజెక్టును దసరా తర్వాత ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రారంభించనున్నారు. రూ. 3,500 కోట్ల వ్యయంతో ఈ నెట్‌వర్క్ మొదటి దశలో గ్రామీణ ప్రాంతాల్లో అందుబాటులోకి రానుంది. ఇందుకోసం రాష్ట్రవ్యాప్తంగా 12,751 గ్రామ పంచాయతీల పరిధిలో దాదాపు 42 వేల కిలోమీటర్ల మేర భూగర్భంలో ఆప్టికల్ ఫైబర్ కేబుల్స్ వేశారు. సాధారణంగా పట్టణాల్లో ప్రారంభమయ్యే ఇలాంటి ప్రాజెక్టులను గ్రామీణ ప్రాంతాల నుంచే మొదలుపెట్టాలని ప్రభుత్వం నిర్ణయించింది.

ప్రస్తుతం, రంగారెడ్డి, నారాయణపేట, సంగారెడ్డి, పెద్దపల్లి జిల్లాల్లోని కొన్ని గ్రామాల్లో ఈ ప్రాజెక్టును పైలట్ ప్రాజెక్టుగా అమలు చేస్తున్నారు. ప్రారంభం తర్వాత రాష్ట్రవ్యాప్తంగా ఎనిమిది వేలకు పైగా గ్రామాల్లో ఈ సేవలు అందుబాటులోకి రానున్నాయి. మార్కెట్‌లో ఉన్న పెద్ద కంపెనీల ప్రాథమిక ప్లాన్‌ల ధరకే టీ–ఫైబర్ పూర్తిస్థాయి ప్లాన్‌లను అందిస్తుంది. టీ–ఫైబర్ కనెక్షన్ తీసుకున్న వారికి ఒక సెట్‌టాప్ బాక్స్ ఇస్తారు. ఈ బాక్స్ ద్వారా పాత సీఆర్టీ టీవీలు కూడా స్మార్ట్ టీవీలుగా మారి, వైఫై, టీవీ చానల్స్, ఓటీటీ సేవలను అందిస్తాయి. వెబ్‌కెమెరా అనుసంధానించుకుంటే వీడియో కాల్స్ కూడా చేసుకోవచ్చు. సాఫ్ట్‌వేర్ ఉద్యోగులకు వర్క్ ఫ్రమ్ హోమ్ సౌకర్యవంతంగా ఉంటుంది. కరెంటు, గ్యాస్ బిల్లులు ఆన్‌లైన్‌లో చెల్లించుకునే అవకాశం ఉంది. డాష్‌బోర్డ్ ద్వారా ముఖ్యమంత్రి నేరుగా లబ్ధిదారులతో వీడియో కాల్ ద్వారా మాట్లాడవచ్చు. టీవీ రిమోట్‌ను ఫోన్‌గా వాడుకునేలా కొత్త టెక్నాలజీని తీసుకువస్తున్నారు.

దీనికి టెలికాం రెగ్యులేటరీ అథారిటీ ఆఫ్ ఇండియా అనుమతి కోసం చర్చలు జరుగుతున్నాయి. ఒక రిజిస్టర్డ్ మొబైల్ నంబర్‌తో ఒక టీవీ, ఒక స్మార్ట్‌ఫోన్, ఒక ట్యాబ్, ఒక ల్యాప్ టాప్‌లో లాగిన్ అయ్యే అవకాశం ఉంటుంది. ఈ ప్రాజెక్టును పబ్లిక్–ప్రైవేట్–పార్ట్‌నర్‌షిప్ విధానంలో నిర్వహించాలని ప్రభుత్వం నిర్ణయించింది. సెట్‌టాప్ బాక్స్‌ల మరమ్మతులు, కస్టమర్ కేర్ సేవలను ఈ పద్ధతిలో అందిస్తారు. గ్రామీణ యువతకు నైపుణ్య శిక్షణ ఇచ్చి, సుమారు 35 వేల మందికి ఉపాధి కల్పించాలని అధికారులు ప్రణాళికలు సిద్ధం చేస్తు న్నారు. అంతేకాకుండా, లోకల్ కేబుల్ ఆపరేటర్లకు కూడా ఈ ప్రాజెక్టులో భాగస్వామ్యం కల్పించను న్నారు. మహబూబ్‌నగర్, జనగామ, హనుమకొండ, రాజన్న సిరిసిల్ల, సిద్దిపేట, పెద్దపల్లి, జగిత్యాల, వికారాబాద్, రంగారెడ్డి, యాదాద్రి భువనగిరి, కరీంనగర్, గద్వాల, నారాయణపేట, వనపర్తి, వరంగల్ రూరల్ జిల్లాల్లో టీ–ఫైబర్ ఏర్పాట్లు పూర్తయ్యాయి. నాగర్‌కర్నూల్, మెదక్, నల్గొండ, సంగారెడ్డి, సూర్యాపేట జిల్లాల్లో ప్రస్తుతం పనులు జరుగుతున్నాయి.

# దసరాకు ముందే శుభవార్త.. అకౌంట్లోకి డబ్బులు.!

ఏపీ: ప్రభుత్వం సీపీఎస్ ఉద్యోగులకు తీపికబురు వినిపించింది. సీపీఎస్ ఉద్యోగులకు తొలి విడత డీఏ బకాయిలను విడుదల చేసింది. సోమవారం ఒక్కో ఉద్యోగికి రూ.40 వేల నుంచి రూ.70 వేల వరకూ డీఏ బకాయిలు జమ చేశారు. మిగతా ఉద్యోగులకు కూడా ఆరు విడతల్లో డీఏ బకాయిలు చెల్లించాలని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ఈ నేపథ్యంలో ఏపీ సచివాలయ సీపీఎస్ ఉద్యోగుల సంఘం ఏపీ ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలియజేసింది. సీపీఎస్ ఉద్యోగులకు శుభవార్త వినిపించింది. సీపీఎస్ ఉద్యోగులకు మొదటి విడత డీఏ బకాయిలను విడుదల చేసింది. సీపీఎస్ ఉద్యోగులకు చెల్లించాల్సిన డీఏ బకాయిలను విడతల వారీగా చెల్లించాలని ఏపీ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ఈ క్రమంలోనే మొదటి విడత డీఏ బకాయిలు విడుదల చేశారు. అందులో భాగంగా ఒక్కో ఉద్యోగికి రూ. 40000 నుంచి రూ.70000 వరకూ సోమవారం రోజున వారి అకౌంట్లలో జమ



చేశారు. మిగిలిన వారికి విడతల వారీగా డీఏ బకాయిలు చెల్లించనున్నారు. ఒక్కో ఉద్యోగికి రూ. 2 లక్షల నుంచి రూ.4 లక్షల వరకూ డీఏ బకాయిలు చెల్లించనున్నారు. మరోవైపు ప్రభు త్వం తీసుకున్న నిర్ణయం పట్ల ఏపీ సచివాలయ సీపీఎస్ ఉద్యోగుల సంఘం హర్షం వ్యక్తం చేసింది. మరోవైపు సీపీఎస్ విధానాన్ని రద్దు చేయాలంటూ ఇటీవల ఏపీఎన్జీవో నేతలు డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు ఈ విధానం ద్వారా నష్టం జరుగుతుం దని అన్నారు. సీపీఎస్ రద్దు చేస్తామంటూ ఎన్నికల సమయంలో ఉద్యోగులకు ఇచ్చిన మాటను నిలబెట్టుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ విషయమై ఏపీ సీపీఎస్ఏ ఆధ్వర్యంలో విజయవాడలో ఇటీవల ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సీపీఎస్ విధానాన్ని రద్దు చేయాలని ఉద్యోగ సంఘాల నేతలు డిమాండ్ చేశారు. దేశంలో ఇప్పటికే కొన్ని రాష్ట్రాలు సీపీఎస్‌ను రద్దు చేసిన విషయాన్ని గుర్తుచేశారు. సీపీఎస్ విధానం రద్దు చేసి.. పాత పింఛను విధానాన్ని అమలు చేయాలని కోరారు. అప్పటి వరకూ పోరాడతామని ఆంధ్రప్రదేశ్ సీపీఎస్ ఉద్యోగుల సంఘం స్పష్టం చేసింది.

మరోవైపు ఏటా సెప్టెంబర్ ఒకటో తేదీని సీపీఎస్ ఉద్యోగులకు బ్లాక్ డే అని ఉద్యోగ సంఘాలు నిరసన కార్యక్రమాలు చేపడుతూ ఉంటాయి. సెప్టెంబర్ ఒకటి 2004 తర్వాత రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగాల్లో చేరినవారికి సీపీఎస్ అమలు చేస్తున్నారు. ఈ నేపథ్యంలో సెప్టెంబర్ ఒకటో తేదీని బ్లాక్ డేగా పేర్కొంటూ ఉంటారు. ఈ క్రమంలోనే ఇటీవల కూడా నిరసన కార్యక్రమాలు నిర్వహిం చారు. అలాగే సీపీఎస్ బదులుగా ఓపీఎస్ అమలు చేయాలని ఉద్యోగులు కోరుతున్నారు. ఏపీలో ఎన్డీఏ కూటమి అధికారంలోకి వచ్చి ఏడాదికి పైగా అవుతోందని ఇప్పటికైనా తమకు ఇచ్చిన మాట నిలబెట్టుకోవాలని సీపీఎస్ ఉద్యోగులు కోరుతున్నారు. వైసీపీ హయాంలో సీపీఎస్ బదులుగా జీపీఎస్ ఆలోచన చేసిన సంగతి తెలిసిందే.

## అలాంటి వారిపై పీడీ యాక్ట్..

ఏపీ: ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. యూరియా సహా ఎరువుల అక్రమ నిల్వ, సరఫరాకు పాల్పడేవారిపై పీడీ యాక్ట్ కింద కేసులు నమోదు చేయాలని భావిస్తోంది. ఈ విషయాన్ని ఏపీ పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ వెల్లడించారు. ఎరువులు లభ్యత, సరఫరాపై సమీక్ష నిర్వహించిన ఆయన.. రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని.. వైసీపీ తప్పుడు ప్రచారం నమ్మవద్దని కోరారు. అందుబాటులో యూరియా ఉందని.. కంగారు పడాల్సిన అవసరం లేదని చెప్పుకొచ్చారు.

అక్రమంగా తరలించే వారిపై పీడీ యాక్ట్ కింద కేసులు నమోదు చేయాలనీ ఏపీ పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ అధికారులను ఆదేశించారు. ఎరువులు సరఫరా, పంపిణీపై ఏలూరులో మంత్రి నాదెండ్ల మనోహర్ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడిన మంత్రి నాదెండ్ల మనోహర్.. రాష్ట్రంలో యూరియా కొరత లేకుండా చర్యలు తీసుకుంటున్నామని వివరించారు. కూటమి ప్రభుత్వం రైతుల సంక్షేమం కోసం కృషి చేస్తోందన్న నాదెండ్ల మనోహర్.. ఏలూరు జిల్లాలో యూరియా సరఫరా, నిల్వలపై వాస్తవాలు తెలుసుకునేందుకు సమీక్షా సమావేశం నిర్వహించినట్లు తెలిపారు. యూరియా విషయంలో వైసీపీ అబద్ధాలు ప్రచారం చేస్తూ.. రైతుల గుండెల్లో అలజడి రేపేందుకు కుట్ర చేస్తోందని ఆరోపించారు. రైతుల సమస్యను రాజకీయ కోణం నుంచి చూస్తూ విషప్రచారం చేస్తున్నారన్న నాదెండ్ల మనోహర్.. వైసీపీ నేతలకు నిజంగా రైతులపై ప్రేమ ఉంటే వైసీపీ ప్రభుత్వం హయాంలో కొన్న ధాన్యానికి ఎందుకు సొమ్ము చెల్లించలేదని ప్రశ్నించారు. ఏపీలో ఎన్డీఏ కూటమి ప్రభుత్వం అధికారానికి రాగానే రైతులకు ధాన్యం బకాయిలను చెల్లించిన విషయాన్ని గుర్తు చేశారు. రాజకీయ లబ్ధి కోసం వైసీపీ కుతంత్రాలకు పాల్పడుతోందని ఆరోపించారు. సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ రైతాంగానికి భరోసా ఇస్తూ ముందుకు వెళ్తున్నారని మంత్రి వివరించారు. ఖరీఫ్ సీజన్‌కు సంబంధించి ఏలూరు జిల్లాలో ఇప్పటి వరకు 33,762 మెట్రిక్ టన్నులకు గాను 32,757 మెట్రిక్ టన్నుల యూరియా సరఫరా చేశామన్నారు. ఉద్యాన పంటలైన పామాయి ల్, పత్తి మిర్చి రైతులు ఎరువుల విషయంలో ఆందోళన చెందాల్సిన అవసరం లేదని మంత్రి నాదెండ్ల మనోహర్ భరోసా ఇచ్చా రు. ఖరీఫ్ సీజన్ తరహాలోనే ఉద్యాన పంట లకు కూడా సరైన సమయానికి ఎరువులు అందిస్తామ న్నారు. యూరియా పంపిణీ కోసం ఏలూరు జిల్లాలో 530 పంపిణీ కేంద్రాలు ఏర్పాటు చేశామన్న నాదెండ్ల మనోహర్..అక్రమంగా ఎరువుల తరలింపు అడ్డుకునేందుకు 22చెక్ పోస్టులు ఏర్పాటు చేశామని.. ఇప్పటి వరకు 12 కేసులు నమోదు చేసినట్లు వివరించారు.

## ప్రేమ కోసం టవరెక్కాడు..



గుంటూరు: జిల్లా తెనాలి సమీపంలోని పాండురంగ పేటలో అశోక్ అనే యువకుడు సెల్ టవర్ ఎక్కి హల్‌చల్ చేశాడు. సోమవారం మద్యం మత్తులో సెల్‌టవర్ ఎక్కి అశోక్ హడావిడి చేయడంతో స్థానికులు తీవ్ర ఆందోళన చెందారు. విజయనగరం జిల్లా బొబ్బిలి సమీపంలోని నగుళ్ల గ్రామానికి చెందిన అశోక్.. కొన్నేళ్ల క్రితం ఓ మహిళతో వివాహేతర సంబంధం పెట్టుకొని తెనాలి వచ్చి.. తాపీ పనులు చేసుకుంటూ ఇక్కడే స్థిరపడ్డాడు. ఇదే ప్రాంతానికి చెందిన 14 ఏళ్ల మైనర్ బాలికను ప్రేమిస్తున్నానంటూ సోమవారం సెల్‌టవర్ ఎక్కాడు. తాను ప్రేమించిన అమ్మాయిని తీసుకొస్తేనే.. కిందికి దిగుతానంటూ బెదిరింపులకు పాల్పడ్డాడు. స్థానికులు అతడికి నచ్చజెప్పే ప్రయత్నం చేసినా వినలేదు. తాను ప్రేమించిన బాలికతో కనీసం ఫోన్లో అయినా మాట్లాడించాలని డిమాండ్ చేశాడు. ఈ లోపల స్థానికులు త్రీటౌన్ పోలీసులకు సమాచారం ఇచ్చారు. పోలీసులు వచ్చి ఎంత చెప్పినా వినలేదు. ఇంతలో ఓ పెద్దావిడ.. కిందికొస్తే అమ్మాయినిచ్చి పెళ్లిచేస్తానంటూ అశోక్‌ని నమ్మించింది. చివరికి మూడు గంటల హైడ్రామా అనంతరం అందరూ బతిమలాడడంతో అశోక్ కిందకి వచ్చాడు. ఆ తర్వాత బాలిక బంధువులు, స్థానికులు కలిసి అశోక్‌ని చితక్కొట్టారు. పోలీస్ కానిస్టేబుల్ ఎంత అడ్డుకున్నా స్థానికులు ఆగలేదు. మొత్తానికి అక్కడి నుంచి అశోక్‌ను పోలీసులు స్టేషన్‌కు తరలించారు.

## పలువురు ఐఏఎస్‌ల బదిలీ..

ఏపీ: ప్రభుత్వం మరో కీలక నిర్ణయం తీసుకుంది. రాష్ట్రంలో పలువురు సీనియర్ ఐఏఎస్ అధికారుల బదిలీలు చేపట్టింది. తిరుమల తిరుపతి దేవస్థానం ఈవోగా అనిల్ కుమార్ సింఘాల్ నియమితులయ్యారు. టీటీడీ ఈవోగా అనిల్ కుమార్ సింఘాల్ గతం లోనూ పనిచేశారు. ప్రస్తుతం తిరుమల తిరుపతి దేవస్థానం ఈవోగా ఉన్న శ్యామలరావును బదిలీ చేసిన ప్రభుత్వం.. ఆయన స్థానంలో అనిల్ కుమార్ సింఘాల్‌ను టీటీడీ ఈవోగా మరోసారి నియమించింది. శ్యామలరావును జీఏడీ ముఖ్య కార్యదర్శిగా నియమించారు. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి విజయానంద్ ఈ మేరకు ఉత్తర్వులు జారీ చేశారు. మైనార్టీ సంక్షేమ శాఖ కార్యదర్శిగా సీహెచ్ శ్రీధర్ నియమితులయ్యారు. రోడ్లు భవనాలు ప్రత్యేక ప్రధాన కార్యదర్శిగా కృష్ణబాబును నియమించారు. ఇక పరిశ్రమలు, కార్మిక శాఖ కమిషనర్‌గా శేషగిరిబాబు నియమితులయ్యారు. కుటుంబ సంక్షేమశాఖ కార్యదర్శిగా సౌరభ్ గౌర్, గవర్నర్ ప్రత్యేక ప్రధాన కార్యదర్శిగా అనంతరామ్, ఏపీ భవన్ రెసిడెంట్ కమిషనర్‌గా ప్రవీణ్ కుమార్‌ను నియమించారు. రెవెన్యూ (ఎండోమెంట్) కార్యదర్శిగా హరి జవహర్‌లాల్‌ను ప్రభుత్వం నియమించింది. మొత్తం 11 మంది ఐఏఎస్ అధికారులను ఏపీ ప్రభుత్వం బదిలీ చేసింది. మరోవైపు ఐఏఎస్ అధికారుల బదిలీలపై ఏపీ ప్రభుత్వం గతకొన్ని రోజులుగా కసరత్తు జరిపింది. ఈ విషయాన్ని సీరియస్‌గా తీసుకున్న సీఎం నారా చంద్రబాబు నాయుడు.. స్వయంగా ఈ అంశాన్ని పర్యవేక్షించారు. మంచి పనితీరు కనబరిచిన వారిని ప్రోత్సహించాలనే ఉద్దేశంతో బదిలీల నిర్ణయం తీసుకున్నట్లు ప్రభుత్వ వర్గాలు చెబుతున్నాయి. అనిల్ కుమార్ సింఘాల్ టీటీడీ ఈవోగా బాధ్యతలు చేపట్టడం ఇది రెండోసారి. గతంలో తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత ఐఏఎస్ బదిలీలు చేపట్టింది. అప్పట్లో టీటీడీ ఈవోగా అనిల్ కుమార్ సింఘాల్ ను నియమించింది. వైసీపీ అధికారంలోకి వచ్చిన కొన్ని నెలల పాటు టీటీడీ ఈవోగా అనిల్ కుమార్ సింఘాల్ కొనసాగారు. ఆ తర్వాత బదిలీ కాగా.. ఇప్పుడు మరోసారి అనిల్ కుమార్ సింఘాల్ టీటీడీ ఈవోగా బాధ్యతలు చేపట్టనుండటం విశేషం.

## నూజివీడు ట్రిపుల్ ఐటీలో ప్రొఫెసర్‌పై విద్యార్థి కత్తితో దాడి..



నూజివీడు: ఎంటెక్ చదువుతున్న విద్యార్థి వినయ్ ఇవాళ పరీక్షకు హాజరయ్యారు. అయితే సదరు విద్యార్థి ల్యాబ్‌కు సరిగా రావడం లేదని ప్రొఫెసర్ గోపాలరాజు ప్రశ్నించారు.. ఆ విద్యార్థిని పరీక్షకు అనుమతించకపో వడంతో.. ఆ కోపంలో విద్యార్థి ప్రొఫెసర్‌పై కత్తితో దాడి చేశాడు.. అనంతరం హాస్టల్‌లోకి పారిపోయాడు.

వెంటనే సిబ్బంది, విద్యార్థులు ప్రొఫెసర్‌ను ఆసుపత్రికి తరలించారు. అక్కడ ఆయనకు వైద్యులు చికిత్స అందించారు. ప్రొఫెసర్ గోపాలరాజు ఆరోగ్య పరిస్థితి నిలకడగా ఉందని డాక్టర్లు చెప్పారు. ప్రొఫెసర్ గోపాలరాజు ఎంటెక్ డిపార్ట్‌మెంట్ ఇంఛార్జ్‌గా ఉన్నారు. పోలీసులు ఈ ఘటనపై విచారణ చేస్తున్నారు. ప్రొఫెసర్‌పై దాడి చేసిన విద్యార్థిని వెంటనే పట్టుకున్నారు.. అతడు ప్రస్తుతం పోలీసుల అదుపులో ఉన్నట్లు తెలుస్తోంది. ప్రొఫెసర్ గోపాలరాజుపై విద్యార్థి కత్తితో దాడి ఘటనతో ట్రిపుల్ ఐటీ క్యాంపస్ ఉద్రిక్తంగా మారింది.

నూజివీడు ట్రిపుల్ ఐటీలో ఇంజనీరింగ్ చదువుతున్న విద్యార్థులకు గేట్-2026 పరీక్ష గురించి అవగాహన కల్పించారు. స్టూడెంట్ యాక్టివిటీ సెంటర్‌లో ఒక సెమినార్ నిర్వహించారు. హయ్యర్ ఎడ్యుకేషన్ అండ్ కాంపిటేటివ్ ఎగ్జామ్ సెల్ ఈ కార్యక్రమాన్ని నిర్వహించింది. ఏస్ ఇంజనీరింగ్ అకాడమీకి చెందిన మణిమోహన్ త్రినాథ్ ముఖ్య వక్తగా హాజరయ్యారు. గేట్ పరీక్ష యొక్క ప్రాముఖ్యతను, దాని ద్వారా కలిగే ప్రయోజనాలను ఆయన వివరించారు.

గేట్ పరీక్ష నిర్మాణం, సిలబస్ గురించి మణిమోహన్ త్రినాథ్ విద్యార్థులకు తెలిపారు. ఐఐటీ, ఎన్ఐటీ వంటి గొప్ప సంస్థల్లో చదవడానికి, ప్రభుత్వ ఉద్యోగాలకు గేట్ స్కోర్ చాలా ముఖ్యమని ఆయన అన్నారు. గేట్ పరీక్షకు ఎలా సిద్ధం కావాలో కూడా ఆయన వివరించారు. గేట్ పరీక్షకు సిద్ధమయ్యే విద్యార్థుల కోసం ఒక మాక్ పరీక్షను నిర్వహిస్తామని ఆయన చెప్పారు. ఈ పరీక్ష ద్వారా విద్యార్థులు తమ సన్నద్ధత స్థాయిని తెలుసుకోవచ్చు. అంటే, తాము ఎంతవరకు సిద్ధంగా ఉన్నామో తెలుసు కోవడానికి ఇది ఉపయోగపడుతుంది అంటున్నారు.

## వైఎస్సార్ మనవడి పొలిటికల్ ఎంట్రీ..

ఏపీ: కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల కుమారుడు వైఎస్ రాజారెడ్డి పొలిటికల్ ఎంట్రీ ఇవ్వబోతున్నారా?.. తల్లికి అండగా ఉండేందుకు రాజకీయాల్లోకి అడుగు పెట్టబోతున్నారా?..ఇంటి దగ్గర అమ్మమ్మ విజయమ్మ ఆశీర్వాదం తీసుకున్న తర్వాతే రాజారెడ్డి కర్నూలు ఉల్లి మార్కెట్‌కు వచ్చారనే చర్చ జరుగుతోంది. షర్మిల తనయుడు రాజారెడ్డి పొలిటికల్ ఎంట్రీ ఖాయమంటూ ఊహాగానాలు మొదలయ్యాయి. వైఎస్ రాజారెడ్డి తల్లి షర్మిలతో కలిసి అమ్మమ్మ విజయమ్మ దగ్గరకు వెళ్లారు. అమ్మమ్మ ఆశీర్వాదం తీసుకుని కర్నూలు పర్యటనకు బయల్దేరినట్లు సోషల్ మీడియాలో ప్రచారం జరుగుతోంది. రాజారెడ్డి, షర్మిలలు వైఎస్ విజయమ్మను కలిసి బయటకు వచ్చిన వీడియోలు వైరల్ అవుతున్నాయి. విజయమ్మ బయటకు వచ్చి మరీ షర్మిల, రాజారెడ్డికి వీడ్కోలు పలికి వెళ్లారు. షర్మిల తల్లి విజయమ్మను హత్తుకున్నారు. ఈ క్రమంలో వైఎస్ రాజారెడ్డి రాజకీయాల్లోకి వస్తున్నారంటూ చర్చించుకుంటున్నారు. త్వరలో రాజకీయ అరంగ్రేటం చేయనున్నట్లు నెటిజన్లు చర్చించుకుంటున్నారు. అయితే రాజారెడ్డి పొలిటికల్ ఎంట్రీపై షర్మిల స్పందించారు.. కర్నూలు మార్కెట్‌లో పర్యటించిన సమయంలో అవసరమైనప్పుడు తన కుమారుడు రాజకీయాల్లోకి వస్తారని క్లారిటీ ఇచ్చారు.

వైఎస్ షర్మిల ఇవాళ కొత్త బస్టాండ్ సమీపంలోని వ్యవసాయ మార్కెట్ యార్డుకు వచ్చారు. అక్కడ రైతుల్ని కలిసి వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఉల్లి రైతుల పంటకు మద్దతు ధర ప్రకటించే వరకు రైతుల పక్షాన కాంగ్రెస్ పార్టీ పోరాడుతుందని హామీ ఇచ్చారు. క్వింటా ఉల్లిగడ్డకు రూ.600 కూడా ధర లేదన్నారు షర్మిల. గతేడాది క్వింటా ఉల్లి రూ.4500 ఉందన్నారు. ప్రభుత్వం మార్క్ ఫెడ్ ద్వారా రూ.1200కు కొంటున్నామని చెబుతోందని.. కానీ రైతులు ఎందుకు రూ.600కే అమ్ముకుంటున్నారో చంద్రబాబు చెప్పాలని డిమాండ్ చేశారు. ఏ ఒక్క రైతు దగ్గర కూడా రూ.1200కు కొనడం లేదని.. ప్రభుత్వం క్వింటా ఉల్లిని రూ.2400కు కొనాలన్నారు. ప్రభుత్వం కొంటున్నామని చెబుతున్న ధరలకు, రైతులు అమ్ముతున్న ధరలకు తేడా ఉందన్నారు. పురుగుల మందు తాగి ఆత్మహత్యకు ప్రయత్నించిన ఇద్దరు రైతులపై కేసులు పెట్టడం దారుణమన్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి రైతులను ఆదుకోవాలన్నారు.

## 10 రోజుల్లో రాష్ట్రానికి 23,592 మెట్రిక్ టన్నుల యూరియా.!

ఏపీ: తెలుగు రాష్ట్రాల రైతులను ఇప్పుడు ప్రధానంగా ఇబ్బంది పెడుతున్న సమస్య యూరియా. సకాలంలో వర్షాలు కురిసినప్పటికీ, అవసరమైన మేరకు యూరియా అందుబాటులో లేకపోవటంతో రైతన్నలకు కష్టాలు తప్పడం లేదు. డిమాండ్‌కు అవసరమైన మొత్తంలో యూరియా అందుబాటులో ఉందని ప్రభుత్వాలు చెప్తున్నప్పటికీ.. క్షేత్రస్థాయిలో మాత్రం వాస్తవాలు వేరేగా ఉంటున్నాయి. యూరియా, ఎరువుల కోసం సొసైటీల వద్ద రైతులు పడిగాపులు కాయాల్సి వస్తోంది. కేంద్రాల వద్ద క్యూలైన్లు, రాత్రి వేళ జాగారాలు కూడా అక్కడక్కడా చోటుచేసుకుంటున్న పరిస్థితి. ఈ నేపథ్యంలో ఆంధ్రప్రదేశ్ రైతులకు ప్రభుత్వం తీపికబురు వినిపించింది. రాష్ట్రంలో యూరియా సరఫరా, తురకపాలెం మరణాలు, ఉల్లి కొనుగోళ్లు వంటి అంశాలపై సీఎం నారా చంద్రబాబు నాయుడు సోమవారం అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా యూరియా అంశంపై ఆరా తీసిన చంద్రబాబు.. రైతులకు యూరియా సమస్య లేకుండా చూడాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా రాష్ట్రంలో ప్రస్తుతం 80,503 మెట్రిక్ టన్నుల యూరియా ఉన్నట్లు ముఖ్యమంత్రికి అధికారులు వివరించారు. 23,592 మెట్రిక్ టన్నుల యూరియా మరో పది రోజుల్లోగా ఏపీకి రాబోతున్నట్లు తెలియజేశారు. ఈ నేపథ్యంలో యూరియా సమస్య లేకుండా చూడాలన్న సీఎం.. ఎవరైనా యూరియా బ్లాక్ మార్కెటింగ్ చేస్తున్నట్లు తేలితే కఠిన చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు.

మరోవైపు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ఎరువుల కేటాయింపుపై కేంద్రమంత్రి జేపీ నడ్డాతోనూ సీఎం చంద్రబాబు మాట్లాడారు. కాకినాడ రేవుకు వస్తున్న నౌకలో ఏడు రేకల యూరియాను ఆంధ్రప్రదేశ్



రాష్ట్రానికి కేటాయించాల్సిందిగా జేపీ నడ్డాను చంద్రబాబు కోరారు. చంద్రబాబు ప్రతిపాదనకు కేంద్రమంత్రి సానుకూలంగా స్పందించినట్లు సమాచారం. ఈ నేపథ్యంలో రాష్ట్రంలో రైతులకు యూరియా ఇబ్బందులు తప్పే అవకాశాలు కనిపిస్తున్నాయి. మరోవైపు వచ్చే రబీ సీజన్‌లోనూ రైతుకు యూరియా పంపిణీపై ఇప్పటి నుంచే అధికారులు ప్రణాళికలు రూపొందించాలని చంద్రబాబు స్పష్టం చేశారు. అధికారులు క్షేత్ర స్థాయిలో పర్యటించి ఎరువులపై రైతులకు భరోసా అందించాలని చంద్రబాబు సూచించారు. మరోవైపు కర్నూలు మార్కెట్‌లో ఉల్లి కొనుగోళ్లపై సమీక్షించిన చంద్రబాబు.. క్వింటా ఉల్లి ధర 1200 రూపాయలకు తగ్గకూడదని స్పష్టం చేశారు. అంతకంటే తగ్గితే ఆ మొత్తాన్ని ప్రభుత్వం చెల్లిస్తుందంటూ ఉల్లి రైతులకు ఊరట నిచ్చేలా నిర్ణయం తీసుకున్నారు. మరోవైపు తురకపాలెం వరుస మరణాలపైనా చర్చించిన చంద్రబాబు.. ఎప్పటికప్పుడు పరిస్థితిని పర్యవేక్షిస్తూ ఉండాలని వైద్యశాఖ అధికారులను ఆదేశించారు.



## తీరనున్న ట్రాఫిక్ కష్టాలు.. అక్కడ అండర్‌పాస్ నిర్మాణం..

విశాఖ: రాష్ట్రంలో మౌలిక వసతుల కల్పవ విషయంలో ఏపీ ప్రభుత్వం అనేక చర్యలు తీసుకుంటోంది. కేంద్ర సహకారంతో ఓ వైపు జాతీయ రహదారులను అభివృద్ధి చేస్తూనే.. రాష్ట్ర రహదారుల అభివృద్ధి మీద కూడా ఫోకస్ పెట్టింది. ఈ క్రమంలోనే విశాఖవాసుల ట్రాఫిక్ కష్టాలకు చెక్ పెట్టేలా కీలక నిర్ణయం తీసుకున్నారు. విశాఖలోని ఎన్ఏడీ నుంచి ఎయిర్‌పోర్టు మార్గంలో కొత్తగా అండర్‌పాస్ నిర్మించనున్నారు. 12.5 కోట్ల వ్యయంతో ఈ ప్రాజెక్టు చేపట్టనున్నారు. ఈ అండర్ పాస్ నిర్మాణం కోసం శంకుస్థాపన కార్యక్రమం నిర్వహించారు. ఏపీ ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే పీజీవీఆర్ నాయుడు (గణబాబు), వీఎంఆర్డీఏ కమిషనర్ కేఎస్ విశ్వనాథన్ చేతుల మీదుగా శంకుస్థాపన కార్యక్రమం నిర్వహించారు.

వీఎంఆర్డీఏ ఈ అండర్‌పాస్ నిర్మాణం చేపడుతోంది. ఎన్ఏడీ - ఎయిర్‌పోర్టు కారిడార్ వెంట ఈ ప్రాజెక్టు చేపడుతున్నారు.14 మీటర్ల వెడల్పు, 30 మీటర్ల పొడవు, 5.5 మీటర్ల ఎత్తుతో ఈ అండర్‌పాస్ నిర్మించనున్నారు. ఈ అండర్‌పాస్ నిర్మాణం పూర్తి అయితే భారీ వాహనాల రాకపోకలకు ఇబ్బందులు ఉండవని అధికారులు చెప్తున్నారు. కాకానినగర్, నావల్ ఆర్మ్స్ డిపో రహదారిలో వాహనాల రాకపోకలకు అంతరాయం ఉండదని.. ట్రాఫిక్ సమస్యలు తీరుతాయని చెప్తున్నారు. ఈ అండర్‌పాస్‌కు రెండు వైపులా సర్వీస్ రోడ్లు, ఫుట్ పాత్ కూడా నిర్మించనున్నారు. శంకుస్థాపన సందర్భంగా మాట్లాడిన ఎమ్మెల్యే గణబాబు.. ఈ అండర్‌పాస్ నిర్మాణం పూర్తై అందుబాటులోకి వస్తే ఈ చుట్టుపక్కల ప్రాంతాలవాసులకు ట్రాఫిక్ ఇబ్బందులు తప్పుతాయన్నారు. అలాగే అనుసంధానం కూడా మెరుగుపడుతుందని అభిప్రాయపడ్డారు. ప్రతిపాదిత మెట్రో రైల్ ప్రాజెక్టు రూట్‌కు అనుగుణంగా అండర్‌పాస్ డిజైన్ ఉందని ఎమ్మెల్యే వివరించారు. జాతీయ రహదారుల ప్రాధికారిక సంస్థ ప్రమాణాలకు అనుగుణంగా అండర్ పాస్ నిర్మిస్తున్నట్లు తెలిపారు. విశాఖపట్నం పశ్చిమ నియోజకవర్గంలో వీఎంఆర్డీఏ నిధులతో ఇప్పటికే పలు అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టినట్లు తెలిపారు. మరోవైపు దీనికి సమీపంలో చేపట్టిన రోడ్ ఓవర్ బ్రిడ్జి నిర్మాణం దాదాపుగా పూర్తి కావొచ్చిందన్న వీఎంఆర్డీఏ కమిషనర్ విశ్వనాథన్.. ఈ నెలాఖరులోగా అందుబాటులోకి తెచ్చే ప్రయత్నం చేస్తున్నట్లు వివరించారు.

## కొనసాగుతున్న ఉపరితల ఆవర్తనం.. ఈ జిల్లాల్లో భారీ వానలు..



ఏపీ: వాసులకు ముఖ్య గమనిక.. రాష్ట్రంలో మంగళవారం భారీ వర్షాలు కురవనున్నాయి. ఉపరితల ఆవర్తనం ప్రభావంతో మంగళవారం కొన్ని జిల్లాల్లో పిడుగులతో కూడిన మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని ఏపీ విపత్తుల నిర్వహణ సంస్థ హెచ్చరించింది. పిడుగులు పడే అవకాశం ఉన్న నేపథ్యంలో బహిరంగ ప్రదేశాల్లో పనిచేసేవారు, పొలాల్లో పనిచేసే కూలీలు అప్రమత్తంగా ఉండాలని ఏపీ విపత్తుల నిర్వహణ సంస్థ ఎండీ ప్రఖర్ జైన్ సూచించారు.

ఆంధ్రప్రదేశ్‌వాసులకు అలర్ట్.. రాష్ట్రంలో మంగళవారం కొన్ని జిల్లాల్లో పిడుగులతో కూడిన భారీ వర్షాలు కురిసే అవకాశం ఉంది. బంగాళాఖాతంలో ఉపరితల ఆవర్తనం ప్రభావంతో పార్వతీపురం మన్యం, అల్లూరి సీతారామరాజు, విశాఖపట్నం, అనకాపల్లి, కాకినాడ జిల్లాల్లో కొన్నిచోట్ల పిడుగులతో కూడిన మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని ఏపీ విపత్తుల నిర్వహణ సంస్థ తెలిపింది. పిడుగులు పడే అవకాశం ఉన్న నేపథ్యంలో వర్షం కురిసే సమయంలో చెట్ల క్రింద, శిథిలావస్థలో ఉన్న భవనాలు, భారీ హోర్డింగ్స్ వద్ద నిలబడవద్దని ఏపీ విపత్తుల నిర్వహణ సంస్థ ఎండీ ప్రఖర్ జైన్ సూచించారు. మరోవైపు సోమవారం సాయంత్రం 5 గంటల సమయానికి అత్యధికంగా విశాఖ జిల్లా పెందుర్తిలో 80.5 మిల్లీ మీటర్ల వర్షపాతం నమోదైంది. అలాగే అనకాపల్లి జిల్లా కె.కోటపాడులో 68 మిమీ, గంధవరంలో 61.5 మిమీ, శ్రీకాకుళం జిల్లా నర్సన్నపేటలో 55మిమీ చొప్పున వర్షపాతం నమోదైనట్లు ఏపీ విపత్తుల నిర్వహణ సంస్థ తెలిపింది.

మరోవైపు ఉరుములు, మెరుపులతో కూడిన వర్షాలు కురిసే సమయంలో పలు జాగ్రత్తలు తీసుకోవాలని ఏపీ విపత్తుల నిర్వహణ సంస్థ చెప్తోంది. ముఖ్యంగా పిడుగులతో పాటు వానలు పడే సమయంలో బయట పనులు, కార్యక్రమాలు ఆపుకోవటం మంచిదని సూచిస్తోంది. అలాగే పొలాల్లో పనిచేసే రైతులు, బహిరంగ ప్రాంతాల్లో పనిచేసే వ్యక్తులు, గొర్రెలు, పశు వుల కాపరులు తమకు సమీపంలోని సురక్షితమైన భవనాలలోకి వెళ్లాలని సూచిస్తోంది. పిడుగులు పడే సమయంలో బహిరంగ ప్రదేశాల్లో ఉంటే వెంటనే సురక్షిత ప్రాంతాలకు వెళ్లాలని సూచించింది. ఒకవేళ ఇంట్లో ఉంటే తలుపులు మూసివేయాలని.. ఉరుముల శబ్దం ఆగిన 30 నిమిషాల తర్వాత వరకూ ఇంట్లోనే ఉండాలని సూచించింది. పిడుగులతో కూడిన వానలు పడుతుంటే చెరువులు, చెట్లు, టవర్ల కింద నిలబడరా దని సూచించింది. ఎలక్ట్రికల్ వస్తువులు, ఎలక్ట్రానిక్ వాహనాలు, ఛార్జర్లు, ఫోన్లు వంటివి ఉపయోగించకపోవటం ఉత్తమమని సూచించింది. అలాగే పాడుబడిన భవనాలు, పొంగిపొర్లే వాగులు, కల్వర్టుల సమీపంలోకి వెళ్లవద్దని ఏపీ విపత్తుల నిర్వహణ సంస్థ సూచించింది.



# ఫ్యాన్స్‌కి అంకితం..

ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ నటించిన 'పుష్ప 2: ది రూల్' చిత్రం దుబాయ్ వేదికగా జరిగిన సైమా అవార్డ్స్‌లో సత్తా చాటింది. ఈ సినిమా ఏకంగా 5 విభాగాల్లో అవార్డులు గెలుచుకుంది. ఉత్తమ నటుడిగా అల్లు అర్జున్ అవార్డు స్వీకరించారు. ఈ సందర్భంగా బన్నీ తన ఆనందాన్ని వ్యక్తం చేస్తూ, క్రెడిట్ మొత్తం సుకుమార్ టీమ్‌కు చెందుతుందని తెలిపారు. అభిమానుల ప్రేమకు కృతజ్ఞతలు తెలుపుతూ అవార్డులను వారికి అంకితం చేశారు.

ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ హీరోగా సుకుమార్ బండ్రెడ్డి దర్శకత్వంలో తెరకెక్కిన బ్లాక్ బస్టర్ మూవీ 'పుష్ప'. గతేడాది డిసెంబర్ లో రిలీజైన 'పుష్ప 2: ది రూల్' చిత్రం ఇప్పటికే ఎన్నో అవార్డులు, రివార్డులను సొంతం చేసుకుంది. తాజాగా పుష్ప ఖాతాలోకి మరికొన్ని పురస్కారాలు వచ్చి చేరాయి. దుబాయ్ వేదికగా జరిగిన 'సైమా అవార్డ్స్' లో ఈ చిత్రం సత్తా చాటింది. అత్యధికంగా 11 నామినేషన్లు దక్కించుకున్న 'పుష్ప 2'.. ఏకంగా 5 విభాగాల్లో అవార్డులు అందుకుంది. అల్లు అర్జున్ బెస్ట్ యాక్టర్ గా అవార్డ్ స్వీకరించారు. దీనిపై బన్నీ తాజాగా సోషల్ మీడియాలో స్పందించారు.

'పుష్ప 2: ది రూల్' సినిమాకి గాను 'సైమా' ఉత్తమ నటుడిగా అవార్డ్ అందుకున్నందు అల్లు అర్జున్ సంతోషం వ్యక్తం చేశారు. క్రెడిట్ మొత్తం దర్శకుడు సుకుమార్ అండ్ టీంకి చెందుతుందని పేర్కొన్నారు. వరుసగా మూడు సైమా అవార్డులు గెలుచుకున్నందుకు చాలా హ్యాపీగా ఉందని చెప్పిన బన్నీ.. ఈ పురస్కారాలను తన అభిమానులకు అంకితం చేస్తున్నానని ఇన్స్టాగ్రామ్ లో పోస్ట్ పెట్టారు. ఈ సందర్భంగా దుబాయ్ లో సౌత్ ఇండియన్ ఇంటర్నేషనల్ మూవీ అవార్డ్స్ అందుకుంటున్న ఫోటోలను షేర్ చేశారు.

"నిరంతరమైన ప్రేమ, గుర్తింపు ఇస్తున్నందుకు సైమాకి ధన్యవాదాలు. వరుసగా 3 సైమా అవార్డులను గెలుచుకోవడం నిజంగా చాలా గౌరవంగా భావిస్తున్నా. నామినేషన్స్ పొందినవారందరికీ, విజేతలకు నా అభినందనలు. దీన్ని సాధ్యం చేసినందుకు నా దర్శకుడు సుకుమార్, నటీనటులు, సాంకేతిక నిపుణులు, నిర్మాతలు, మొత్తం పుష్ప సిబ్బందికి ఈ క్రెడిట్ చెందుతుంది. అంచలమైన ప్రేమాభిమానులు చూపిస్తున్న నా ఫ్యాన్స్ కి నేను ఈ అవార్డులను డెడికేట్ చేస్తున్నాను. ఐ లవ్ యూ మై ఆర్మీ" అని అల్లు అర్జున్ పోస్ట్ పెట్టారు.

# డ్యాన్స్ చేయాలనే కోరిక కలిగించావ్



పవన్ కళ్యాణ్ హీరోగా హరీష్ శంకర్ దర్శకత్వంలో తెరకెక్కుతున్న లేటెస్ట్ మూవీ 'ఉస్తాద్ భగత్ సింగ్'. 'గబ్బర్ సింగ్' వంటి బ్లాక్ బస్టర్ సక్సెస్ తరువాత వీరిద్దరి కలయికలో రూపొందుతున్న ఈ చిత్రంపై అభిమానులు చాలా హోప్స్ పెట్టుకొని ఉన్నారు. ఇప్పటికే బయటకు వచ్చిన పోస్టర్లు, గ్లింప్స్ ఆకట్టుకున్నాయి. పవన్ కళ్యాణ్ పుట్టినరోజు సందర్భంగా మేకర్స్ వదిలిన స్పెషల్ పోస్టర్ అందర్నీ సర్ప్రైజ్ చేసింది. ఎందుకంటే చాలా కాలం తర్వాత పవర్ స్టార్ డ్యాన్స్ మూడ్ లో కనిపించారు. 'ఉస్తాద్'తో ఫ్యాన్స్ కి ఫుల్ మీల్స్ గ్యారంటీ అని హింట్ ఇచ్చారు. తాజాగా పవన్ డ్యాన్సులపై దేవిశ్రీ ప్రసాద్ స్పందించారు. 'ఉస్తాద్ భగత్ సింగ్' సినిమాకి రాక్‌స్టార్ దేవిశ్రీ ప్రసాద్ సంగీతం సమకూరుస్తున్నారనే సంగతి తెలిసిందే. తాజాగా దుబాయ్ లో జరుగుతున్న 'సైమా అవార్డ్స్' కార్యక్రమంలో పాల్గొన్న డీఎస్పీ.. ఉస్తాద్ భగత్ సింగ్ గురించి మాట్లాడారు. ఈసారి పర్ఫార్మన్స్ బద్దలైపోతుందని అన్నారు. ఈ మధ్యనే ఓ పాటను చిత్రీకరించారని చెప్పిన ఆయన.. పవన్ కళ్యాణ్ సూపర్బ్ గా డ్యాన్స్ చేశారని తెలిపారు. హరీష్ శంకర్ అన్ని వర్గాలను ఆకట్టుకునే ఎంటర్టైనర్ గా ఈ చిత్రాన్ని తీర్చిదిద్దుతున్నారని, తప్పకుండా అందరినీ నచ్చుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

# 'స్పిరిట్'పై అదిరిపోయే అప్‌డేట్ ఇచ్చిన వంగా..

అర్జున్ రెడ్డి, యానిమల్ చిత్రాలతో బ్లాక్‌బస్టర్లు అందుకున్న సందీప్ రెడ్డి వంగా .. డార్లింగ్ ప్రభాస్‌తో ' స్పిరిట్ ' మూవీ తీయనున్నట్లు ప్రకటించిన సంగతి తెలిసిందే. ఈ ప్రాజెక్టుకి సంబంధించి కొద్ది నెలల క్రితమే అనౌన్స్‌మెంట్ చేసినా ఇప్పటివరకు షూటింగ్ ప్రారంభం కాలేదు. అయితే ప్రభాస్ ఇతర సినిమాలతో బిజీగా ఉండటం వల్ల ఈ ప్రాజెక్ట్ ఆలస్యం అవుతున్నట్లు వార్తలొచ్చాయి. ఈ మధ్యలో సందీప్ షూటింగ్ లొకేషన్లు ఎంపిక చేసుకోవడంతో పాటు ఇతర ప్రీ ప్రొడక్షన్ పనులు పూర్తిచేసే పనిలో పడ్డాడు. అయితే ఈ ప్రాజెక్టు ఎప్పుడు మొదలవుతుందో క్లారిటీ లేక ప్రభాస్ ఫ్యాన్స్ ఫీలవుతున్నారు. అయితే వారందరి ఆకలి తీర్చేలా అదిరిపోయే అప్‌డేట్ ఇచ్చాడు సందీప్. తాజాగా ఓ టీవీ షోలో పాల్గొన్న ఆయన 'స్పిరిట్' మూవీ సంగతుల్ని షేర్ చేసుకున్నారు. 'స్పిరిట్ మూవీ ప్రీ ప్రొడక్షన్ పనులు చివరి దశకు చేరుకున్నాయి. త్వరలోనే షూటింగ్ మొదలవుతుంది. ఇప్పటికే బీజీఎం పనులు 70శాతం వరకు పూర్తయ్యాయి. 'యానిమల్' టైమ్‌లో కూడా ఇలాగే ముందుగా మ్యూజిక్ వర్క్ పూర్తి చేయడం వల్ల సీన్ అవుట్‌పుట్ ఎలా వస్తుందో క్లారిటీ ఉండేది. ఇది సమయంతో పాటు ప్రొడక్షన్ బడ్జెట్‌ని కూడా ఆదా చేస్తుంది' అని తెలిపారు.



ఇదే కార్యక్రమంలో ప్రభాస్ గురించి మాట్లాడిన సందీప్ డార్లింగ్‌ని ఆకాశానికెత్తేశాడు. 'ప్రభాస్‌లో స్టార్ హీరో అన్న అహం, గర్వం ఎక్కడా కనిపించదు. ఆయన చాలా నిజాయతీపరుడు. ఎలాంటి పరిస్థితుల్లో అయినా కోపం ప్రదర్శించడు. నేను అనుకున్న దానికంటే ఎక్కువగానే 'స్పిరిట్' మూవీకి సహకరిస్తున్నాడు. ఈ మూవీలో ప్రభాస్‌ని రెండు విభిన్న పాత్రల్లో చూపించనున్నాం. ఒకటి పవర్‌ఫుల్ పోలీస్ ఆఫీసర్ కాగా.. రెండోది ఫ్లాష్‌బ్యాక్ ఎపిసోడ్‌లో మాఫియా డాన్. అన్ని కార్యక్రమాలు పూర్తి చేసుకుని త్వరలోనే ఈ ప్రాజెక్టుని పట్టాలెక్కిస్తాం' అని సందీప్ తెలిపాడు. ప్రభాస్ తన కెరీర్లో ఇప్పటివరకు పోలీస్‌గా కనిపించకపోవడంతో ఆయన లుక్ ఎలా ఉంటుందా అని ఫ్యాన్స్ ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. ఇక మాఫియా డాన్‌గా 'బిల్లా'లో కనిపించగా.. ఇందులో ఆ రోల్‌ని సందీప్ ఎలా డిజైన్ చేశాడా అన్నది ఉత్కంఠ రేపుతోంది. మొత్తంగా హైఓల్టేజ్ యాక్షన్ థ్రిల్లర్‌గా తెరకెక్కనున్న ఈ చిత్రం ప్రభాస్‌కి ఓ మైలురాయిగా నిలిచిపోతుందని సినీ విశ్లేషకులు అంచనా వేస్తున్నారు.

మారుతి దర్శకత్వంలో తెరకెక్కుతోన్న 'ది రాజా సాబ్' మూవీ డిసెంబర్ 5న రిలీజ్ అవుతుందని మేకర్స్ తొలుత ప్రకటించినా పోస్ట్ ప్రొడక్షన్ పనుల ఆలస్యం వల్ల సంక్రాంతికి షిఫ్ట్ అయింది. ఈ మూవీని వచ్చే ఏడాది సంక్రాంతి కానుకగా జనవరి 9న విడుదల చేయనున్నారు. 'ఫౌజీ' 2026 సమ్మర్‌లో రిలీజ్ కానున్నట్లు తెలుస్తోంది.

# అక్కినేని నిర్మాణంలో అల్లరోడి సినిమా..





ఫస్ట్ సినిమా పేరునే తన ఇంటి పేరుగా మార్చుకున్న అల్లరి నరేష్.. తనదైన హాస్యంతో కామెడీ కింగ్ అనిపించుకున్నారు. అయితే కేవలం కామెడీకే పరిమితం కాకుండా, నవరసాలను పండిస్తున్నారు. గత కొన్నేళ్లుగా ప్రేక్షకులకు తనలోని మరో కోణాన్ని పరిచయం చేస్తూ వస్తున్నారు. కాకపోతే కొంతకాలంగా ఆశించిన విజయాలను సాధించలేకపోతున్నారు. స్ట్రాంగ్ కంబ్యాక్ కోసం కష్టపడుతున్న అల్లరోడు.. బ్యాక్ టూ బ్యాక్ సినిమాలతో అలరించడానికి రెడీ అవుతున్నారు. తాజాగా మరో కొత్త చిత్రాన్ని ప్రారంభించారు.

అల్లరి నరేష్ హీరోగా అన్నపూర్ణ స్టూడియోస్ బ్యానర్ లో ఓ సినిమాని అధికారికంగా ప్రకటించారు. హాస్య మూవీస్ సంస్థ నిర్మాణంలో భాగం పంచుకుంటోంది. ఇది నరేష్ కెరీర్ లో 65వ చిత్రం. Naresh65 అనే వర్కింగ్ టైటిల్ తో శనివారం పూజా కార్యక్రమాలు నిర్వహించి, లాంఛనంగా ప్రారంభించారు. పూజా సెర్మనీకి యువ సామ్రాట్ అక్కినేని నాగ చైతన్య చీఫ్ గెస్టుగా హాజరయ్యారు. నరేష్ మీద క్లాప్ కొట్టి చిత్ర బృందానికి శుభాకాంక్షలు తెలియజేశారు. డైరెక్టర్ బాబీ కొల్లి కెమెరా స్విచ్ఛాన్ చేయగా.. దర్శకుడు వీఐ ఆనంద్ ఫస్ట్ షాట్ కి గౌరవ దర్శకత్వం వహించారు. యువ దర్శకులు వశిష్ఠ, రామ్ అబ్బరాజు, విజయ్ కనకమేడల స్క్రిప్ట్ అందించారు. హరీష్ శంకర్ తో సహా పలువురు సినీ ప్రముఖులు ఈ వేడుకలో సందడి చేశారు. (అక్కినేని వారసుడి 16 ఏళ్ల సినీ ప్రయాణం.. నాగ చైతన్య కెరీర్ ను మలుపుతిప్పిన సినిమాలు ఇవే!)

దిల్ రాజు, హరీష్ శంకర్ కలిసి నిర్మించిన %ATM% వెబ్ సిరీస్ ని డైరెక్ట్ చేసింది ఆయనే. అంతకముందు శర్వానంద్ తో 'రాధా' అనే సినిమా చేశారు. ఇప్పుడు అల్లరి నరేష్‌తో డిఫరెంట్ కాన్సెప్ట్ మూవీని తెరకెక్కించడానికి రెడీ అయ్యారు. ఇది కామెడీతో కూడిన మిథికల్ ఎంటర్‌టైనర్ అని సమాచారం. అన్నపూర్ణ స్టూడియోస్, హాస్య మూవీస్ బ్యానర్స్ పై సుప్రియ యార్లగడ్డ, రాజేష్ సంయుక్తంగా నిర్మించనున్నారు. చైతన్ భరద్వాజ్ సంగీతం సమకూర్చనున్న ఈ చిత్రానికి చోటా కె ప్రసాద్ సినిమాటోగ్రఫీ నిర్వహించనున్నారు. బ్రహ్మ కడలి ఆర్ట్ డైరెక్టర్ గా వ్యవహిస్తారు. త్వరలో రెగ్యులర్ షూటింగ్ ప్రారంభం కానుంది. ప్రధాన నటీనటుల వివరాలను రాబోయే రోజుల్లో వెల్లడిస్తారు.

# రిలీజుకు ముందే తెలిసిపోయింది



సూపర్ స్టార్ మహేష్ బాబు హీరోగా సుకుమార్ బండ్రెడ్డి దర్శకత్వంలో తెరకెక్కిన సినిమా '1 – నేనొక్కడినే'. 2014 సంక్రాంతికి వచ్చిన ఈ సైకలాజికల్ యాక్షన్ థ్రిల్లర్.. బాక్సాఫీస్ దగ్గర ఆశించిన విజయాన్ని సాధించలేదు. కమర్షియల్ సినిమా ఫార్మాట్‌కు పూర్తి భిన్నంగా, ఒక ప్రయోగాత్మక కథాంశంతో ఈ చిత్రం రూపొందించబడింది. కాకపోతే ఆనాటికి మహేష్ నుంచి అలాంటి సినిమా ఊహించని ప్రేక్షకులు కాస్త నిరాశ చెందారు. టీవీల్లోకి వచ్చిన తర్వాత ఈ మూవీకి విపరీతమైన ఆదరణ దక్కింది. దీంతో కల్ట్ క్లాసిక్‌గా నిలిచిపోయింది. అయితే ఈ సినిమా వర్కౌట్ అవ్వదని తనకు ముందే తెలుసని నిర్మాత అనిల్ సుంకర తెలిపారు.

'1: నేనొక్కడినే' చిత్రాన్ని 14 రీల్స్ బ్యానర్ పై అనిల్ సుంకర, రామ్ ఆచంట, గోపీ ఆచంట కలిసి భారీ బడ్జెట్ తో నిర్మించారు. 70 కోట్ల పెట్టుబడి పెట్టారనే టాక్ ఉంది. అప్పటికి ఇది టాలీవుడ్ లో అత్యధిక బడ్జెట్ మూవీ. భారీ అంచనాలతో విడుదలైన ఈ చిత్రానికి మిశ్రమ స్పందన రావడంతో నిర్మాతలకు నష్టాలు వచ్చాయి. అనిల్ సుంకర ఇటీవల ఓ ఇంటర్వ్యూలో '1: నేనొక్కడినే' ఫ్లాప్ పై స్పందించారు. ఆ సినిమా వర్కౌట్ కాదనే విషయం తనకు విడుదలకు మూడు నెలల ముందుగానే అనిపించిందని అన్నారు.

"1: నేనొక్కడినే రిలీజుకు 3 నెలల ముందు నేను సినిమా చూశాను. ఇనిషియల్ స్టేజ్ లో ఈ మూవీ స్టోరీ వేరు. తర్వాత మెల్లగా కథలో మార్పులు ఛేంజెస్ జరుగుతూ వచ్చాయి. ఆ టైములో నేను 'యాక్షన్' 3డీ మూవీని డైరెక్ట్ చేస్తున్నాను. నేను ఆ సినిమాపై ఎక్కువ కాన్సన్ట్రేట్ చేశాను. ఇక్కడ రామ్ – గోపీ చూసుకునేవారు. హానెస్ట్ చెప్పాలంటే రిలీజుకు ముందు సినిమా చూసినప్పుడే నాకు డౌట్ కొట్టింది. ఎందుకంటే నేను మహేష్ ని డిఫరెంట్ గా చూస్తాను. ఆయనకు ఒక డిసీజ్ ఉండటం నేను చూడలేను. మహేష్ ని నేను అలా చూడలేను కాబట్టి నాకు నచ్చలేదేమో అనుకున్నాను. సుకుమార్ సినిమాలు అలానే ఉంటాయి కదా.. వర్కౌట్ అవుతుందేమోలే అని నన్ను నేను సమాధాన పరుచుకున్నాను"

# సైమా ఈవెంట్‌లో చీరకట్టుతో మైమరపించిన శ్రీవల్లి



సౌత్ ఇండియా ఇంటర్నేషనల్ మూవీ అవార్డ్స్ 2025 దుబాయి నగరంలో అంగరంగ వైభవంగా జరుగుతున్నాయి. ఈ వేడుకల్లో భాగంగా తొలిరోజు కన్నడ, తెలుగు చిత్రాలకు అవార్డులు ప్రకటించారు. రెండోరోజు తమిళం, మలయాళం చిత్రాలకు అవార్డులు ప్రదానం చేయనున్నారు. తెలుగు చిత్రాల విషయానికొస్తే పుష్ప 2, కల్కి 2898ఏడీ చిత్రాలు డామినేట్ చేసేశాయి. 'పుష్ప 2' సినిమాకు గాను ఉత్తమ నటుడిగా అల్లు అర్జున్, ఉత్తమ నటిగా రష్మిక మందానా , ఉత్తమ దర్శకుడిగా సుకుమార్, ఉత్తమ సంగీత దర్శకుడిగా దేవిశ్రీ ప్రసాద్ అవార్డులు అందుకున్నారు. 'కల్కి 2898ఏడీ' మూవీ ఉత్తమ చిత్రంగా, అందులో అశ్వత్థామగా నటించిన అమితాబ్ బచ్చన్‌కి ఉత్తమ సహాయ నటుడిగా, అన్నాబెన్‌కి ఉత్తమ సహాయనటి అవార్డులు దక్కాయి. ఇదే చిత్రంలో ప్రతి నాయకుడిగా నటించిన కమల్‌హాసన్‌కి ఉత్తమ విలన్‌గా అవార్డు దక్కింది. సైమా వేడుకల సందర్భంగా తారల తళుకులతో దుబాయి నగరం మోతెక్కిపోయింది. ఈ క్రమంలోనే నేషనల్ క్రష్ రష్మిక మందానా చీరలో తళుక్కుమంది. ఎక్కువగా మోడ్రన్ డ్రెస్సుల్లోనే కనిపించే రష్మిక ఈసారి సంప్రదాయ సొగసులతో అందరి దృష్టిని ఆకర్షించింది. ఎరుపు, బంగారు రంగుల మేళవింపుతో రూపొందించిన అద్భుతమైన చీరలో రష్మిక పాలరాతి బొమ్మలా తన అందచందాలతో ఆకట్టుకుంది. రెడ్ కార్పెట్‌పై రష్మిక అడుగుపెట్టిన క్షణం నుంచి ఆమెను చూసేందుకు అభిమానులు, తమ కెమెరాల్లో బంధించేందుకు ఫోటోగ్రాఫర్లు తెగ హడావుడి చేశారు. తన సౌందర్యానికి తగినట్లుగా జుట్టును కూడా సింపుల్ స్టైల్‌లో అలంకరించుకుని అసలైన దక్షిణాది సంప్రదాయం, ఆధునికత కలబోసిన లుక్‌లో రష్మిక అందరినీ మెస్మరైజ్ చేసింది. సాదాసీదా చీరలో కూడా ఎంత అందంగా కనిపించవచ్చో నేషనల్ క్రష్ నిరూపించింది. సైమా వేడుకలో ఎంతోమంది హీరోయిన్లు, స్టార్లు తమ ప్రత్యేకమైన స్టైల్స్‌లో కనిపించినా రష్మిక మాత్రం సంప్రదాయ చీరలో మెరిసి అందరి దృష్టినీ దోచేసింది. సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్‌లలో రష్మిక చీర లుక్ ఫోటోలు వైరల్ అవుతున్నాయి. దీంతో నెటిజన్లు 'దేవతలా కనిపిస్తోంది, చీరలో కూడా రష్మిక ఇంత బాగుంటుందా.. అంటూ కామెంట్లు చేస్తున్నారు. మొత్తం మీద సైమా 2025 ఈవెంట్లో రష్మిక ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. 'పుష్ప 2'లో శ్రీవల్లిగా మెప్పించిన రష్మిక ఆ చిత్రానికి గాను ఉత్తమ నటిగా సైమా అవార్డు అందుకుంది. ఇటీవలే 'కుబేర'తో ప్రేక్షకుల ముందుకొచ్చి హిట్టు అందుకున్న రష్మిక ప్రస్తుతం వరుస సినిమాలతో బిజీగా ఉంది. ఆమె చేతిలో మైసా, థామా, ది గర్ల్‌ఫ్రెండ్, వీడీ14తో పాటు అల్లు అర్జున్, అట్లీ మూవీలోనూ కీలక పాత్రలో నటిస్తోంది. అలాగే రాఘవ లారెన్స్ తీయబోయే 'కాంచన 4'లో దెయ్యంగా నటించనున్నట్లు ప్రచారం జరుగుతోంది.

# అనుష్కకి షాకిచ్చిన 'ఘాటి'.. మొదటిరోజే దారుణమైన కలెక్షన్లు

అనుష్క శెట్టి , విక్రమ్ ప్రభు కీలక పాత్రల్లో నటించిన ' ఘాటి ' చిత్రం శుక్రవారం (సెప్టెంబర్ 5) ప్రేక్షకుల ముందుకొచ్చిన సంగతి తెలిసిందే. క్రిష్ జాగర్లమూడి దర్శకత్వంలో తెరకెక్కిన ఈ చిత్రంపై భారీ అంచనాలు నెలకొనగా తొలిరోజే మిక్స్‌డ్ టాక్ సొంతం చేసుకుంది. . తెలుగుతో పాటు తమిళ, కన్నడ, మలయాళ, హిందీ భాషల్లో విడుదలైన ఈ చిత్రం ఆశించినంతగా ఆకట్టుకోలేకపోయింది. ఈ నేపథ్యంలో తొలిరోజే కలెక్షన్లలో గట్టి షాక్ తగిలింది. 'ఘాటి' చిత్రానికి తొలి రోజు కనీసం రూ. 10కోట్ల కలెక్షన్లు వస్తాయని మేకర్స్ అంచనా వేయగా అవన్నీ తలక్రిందులయ్యాయి. కానీ ఇండియాలో కేవలం రూ. 2కోట్ల నెట్ మాత్రమే వసూలైనట్లు సాక్‌నిల్ రిపోర్ట్ వెల్లడించింది. వరల్డ్ వైడ్‌గా ఈ చిత్రం రూ. 4కోట్ల గ్రాస్ మాత్రమే వసూలు చేసిందని ట్రేడ్ వర్గాలు చెబుతున్నాయి.

అన్ని షోలలో 30.50 శాతం ఆక్యుపెన్సీతో బలమైన మార్క్ చూపించింది. ఇది ఈవెనింగ్, నైట్ షోలలో 35శాతం నమోదైంది. మరోవైపు విజయవాడలో 21.75శాతం ఆక్యుపెన్సీ కనిపించగా, బెంగళూరులో 11.75శాతం మాత్రమే నమోదైంది. ఇది చెన్నైలో 28శాతంగా నమోదైంది. మిగిలిన భాషల్లో 'ఘాటి'కి ప్రేక్షకులు పట్టించుకోవడం లేదని తెలుస్తోంది. తెలుగు తప్ప మిగతా అన్ని భాషల్లోనూ తొలిరోజు పూర్ కలెక్షన్లు కనిపిస్తున్నాయి.

మేకర్స్ ఖర్చుకు వెనుకాడకుండా దీన్ని నిర్మించింది. మొత్తంగా చూసుకుంటే ఈ చిత్రానికి రూ. 50 కోట్ల బడ్జెట్ అయింది. ఇక బిజినెస్ విషయానికొస్తే.. నైజాంలో రూ. 8 కోట్లు, ఆంధ్రాలో రూ. 10 కోట్లు, సీడెడ్‌లో రూ. 5 కోట్లు కలుపుకొని తెలుగు రాష్ట్రాల్లో మొత్తం రూ. 23 కోట్ల వ్యాపారం జరిగింది. తమిళనాడులో రూ. 9 కోట్లు, కర్ణాటక, కేరళ కలిపి రూ. 5కోట్లు, నార్త్‌లో రూ. 5కోట్లు బిజినెస్ జరిగింది. ఓవర్సీస్‌కి మరో రూ. 10కోట్లు వచ్చాయి. ఇలా ప్రపంచ వ్యాప్తంగా రూ. 52 కోట్ల వరకు ప్రీ రిలీజ్ బిజినెస్ జరిగిందన ట్రేడ్ పండితులు తెలుపుతున్నారు. ఇలా వరల్డ్ వైడ్‌గా రూ. 52 కోట్ల బిజినెస్ జరిగింది. దీంతో బ్రేక్ ఈవెన్ కావాలంటే రూ. 55 కోట్ల నెట్, రూ. 100 కోట్ల గ్రాస్ వసూలు చేయాలని ట్రేడ్ వర్గాలు విలువ కట్టాయి. అయితే 'ఘాటి'కి తొలిరోజు వచ్చిన కలెక్షన్లు చూస్తుంటే ఈ మూవీ బ్రేక్ ఈవెన్ అవుతుందా అన్న అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.





# హ్యాట్రిక్ కోసం పెద్ద ప్లానింగే!

తెలుగు సినిమా పాన్ ఇండియా రేంజులో బ్లాక్‌బస్టర్లు కొడుతుండటంతో ఇతర భాషల హీరోలు సైతం ఇక్కడి సినిమాల్లో నటించేందుకు ఉత్సాహపడుతున్నారు. మలయాళ హీరో దుల్కర్ సల్మాన్ ఇప్పటికే మహానటి, సీతారామం, లక్కీభాస్కర్ వంటి చిత్రాల్లో నటించి తెలుగువాడిగా మారిపోయాడు. అదే బాటలో కోలీవుడ్ స్టార్ హీరో ధనుష్ సైతం ఇక్కడి డైరెక్టర్లతో వరుస చిత్రాలు చేస్తున్నాడు. వెంకీ అట్లూరి దర్శకత్వంలో 'సార్'తో హిట్టు కొట్టిన ధనుష్, ఇటీవలే శేఖర్ కమ్ముల డైరెక్షన్లో వచ్చిన 'కుబేర'తో మరో హిట్ అందుకున్నాడు. ప్రస్తుతం తమిళంలో తన స్వీయ దర్శకత్వంలో 'ఇడ్లీ కడై' మూవీలో నటిస్తోన్న ధనుష్ చేతిలో మరికొన్ని ప్రాజెక్టులు సైతం ఉన్నాయి.

Printed, Edited by , Published and Owned by .M Chandrasekhar Address Plot No 12. Journalist. Colony .Near. B.T.R.Nagar. vaartha Office Back Side .KG Road. Kurnool. Andhra Pradesh .Pincode 518 001
Printed at Uttejitha printer's, KURNOOL. AP. Cell No. 9440140418, RNI APTEL/2008/24570 ,